epaper.vaartha.com
WWW.VAARTHA.COM
: fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

కర్నూలు
22-6-2024 శనివారం
సంపుటి: 30 సంచిక: 143
పేజీలు: 10+4 వెల: 6.50



సభలో ప్రోటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి

# నెరవేరిన శపథం

### ముఖ్యమంత్రిగా అసెంబ్లీలోకి అడుగుపెట్టడానికి ముందు సిఎం చంద్రబాబు భావోద్వేగం

### పవన్‌ను ఆలింగనం చేసుకొని అభినందించిన సిఎం

### ఎమ్మెల్యేల చేత ప్రమాణం చేయించిన ప్రోటెం స్పీకర్ గోరంట్ల

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతిధి:** కౌరవ సభలా మారిన ఈ అసెంబ్లీకి తిరిగి అడుగుపెడితే ముఖ్యమంత్రిగానే పాదం మోపుతానంటూ రెండు ఏళ్ళ కితం శపథం చేసారాయన.ఆయన పంతం నెగ్గింది.ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పక్షాలు ఘనం విజయం సాధించాయి., 'చంద్ర బాబు అనే నేను' అంటూ అశేష జనవాహిని నడుమ ఆయన ప్రమాణ స్వీకారం చేసారు.శుక్రవారం ఆయన ముఖ్యమంత్రి హోదాలో అసెంబ్లీ సమావేశాలకు హిందుపురం ఎంఎల్‌ఏ నందమూరి బాలకృష్ణ తదితరలతో కలిసి హజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన తీవ్ర భావోద్వేగానికి గుంయ్యారు. సజల నేత్రాలతో అసెంబ్లీలోకి అడుగుపెట్టారు.గుండె ఉప్పొగుతుండగా శాసనసభ మెట్ల వద్ద ప్రణమిల్లి ఆయన సభా ప్రాంగణంలోకి అడుగుపెట్టారు.ఈ సందర్భంగా ఆయనకు



శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సిఎం నారా చంద్రబాబు నాయుడు

టీడీపీ,జనసేన,బీజెపి సభ్యులు స్వాగతం మంటూ నినాదాలను పలికారు.తరువాత శాసన సభా పక్ష నేత కార్యాలయంలో వేదపండితులు ఆయనకు ఆశ్శీస్సులు అందించారు.ఈ సందర్భంగా 'నిజం గెలిచింది,ప్రజాస్వామ్యం నిలిచింది' అంటూ తెలుగుదేశం శాసనసభ్యులు ప్లకార్డులు ప్రదర్శించారు. సభలో సీఎం చంద్రబాబు తనకు ఎదురు పడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆలింగనం చేసుకున్నారు.మీరు మాట నిలుపుకున్నారు. మేజార్టీ ప్రజలనేతగా, ముఖ్యమంత్రిగా సభలో మీరు అడుగుపెట్టారని సీఎం చంద్రబాబును ఉద్దేశించి వపన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.మీరు అందించిన సహకారం, ప్రాణాలకు తెగించి మీరు సాగించిన పోరాటం ఈ విజయానికి కారణమంటూ చంద్రబాబు పవన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఇద్దరుకొద్దిక్షణాలపాటు ఉద్విగ్నతతో

>>2



శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లోని దాల్ లేక్‌వద్ద యోగ సాధనలో ప్రధాని మోడీ

2లో

## యోగముద్రలో మోడీ

### ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



## సీజనల్ వ్యాధుల కట్టడిపై డి.సిఎం పవన్ సమీక్ష

**విజయవాడ,జూన్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ పనితీరు ఏ మాత్రం బాగో లేదు, తరుణవ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిసికుడా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోలేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులపై మండిపడ్డారు. మంచినీరు కలుషితమవుతున్నా స్పందించరు. డయేరియాతో ప్రాణాపాయ స్థితికి ప్రజలు చేరుతున్నా, అర్ధంలేని మాటలతో కాలక్షేపం చేస్తున్నారు.వ్యాధి ప్రబలడానికి కారణాలు అన్వేషించారు.ఆయా నీటి నమునా ఫలితాలు వెల్లడించరు.గట్టిగా అడిగితే నిధులు లేవంటారు.రాష్ట్రంలో పబ్లిక్ హెల్త్ బాగుండాలన్నారు.ప్రజలకు ఆరోగ్య సమస్యలు రాకూడదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా

>>2



## బాధ్యతలు స్వీకరించిన డిజిపి తిరుమలరావు

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన సీహెచ్ ద్వారకా తిరుమలరావు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. పోలీసు గౌరవ వందనం, వేదమంత్రోచ్ఛరణల నేపథ్యంలో ద్వారకా తిరుమలరావు తన చాంబర్‌లో ప్రవేశించి బాధ్యతలను స్వీకరించారు. ఏపీఎస్ఆర్టీసీ ఎండీగా ఉన్న ఆయన్ను కో ఆర్డినేషన్ విభాగం డీజీపీగా నియమించి పోలీసు దళాల అధిపతిగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అదనపు బాద్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వప్రధానకార్యదర్శినీరభ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఆయనను వెంట

>>2

## నేడు అసెంబ్లీకి వైఎస్సార్సీ డుమ్మా

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభ స్పీకరుగా అయ్యన్న పాత్రుడు చింతకాయల అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆయన శనివారం అసెంబ్లీ సమావేశాలు రెండవ రోజున బాధ్యతలు స్వీకరించనున్నారు.ఈ నేపథ్యంలో శాసనసభకు రాకూడదని వైకాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకుంది. అయ్యన్న రాజకీయపరంగా జగన్ అనేక అనుచిత పదాలతో దూషించారు.ఒక దశలో జగన్ చావలేదుగా అంటూ వ్యాఖ్యానించారు. ఈపరిస్థితులల్లో వైకాంగ్రెస్ పార్టీ

>>2

## మంత్రుల తర్వాత.. ప్రమాణం చేసిన జగన్

### చంద్రబాబు అభీష్టం మేరకే ఈ మార్పు



శుక్రవారం ఎమ్మెల్యేగా ప్రమాణం చేస్తున్న జగన్

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో తగిన బలం లేనందున వైకాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్షహోదా కూడా లభించలేదు.దాంతో ఆ పార్టీ శాసనసభ్యులు మాజీ సీఎం జగన్‌తో సహా అంతా సాధారణ సభ్యులుగా పరిగణించబడతారని శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు.అందుకు భిన్నంగా సభలో ఓ హుందాతనంతో కూడిన సంప్రదాయానికి సభానాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాంది పలికారు.చట్ట సభ సంప్రదాయాలను అనుసరించి విపక్షనేతగా వైకాంగ్రెస్ నేత జగన్ పార్టీకి 18మంది సభ్యుల బలం అవసరం.అయితే ఆ పార్టీకి 11మంది సభ్యులే ఉన్నారు.ముందుగా ప్రకటించిన షెడ్యూల్‌ను అనుసరించి సీఎం చంద్రబాబు,డి.సీఎం పవన్‌లతో ముందుగా ప్రోటెంస్పీకరు ప్రమాణ స్వీకారం చేయించారు.తరువాత మంత్రులుయ ఆల్ఫాబెటికల్ ఆర్డర్‌లో ప్రమాణం చేయించారు. ఎంఎల్ఏ విషయంలో ఇదే విధానం పాటించాలని గోరంట్ల భావించారు. ఈ దశలో కూటమి పక్షాలన్నీసమిష్టిగా ఉన్నప్పుడు,విపక్షనేత

>>2










శుక్రవారం వివిధ ప్రాంతాల్లో యోగా సాధన చేస్తున్న రాష్ట్రపతి ముర్ము, కేంద్రహోంమంత్రి అమిత్‌షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఎంపి పురందేశ్వరి, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

# యోగముద్రలో ప్రధాని మోడీ

## విదేశాల్లోనూ యోగా; 2015 తర్వాతే ఈ మార్పు: ప్రధాని

**శ్రీనగర్, జూన్ 21 :** శ్రీనగర్‌లోని దాల్ సరస్సు సమీపాన నిర్వహించిన 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. విదేశాల్లో యోగా చేసేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. పదేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని గుర్తుచేశారు. 2015లో తొలిసారి యోగా గురించి ప్రస్తావించాక మార్పు మొదలైందని తెలిపారు. యోగానేర్పేందుకు వందల సంఖ్యలో సంస్థలు వెలిశాయన్నారు. శ్రీనగర్‌లోని దాల్ సరస్సు సమీపాన నిర్వహించిన 10 అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఫ్రాన్స్‌కు చెందిన 101 ఏళ్ల మహిళా యోగా గురువును ఈ ఏడాది పద్మశ్రీతో సత్కరించినట్లు మోడీ గుర్తు చేశారు. ఆమె ఎప్పుడూ భారత్‌కు రాకపోయినప్పటికీ.. యోగాపై అవగాహన కల్పించడం కోసం తన జీవితాన్ని ధారపోశారని కొనియాడారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో యోగాపై నేడు అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే అనేక పరిశోధనా పత్రాలు ప్రచురితమయ్యాయని తెలిపారు. యోగా ఇప్పుడొక దైనందిన కార్యక్రమైందన్నారు. దీని ప్రాముఖ్యతను అనేక దేశాధినేతలు తనని అడిగి తెలుసుకున్నారని వెల్లడించారు. ప్రధాని మోడీ రాక నేపథ్యంలో కశ్మీర్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రఖ్యాత దాల్ సరస్సు ఒడ్డున దాదాపు ఏడు వేల మందితో కలిసి ప్రధాని ఆసనాలు వేసుందుకు ఏర్పాట్లు చేశారు. కానీ, భారీ వర్షం కారణంగా బహిరంగ ప్రదేశంలో కార్యక్రమం నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో అప్పటికప్పుడు వేదికను షేర్ -ఏ కాశ్మీర్‌సమావేశ కేంద్రానికి మార్చారు. ఫలితంగా కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభమైంది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా ఢిల్లీలోని యమునా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వందలాది మందితో కలిసి యోగసనాలు వేస్తూ అవగాహనకల్పించారు. మరో మంత్రి అశ్విన్‌వైష్ణవ్ సైతం ఢిల్లీలోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. సరిహద్దులో సైనికుల దగ్గరి నుంచి ఐఎన్ఎస్ విక్రమాదిత్య యుద్ధనౌక వరకు అనేక చోట్ల యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. న్యూయార్క్‌లోని ప్రఖ్యాత టైమ్‌స్క్వేర్ కూడలిలో వేలాది మంది ఆసనాలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.

# నెరవేరిన శపథం




శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేస్తున్న మంత్రులు పవన్, లోకేష్

>> కూడిన వాతావరణంలో గడిపారు. తన సతీమణి వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా అప్పట్లో అసెంబ్లీ అధికార పక్షానికి చెంది అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. దానికి కొందరు వైకాంగ్రెస్‌పార్టీ ఎంఎల్ఏలు మద్దతుగా అపహస్యం చేయడం, సభానాయకుడిగా వారించాల్సిన అప్పటి సీఎం జగన్ వారి ప్రోత్సహించే రీతిలో వ్యవహరించారంటూ రెండేళ్ళ కితం చంద్రబాబు సభలో ఆరోపించారు. ఆయన తాను ఈ అంశంలో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు వెల్లడించారు. ఇక తాను ఇటువంటి కురు సభలాంటి అసెంబ్లీకి తాను రానని, తిరిగి ముఖ్యమంత్రిగా గౌరవసభలో అడుగుపెడతానని ఆయన ఆవేదనతో సభ బయటకు వచ్చేసారు. 2021 నవంబరు 19న ఈ ఘటన చోటుచేసుకుంది. ఇదే అంశాన్ని సభ వెలుపల మీడియా సమావేశంలో వెల్లడించిన చంద్రబాబు నాయుడు బోరున విలపించారు. అప్పట్లో రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో పెనుసం చలనంగా మారింది. ప్రజల నుంచి చంద్రబాబును కంట తడిపెట్టించిన ఘటనపై ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇటీవల వెల్లడైన సార్వత్రిక ఎన్నికలో టీడీపీ, జనసేన, బిజెపి కూటమి అఖండ విజయం సాధించింది. 175 అసెంబ్లీ స్థానాల్లో 164 స్థానాలు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సాధించింది. వైకాంగ్రెస్ 11 స్థానాలకు పరిమితమైంది. చంద్రబాబు ప్రజలపై నమ్మకం, ఆత్మవిశ్వాసంతో చేసిన ప్రతిన నిజమైంది. ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. శాసన సభలో చంద్ర బాబు అడుగుపెట్టినప్పుడు ఆయనకు టీడీపీ, జనసేన ఎంఎల్ఏలు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయనతో ప్రొటెం స్పీకరు బుచ్చ య్యచౌదరి ఎంఎల్ఏగా ప్రమాణ స్వీకారం చేయించారు. అసెంబ్లీ సమావేశాలకు ఉండవల్లి నుంచి భారీ కాన్వాయ్‌గా బయలు దేరిన సీఎం చంద్రబాబునాయుడు వెంకటపాలెం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మంత్రుల తర్వాత.. ప్రమాణం చేసిన జగన్

>> గా జగన్ అధికారికంగా లేకున్నా, ఆయనకు మంత్రుల తరువాత అవకాశం ఇవ్వాలని సీఎం చంద్రబాబుశాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా వర్తమానం పంపించారు. దాంతో ప్రొటెం స్పీకరు బుచ్చయ్య చౌదరి మాజీ సీఎం జగన్‌తో ప్రమాణం చేయించారు. ఇది జగన్ కూడా ఊహించని విషయమంటున్నారు. ఈ విషయంలో జగన్ ప్రత్యేక అభ్యర్ధనంటూ ఏమీ చేయలేదని, సభానాయకుని నిర్ణయం మేరకే అలా జరిగిందంటున్నారు.

## నేడు అసెంబ్లీకి వైఎస్సార్సీ డుమ్మా

>>ఆయనకు స్పీకరుగా బాధ్యతలు అప్పగించే కార్యక్రమంలో ఉండటం సరికాదని నిర్ణయించింది. జగన్ ఈ నెల 22న ఉదయం 10గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి పులివెందుల వెళ్ళనున్నారు. అక్కడ మూడు రోజుల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటారు.



శుక్రవారం అసెంబ్లీ కార్యాలయంలో స్పీకర్‌గా చింతకాయల అయ్యన్నపాత్రుడు తరపున నామినేషన్ పత్రాలు దాఖలుచేస్తున్న డిప్యూటీ సీఎం పవన్, మంత్రులు లోకేష్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ తదితరులు

## స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు నామినేషన్

### ఆయన తరపున పత్రాలు అందజేసిన 'కూటమి' నేతలు

**అమరావతి, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా చింతకాయల అయ్యన్న పాత్రుడు తరపున శుక్రవారం 'కూటమి' నేతలు నామినేషన్ దాఖలు చేశారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ తదితరులున్నారు.

## బాధ్యతలు స్వీకరించిన డిజిపి తిరుమలరావు

>>నే విధుల్లో చేరాలని సీఎస్ ఆదేశించారు. ఈ రోజు ఆయన డీజీపీగా బాధ్యతలు స్వీకరించారు. 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారైన ద్వారకా తిరుమలరావు ప్రస్తుతం రాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారుల సీనియారిటీ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. కర్నూలు ఏఎస్పీగా మొట్టమొదటి పోస్టింగ్ చేపట్టారు.

తర్వాత కామారెడ్డి, ధర్మవరంలో ఏఎస్పీగా పనిచేశారు. నిజామాబాద్ జిల్లా ఆపరేషన్స్ విభాగం అదనపు ఎస్పీగా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఎస్పీగా పదోన్నతి పొందాక అనంతపురం, కడప, మెదక్ జిల్లాలతో పాటు విజయవాడ రైల్వే, సీఐడీ విభాగాల్లో ఎస్పీగా పనిచేశారు. అనంతపురం హైదరాబాద్ రేంజ్‌లతో పాటు ఎస్ఐబీలో డీఐజీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆక్టోపస్, కౌంటర్, ఇంటెలిజెన్స్ సెల్ విభాగాలో ఐజీగా పనిచేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ పోలీసు, కమిషనర్‌గా రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగర పోలీసు కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. 2021 జూన్ నుంచి ఆర్టీసీ ఎండీగా ఉన్నారు. తిరుమలరావుకు నిక్కచ్చిగా వ్యవహరించే సమర్థ అధికారిగా పోలీసు శాఖలో గుర్తింపు ఉంది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:21/06/24

| DAY - SINGAM SERIES Dr No:244 | DAY - KUIL SERIES Dr No:244 |
|---|---|
| 1st Prize Rs.100000/- 651441 | 1st Prize Rs.100000/- 193595 |
| 2nd Prize Rs.7000/- 97526 | 2nd Prize Rs.7000/- 52246 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10881 11254 17659 35894 46523 | 09244 09836 10276 65917 72400 |
| 47406 62007 67801 82418 89801 | 72477 75430 75525 82897 88933 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0222 0709 0847 1360 1496 4059 5537 | 1650 2956 3825 5738 5872 6344 7605 |
| 5756 7492 9181 | 8094 9304 9396 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0141 1802 2426 2761 3166 4155 4742 | 0678 1426 3682 4445 5059 5336 6322 |
| 7371 7626 9666 | 7519 9466 9978 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 1465 3245 4580 6217 7838 9425 | 0023 1071 2743 4284 6272 7369 9095 |
| 0190 1563 3473 4634 6587 7957 9569 | 0079 1433 2757 4487 6351 7420 9131 |
| 0205 1719 3651 4739 6768 8031 9587 | 0130 1463 3088 4678 6423 7472 9206 |
| 0208 1792 3693 4914 6830 8173 9612 | 0172 1503 3312 4784 6490 7776 9263 |
| 0220 2019 3705 5010 6886 8234 9726 | 0192 1585 3447 5289 6646 7779 9270 |
| 0403 2105 3710 5127 6909 8338 9747 | 0227 1592 3474 5392 6652 7917 9427 |
| 0478 2192 3844 5216 7033 8349 9839 | 0426 1655 3487 5633 6711 7929 9548 |
| 0538 2252 3917 5433 7065 8469 9849 | 0437 2094 3519 5705 6788 8000 9686 |
| 0688 2266 3980 5646 7106 8641 9970 | 0485 2176 3572 5709 6809 8088 9719 |
| 1035 2281 4210 5683 7348 8690 9997 | 0656 2253 3635 5886 6834 8095 9975 |
| 1088 2282 4239 5827 7396 8708 | 0702 2317 3686 5904 6942 8277 |
| 1185 2417 4281 6112 7532 9040 | 0712 2415 3822 5906 6949 8668 |
| 1333 2540 4462 6127 7695 9106 | 0878 2417 4084 6106 7094 8757 |
| 1432 2677 4518 6128 7727 9390 | 0890 2576 4124 6113 7151 8807 |
| 1440 2779 4566 6144 7820 9418 | 1050 2583 4125 6124 7292 8852 |

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:21/06/24

| DAY - ROSA SERIES Dr No:244 | DAY - DEAR SERIES Dr No:244 |
|---|---|
| 1st Prize Rs.100000/- 376217 | 1st Prize Rs.100000/- 572854 |
| 2nd Prize Rs.7000/- 09476 | 2nd Prize Rs.7000/- 71277 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20811 32560 38867 40956 58575 | 01179 22348 34087 38851 49245 |
| 61983 73734 88203 89805 95882 | 53508 68086 73248 83361 83849 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1663 2476 3338 4722 5195 5399 5712 | 0701 0869 1966 5111 6513 6810 7541 |
| 5899 7724 8307 | 8487 9303 9951 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1281 1695 1798 3098 3727 3889 4453 | 0203 0337 0751 1828 5488 5720 6840 |
| 4661 7045 8273 | 8650 9176 9217 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0108 1581 2738 3900 5259 7200 9172 | 0218 1357 3372 4409 6173 7773 9397 |
| 0123 1620 2811 3928 5495 7315 9173 | 0223 1398 3430 4436 6179 8036 9401 |
| 0285 1633 3057 4233 5497 7805 9306 | 0242 1435 3717 4582 6221 8424 9467 |
| 0428 1698 3119 4308 5590 7810 9343 | 0248 1476 3737 4838 6233 8517 9609 |
| 0453 1806 3191 4382 5633 7892 9608 | 0274 1900 3776 5097 6301 8536 9681 |
| 0627 1840 3329 4429 5717 7964 9732 | 0442 1985 3879 5237 6345 8576 9686 |
| 0637 1845 3375 4439 5734 7977 9843 | 0762 2023 3993 5308 6383 8594 9800 |
| 0639 2145 3466 4803 6356 7981 9859 | 0825 2128 4007 5355 6569 8682 9838 |
| 0802 2152 3471 4869 6471 8091 9863 | 0925 2386 4030 5409 6995 8789 9852 |
| 0867 2197 3625 4876 6566 8185 9970 | 0957 2554 4033 5430 7004 8802 9988 |
| 0984 2251 3647 4988 6600 8266 | 1023 2607 4088 5471 7043 8867 |
| 1238 2478 3689 5089 6808 8511 | 1283 2619 4089 5475 7155 8968 |
| 1251 2608 3699 5168 6809 8533 | 1330 2867 4296 5548 7231 8970 |
| 1296 2660 3828 5169 6865 8623 | 1346 2894 4301 5645 7366 9209 |
| 1543 2700 3888 5227 6871 9021 | 1356 3179 4390 5972 7391 9295 |

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:21/06/24

| DAY - THANGAM SERIES Dr No:244 | DAY - VAIRAM SERIES Dr No:103 |
|---|---|
| 1st Prize Rs.100000/- 748160 | 1st Prize Rs.50000/- 396898 |
| 2nd Prize Rs.7000/- 01829 | 2nd Prize Rs.7000/- 90047 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05137 10841 12187 14568 35327 | 14293 28240 32966 45315 56722 |
| 41414 63908 64215 74035 88278 | 87532 89507 91382 94699 96378 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1259 2779 3134 4681 5754 5846 6091 | 0375 1348 1581 3673 4190 4803 5562 |
| 8205 8550 9691 | 7633 8919 9173 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1095 2012 2442 5299 5402 6463 6786 | 0393 1895 5041 5075 5707 6422 6443 |
| 6814 7374 8097 | 6662 9808 9859 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 0968 2285 4235 5816 7926 9287 | 0031 1416 2998 4072 5332 6910 8889 |
| 0044 0973 2396 4308 5880 7997 9356 | 0056 1483 3010 4113 5449 7034 8897 |
| 0053 1030 2490 4385 5951 8030 9473 | 0082 1520 3024 4242 5522 7072 9332 |
| 0192 1031 2562 4398 6036 8181 9604 | 0337 1586 3193 4446 5545 7305 9375 |
| 0247 1161 2635 4475 6043 8183 9704 | 0370 1601 3247 4492 5602 7461 9451 |
| 0402 1169 2669 4498 6515 8429 9832 | 0533 1888 3314 4505 5695 7529 9471 |
| 0430 1411 3050 4777 6774 8443 9864 | 0580 1969 3494 4567 5815 7541 9502 |
| 0493 1500 3130 5016 6789 8568 9903 | 0643 2111 3531 4756 6030 7561 9552 |
| 0637 1567 3232 5041 7238 8660 9910 | 0795 2333 3648 4821 6044 7736 9835 |
| 0663 1640 3334 5052 7333 8829 9990 | 1035 2336 3681 4831 6084 7834 9990 |
| 0704 1993 3532 5090 7489 8916 | 1037 2341 3858 4870 6407 7999 |
| 0758 2047 3672 5141 7543 8995 | 1065 2577 3903 4944 6673 8277 |
| 0794 2206 3873 5153 7688 9066 | 1149 2711 3926 4998 6685 8334 |
| 0865 2210 3900 5309 7690 9081 | 1179 2866 3987 5023 6718 8416 |
| 0952 2211 4010 5362 7888 9189 | 1380 2882 4004 5065 6846 8695 |

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:21/06/24

| DAY - NALLANERAM SERIES Dr No:244 | DAY - MANI SERIES Dr No:103 |
|---|---|
| 1st Prize Rs.50000/- 236556 | 1st Prize Rs.50000/- 952334 |
| 2nd Prize Rs.7000/- 71487 | 2nd Prize Rs.7000/- 75766 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06680 18976 35766 56884 59694 | 06619 16067 18864 28583 32621 |
| 65335 66830 68981 69332 87558 | 42923 46840 67245 72029 85628 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0075 2304 2379 2988 4332 4693 4903 | 1580 2785 4001 5126 8102 8735 8775 |
| 6481 7631 9558 | 9417 9574 9798 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0360 0891 1930 3071 4788 4794 5588 | 0396 0434 1763 2070 2393 2670 3816 |
| 7848 8403 8607 | 4842 4979 5634 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0150 1620 3356 4674 6307 8176 9227 | 0039 1329 2332 3387 5419 7085 8654 |
| 0224 1634 3368 4764 6367 8247 9324 | 0117 1392 2586 3580 5466 7114 8670 |
| 0265 1963 3439 4791 6454 8287 9335 | 0187 1414 2608 3615 5532 7227 8760 |
| 0801 1978 3838 5035 6736 8423 9373 | 0271 1423 2665 3692 5624 7437 8911 |
| 0956 1982 3853 5099 6946 8431 9395 | 0279 1445 2730 3901 5668 7491 9041 |
| 0996 1992 3869 5193 7230 8490 9405 | 0327 1489 2741 3907 5748 7516 9047 |
| 1068 2021 3931 5239 7273 8542 9476 | 0367 1503 2822 4059 5790 7533 9122 |
| 1216 2182 3984 5312 7433 8557 9680 | 0543 1559 2823 4390 5934 7702 9166 |
| 1296 2233 4028 5493 7574 8646 9769 | 0783 1633 2875 4613 6005 8347 9287 |
| 1350 2467 4036 5725 7667 8700 9920 | 1021 1690 3068 4621 6125 8424 9978 |
| 1359 2486 4046 5759 7733 8870 | 1181 1790 3075 4711 6470 8431 |
| 1443 2531 4316 5852 7925 8897 | 1230 1834 3200 4801 6560 8483 |
| 1465 2780 4411 5865 7942 9153 | 1239 2113 3231 5002 6661 8506 |
| 1600 3130 4579 6051 8132 9186 | 1295 2266 3283 5038 6810 8596 |
| 1615 3249 4648 6145 8134 9222 | 1300 2268 3337 5392 6845 8649 |

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:21/06/24

| DAY - KUMARAN SERIES Dr No:244 | DAY - VISHNU SERIES Dr No:244 |
|---|---|
| 1st Prize Rs.50000/- 625406 | 1st Prize Rs.50000/- 738703 |
| 2nd Prize Rs.7000/- 63734 | 2nd Prize Rs.7000/- 85608 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13132 30000 45195 65568 68811 | 17038 34255 35784 38983 42020 |
| 70256 92154 94826 94989 97351 | 43572 50643 65216 83426 96595 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0210 0889 2751 2989 5904 6862 8370 | 1488 1837 2927 2979 5581 6014 6515 |
| 8605 8623 9062 | 6757 8392 9588 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0192 1306 3568 3656 4598 4745 7646 | 1267 1324 2619 3197 4359 4429 7381 |
| 9498 9812 9859 | 7763 8122 9979 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1223 2687 4399 5044 6374 8551 | 0075 1453 2905 4134 6076 8018 9507 |
| 0040 1300 2810 4474 5069 6519 8640 | 0216 1454 2934 4220 6112 8079 9529 |
| 0128 1422 2837 4485 5145 6697 8746 | 0272 1466 3173 4290 6176 8110 9603 |
| 0191 1448 2897 4506 5163 6726 8879 | 0303 1482 3201 4786 6187 8113 9629 |
| 0314 1566 2922 4548 5253 6969 9272 | 0360 1592 3327 4972 6256 8179 9709 |
| 0640 1755 2972 4556 5286 6988 9377 | 0420 1710 3370 5011 6617 8224 9748 |
| 0765 1818 3197 4583 5301 7128 9383 | 0422 2046 3396 5160 6741 8371 9761 |
| 0847 1890 3310 4702 5643 7245 9634 | 0573 2071 3504 5252 6772 8385 9816 |
| 0861 1941 3494 4718 5660 7341 9647 | 0619 2178 3517 5392 7277 8551 9864 |
| 1044 2061 3524 4758 5747 7450 9958 | 0817 2470 3556 5690 7362 8724 9959 |
| 1054 2140 3717 4825 5861 7795 | 0852 2616 3700 5693 7378 8810 |
| 1062 2291 3914 4914 5974 7825 | 1016 2629 3704 5775 7597 8855 |
| 1099 2503 4223 4951 6115 8211 | 1079 2661 3835 5825 7669 9005 |
| 1125 2526 4330 5014 6190 8402 | 1118 2687 4052 5965 7829 9014 |
| 1167 2568 4356 5035 6301 8423 | 1323 2851 4080 5999 7952 9351 |

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:21/06/24

| SWARNALAXMI SERIES Dr No:244 | DAY - LION SERIES Dr No:103 |
|---|---|
| 1st Prize Rs.50000/- 386632 | 1st Prize Rs.50000/- 241421 |
| 2nd Prize Rs.7000/- 97690 | 2nd Prize Rs.7000/- 28266 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18320 29369 31200 31487 42300 | 17742 28821 39496 41283 41990 |
| 42798 53381 53923 64898 75678 | 52558 63347 74872 85370 96582 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2273 2679 3372 4743 5688 5939 6486 | 0323 0452 1690 3022 3100 3229 6768 |
| 7209 8215 9266 | 6942 7650 7986 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1500 1856 1916 1943 4930 5336 6901 | 0807 1504 1542 2305 4446 5617 5661 |
| 7386 8624 9190 | 7040 7856 9169 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0114 1491 2224 4001 6076 7718 9416 | 0094 1313 2605 4790 5980 7617 9398 |
| 0128 1521 2328 4016 6114 7803 9428 | 0116 1327 2740 4803 6014 8115 9585 |
| 0230 1594 2356 4276 6151 7874 9487 | 0270 1459 2763 4868 6333 8361 9607 |
| 0235 1605 2528 4385 6200 7876 9538 | 0320 1531 2796 4957 6527 8644 9648 |
| 0372 1624 2671 4450 6548 7913 9556 | 0337 1532 2815 5318 6541 8753 9773 |
| 0397 1696 2683 4487 6556 8079 9643 | 0354 1637 2896 5345 6564 8770 9789 |
| 0579 1824 2800 4521 6660 8115 9649 | 0414 1953 2963 5362 6601 8800 9791 |
| 0661 1862 2857 4646 6801 8198 9789 | 0425 2072 3228 5397 6658 8855 9793 |
| 0686 1864 3017 4814 6856 8362 9873 | 0434 2111 3336 5477 6951 9042 9828 |
| 0697 1899 3038 4949 6937 8415 9895 | 0457 2144 3910 5493 7003 9111 9895 |
| 1080 1908 3212 5026 7174 8578 | 0465 2194 4069 5649 7212 9312 |
| 1164 2043 3449 5249 7288 8835 | 0597 2203 4104 5753 7215 9337 |
| 1206 2075 3872 5393 7301 9067 | 0923 2285 4441 5872 7300 9348 |
| 1394 2113 3882 5515 7472 9243 | 1127 2429 4442 5906 7406 9370 |
| 1484 2207 3968 5667 7557 9396 | 1221 2487 4757 5957 7494 9392 |

## సీజనల్ వ్యాధుల కట్టడిపై డి.సిఎం పవన్ సమీక్ష

>> సీజనల్ వ్యాధుల కట్టడిపై అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నలతో అధికారులను తన ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. స్థానిక సంస్థలకు చెందాల్సిన 15 వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు వ్యవహారంపై అధికారులను పవన్ నిలదీశారు. స్థానిక సంస్థలనకు నిధులు ఎందుకు ఇవ్వలేదంటూ అసహనం వ్యక్తం చేశారు. ఆ నిధులు సీఎఫ్ఎంఎస్ ఖాతాకు ఎంత మేర మళ్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జులై 1వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారని ఆ దిశలో చర్యలుండాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేయాల్సిన అభివృద్ధి పనులు, వాటికి అవసరమయ్యే నిధులుపై శాఖాపరమైన నివేదిక కావాలన్నారు. జగ్గయ్యపేట పట్టణంతో సహా దయేరియా ఎంత మేరకు అదుపులో ఉందో వెంటనే నివేదిక ఇవ్వాలని కోరారు. ప్రజారోగ్యశాఖ, ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తే తరుణవ్యాధులను నియంత్రించాలన్నారు. వ్యాధు లు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుద్ధ్యం సరిగా ఉండాలన్నారు. మంచినీటికి వినియోగించే పథకాల పరిధిలోని అన్ని ట్యాంకుల్లో క్లోరినేషన్‌తో పాటుగా వాటిని శుభ్రం చేయాలన్నారు. మంచినీటి పైపు లైన్ల విషయంలోను శ్రద్ధ పెట్టాలన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టడానికి ఒక కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా ప్రజారోగ్యం దెబ్బతిం దన్నారు. మన ప్రభుత్వంపై ఈ విమర్శ ఉం డకూడదన్నారు. ఈ సమావేశానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్, పురపాలక మంత్రి నారాయణ, సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు.

## సిఐడి అధికారులకు వర్ల రామయ్య లేఖ

**అమరావతి, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేసన్ ఎండి వాసుదేవరెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సిఐడి అధికారులకు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య శుక్రవారం లేఖ పంపారు. అనంతపురం జిల్లా విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా ఉన్న ముని రామయ్య అనే పోలీసు అధికారి విచారణ రిపోర్టును పరిగణలోకి తీసుకోవాలని సిఐడి అధికారులను లేఖ ద్వారా కోరారు. గతంలో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేయమని ఆదేశాలు ప్రభుత్వం ఇచ్చిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బేవరేజెస్ కార్పొరేషన్ ఎండి వాసుదేవరెడ్డి చేపట్టిన కొన్ని అవకతవకలపై వివరణ కోరుతూ, ఆయనకు షోకాజ్ నోటీసును దర్యాప్తు అధికారి ముని రామయ్య ఇచ్చారన్నారు. ఎండి వాసుదేవరెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చిన దర్యాప్తు అధికారి మునిరామయ్యపై విజిలెన్స్ పైఅధికారి కొల్లి రఘురామిరెడ్డి నిప్పులు కక్కారని తెలిపారు. వాసుదేవరెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చిన మునిరామయ్యను వెంటనే డిజిపి కార్యాలయంలోన రిపోర్టు చేయమని కొల్లి రఘురామరెడ్డి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఎండి వాసుదేవరెడ్డిపై విచారణ చేసిన పాపానికి ఈ ఏడాది ఫిబ్రవరి 9 నుంచి జీతభత్యాలు లేకుండా వీఆర్‌లో మునిరామయ్య ఉన్నారన్నారు. అవినీతి అధికా రులను శిక్షించక పోగా, వారిపై విచారణ చేసిన పోలీసు అధికారులను శిక్షించటం ఏంటని గత ప్రభుత్వంపై వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐడి డీజీ ధర్మవరం, తాడిపత్రి, అనంతపురంలో వాక్ ఇన్ లిక్కర్ షాపుల్లో అవినీతికి పాల్పడ్డ వాసుదేవరెడ్డిలపై చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య లేఖలో పేర్కొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్..కవిత రిమాండు పొడగింపు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత జుడిషియల్ రిమాండును సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) మరోసారి పొడిగించింది. కవిత రిమాండు గడువు ముగియడంతో శుక్రవారం నాడు వర్చువల్ ద్వారా సిబిఐ అధికారులు కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ఈ కేసును విచారించిన సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజ కవిత రిమాండును జూలై నెల ఏడవ తేదీ వరకు పొడిగించారు.

గతమార్చి నెల 15వ తేదీన కవిత ను ఈడీ అధికారులు హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో అరెస్టుచేయడం తెలిసిందే.

## వారం - వర్జ్యం

తేది : 22-06-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి ఉ.6.37, పాడ్యమి తె.5.13,
మూల సా.5.53,
వర్జ్యం సా.4.20-5.54, తె.3.09-4.42,
దు.ఉ.5.42-7.23,
శుభ సమయం : ఉ.7.30-8.15,
సా.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త, విద్యలపై ఆసక్తి చూపుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గుపుతారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**మిథునం:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**కర్కాటకం :** జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం పొందుతారు. సంఘంలో గౌరవం.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కన్య :** ప్రముఖుల కలయిక, సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**తుల :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులను కలిసి కష్టసుఖాలు పంచుకుంటారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**ధనుస్సు:** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మకరం:** కుటుంబ వ్యవహారాలు చికాకు పరుస్తున్న జీవిత భాగస్వామి సహాయం అందుతుంది.

**కుంభం:** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కుంటారు.

**మీనం :** ప్రముఖులతో పరిచయాలు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సిఎం చంద్రబాబుకు పురందేశ్వరి లేఖ

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి లేఖ రాశారు పలు కీలక అంశాలను ఈ లేఖ ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఇసుక తవ్వకాలకు డిజిటల్ చెల్లింపులు జరిగేలా చేయాలని కోరారు. .నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ప్రమాణాలను పాటిస్తూ ఇసుక తవ్వకాలు జరగాలన్నారు.భారీ మెషీన్లతో ఇసుక తవ్వకాలు జరపకూడదు అని సూచించారు. ఇదే సమయంలో గత ఐదేళ్లలో ఇసుక తవ్వకాలపై విచారణ జరిపించాలని కోరారు..టాటా, బిర్లాల ద్వారా శుద్ధి చేసిన ఇసుక 25 కేజీల బస్తాలలో అందించేలా చూడాలన్నారు. మరో వైపు మద్య నియంత్రణ క్వాలిటీ లిక్కర్ పై చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు పురంధేశ్వరి..ఇప్పటి వరకూ ఉన్న డిస్టలరీస్ పై విచారణ జరిపించాలి..ముడి సరుకుల వినియోగం, లిక్కర్ తయారీ పై విచారన జరగాలన్నారు. ఇథనాల్ కంటే సగం ఖర్చుతో లభించే సింథటిక్ ఆల్కహాల్ వినియోగంపై విచారణ జరగాలి..కాలం చెల్లిన డిస్టిలేషన్, శుద్ధి యంత్రాల వినియోగం పరిశీలించాలి..కలర్, ఫైవర్ల కోసం సింథటిక్ కెమికల్స్ వినియోగంపై విచారణ చేయించాలి. 6 నుంచీ 12 నెలలు చెక్క బ్యారెల్స్ లో నిల్వ ఉంచిన ఆల్కహాల్‌ను బాటిళ్లలో నింపేలా చూడాలి. శాంపిల్స్ ను ప్రతీవారం నేషనల్ లేబొరేటరీలలో పరీక్షలు జరిపించాలి. డిజిటల్ చెల్లింపులను పూర్తిస్థాయిలో అమలు పరచాలి పరివర్తన తీసుకొచ్చేందుకు రిహేబిలిటేషన్ సెంటర్లను రాష్ట్రం అంతా ప్రారంభించాలి. బలవంతంగా లీజుకు తీసుకున్న లిక్కర్ తయారీ కేంద్రాలను తక్కువ రేట్లకే తిరిగి తీసుకోవాలి. .బ్రూవరీస్ కార్పొరేషన్‌లో కరప్షన్ పై విచారణ జరిపించాలి అంటూ సీఎం చంద్రబాబు దృష్టికి తన లేఖ ద్వారా తీసుకెళ్లారు.

## విజయవాడ,గుంటూరు నగరాల మధ్య నిర్మించనున్న ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు మధ్య రైల్వే లైన్



**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన వారం లోపే అమరావతి రైల్వే లైన్లు ప్రారంభానికి గ్రీన్ సిగ్నల్ లభించింది.సుదీర్ఘకాల నుంచి ఎదురు చూస్తున్న అమరావతి రైల్వేలైన్ పనులు ప్రారంభిస్తూ రైల్వేశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ,గుంటూరు ప్రధాన నగరాల మధ్య నిర్మించనున్న ఎర్రుపాలెం –అమరావతి– నంబూరు లైన్‌కు భూసేకరణకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. 53.53 కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉండే ఈ లైను నిర్మాణం పూర్తయితే ఎన్టీఆర్,కృష్ణా, గుంటూరు,పల్నాడు జిల్లాలకు తద్వారా దాదాపు 20 కొత్త జిల్లాలకు ఉపయోగకరంగా ఉంటుంది.,వాణిజ్య ప్రాంతాలుగా ఉండి,అందుబాటులో అందుకు తగిన రవాణా సదుపాయం లేని నగరాలకు,పట్టణాలకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది.దీని వలన అమరావతి సహా 9 కొత్త రైల్వే స్టేషన్లు అందుబాటులోకి వస్తాయి.

## గుంటూరులో కేంద్రమంత్రి 'పెమ్మసాని'కి ఘనస్వాగతం

### - విజయోత్సవ ర్యాలీ, వేలాదిగా తరలివచ్చిన ప్రజానీకం



శుక్రవారం రాత్రి గుంటూరులో ర్యాలీలోకేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు

**అమరావతి,జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర మంత్రి, గుంటూరు లోక్‌సభ సభ్యుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఆహ్వానించేందుకు జనం ప్రభంజనంలా శుక్రవారం తరలివచ్చారు. పెదకాకాని రోడ్డు, వైజంక్షన్ నుంచి మొదలైన ర్యాలీకి అడుగడుగునా ప్రజలు జేజేలు పలికి స్వాగతించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తొలిసారిగా గుంటూరులో అడుగుపెట్టారు. ఈ విజయోత్సవ ర్యాలీలో ప్రజలు వేలాదిగా తరలివచ్చి అడుగడుగునా గజమాలలు, హారులతో స్వాగతం పలికారు. వైజంక్షన్ నుంచి మొదలైన ర్యాలీలో తెలుగుయువత రాష్ట్ర నాయకులు,ఆటోనగర్ అసోసియేషన్, వాసవి హోల్‌సేల్ క్లాత్ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌తోపాటు పలువురు అభిమానులు, కార్యకర్తలు భారీ గజమాలలతో పెమ్మసానికి ఆహ్వానం పలికారు. ఎక్కడా ప్రజాజీవనానికి ఇబ్బంది లేకుండా సాగింది. ఏడు నియోజవర్గాల నుంచి విచ్చేసిన టిడిపి, జనసేన, బిజెపి ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ కోలాహలంగా జరిగిన ఈ రానయలీ సాయంత్రం నాలుగు గంటలకల్లా 16వ నెంబర్ జాతీయ రహదారి మీదుగా ప్రారంభమైంది. తొలుత నాగార్జున వర్సిటీ వద్ద గల టోల్‌ప్లాజా నుంచి టిడిపి నాయకులు ర్యాలీగా రావాలను కున్నప్పటికీ ప్రజా రవాణా ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశ్యంతో ర్యాలీని వైజంక్షన్ నుంచి ప్రారంభించారు. అక్కడి నుంచి గుంటూరు ఆటోనగర్, ఆర్టీసీ బస్టాండన, జిన్నా టవర్ సెంటర్, ఎసి కళాశాల, హిందూ కళాశాల, శంకర్ విలాస్ ఫ్లైఓవర్, అమరావతి రోడ్డులోని చిల్లీస్‌రెస్టారెంట్ మీదుగా ఇన్నర్ రింగ్‌రోడ్‌లో గల శ్రీ కన్వెన్షన్ వరకు ఈ ర్యాలీ సాగింది. తన విజయానికి సహకరించిన ఏడు నియోజవకర్గాల్లోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు,. కార్యకర్తలు, అభిమానులకు విజయోత్సవ సభకు పెమ్మసాని చంద్రశేఖర్ స్వయంగా ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా అందరి నేతలతో కలిసి విందు కార్యక్రమంలోకేంద్ర మంత్రి పెమ్మసాని పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు పిడుగురాళ్ల మాధవి, మొహమ్మద్ నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్, ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌ఉగ్గిరాల సీతారామయ్య, ముస్లిం నాయకులు సయ్యద్ ముజీబ్, టిడిపి నాయకులు భీమనాథ్ భరత్‌రెడ్డి, మైనార్టీసెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పాల్గొన్నారు.

## నా జీవితంలో మరపురాని ఘట్టం

### - ఓడిపోయిన చోటే రికార్డుస్థాయి మెజారిటీతో అసెంబ్లీకి పంపిన మంగళగిరి ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా: మంత్రి లోకేష్

**అమరావతి, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాసన సభలో శుక్రవారం నూతన సభ్యులచే ప్రొటెం స్పీకర్ బోళ్ల బుల్లిరామయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మంత్రులను ఆయన ఆహ్వానించారు. అనంతరం మంత్రి లోకేష్‌చే ప్రమాణస్వీకారం చేయించారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో తొలిసారిగా అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. ఆయన స్పందిస్తూ మీడియాకు ప్రకటన చేశారు. శాసన సభ్యుడిగా ప్రమాణం చేయటం నా జీవితంలో మరపురాని ఘట్టం అని పేర్కొన్నారు. అయిదేళ్ల క్రితం ఓడిపోయిన చోటే రికార్డుస్థాయి మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిన మంగళగిరి ప్రజలకు జీవితాంతం రుణపడిఉంటానని అన్నారు. ప్రజలు నాపై



ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశాన్ని వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే వినియోగిస్తానని చెప్పారు. రాష్ట్రంలో 'కూటమి' నేతృత్వాన కొలువైన ప్రజా ప్రభుత్వం 5 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు పనిచేస్తుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## 'నిజంగెలిచింది' ప్రజాస్వామ్యం నిలిచింది

### - ప్రజలకు ప్రణామం: భువనేశ్వరి

**అమరావతి, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు శుక్రవారం శాసన సభలో అడుగుపెట్టటంపై ఆయన సతీమణి నారా భువనేశ్వరి స్పందించారు. ఈమేరకు భువనేశ్వరి ట్వీట్ చేశారు. 'నేడు గౌరవ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంటూ.. వీడియోను ఆమెపోస్ట్ చేశారు.

నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది.. ప్రజలకు ప్రణామం అంటూ వ్యాఖ్యానించారు. నాడు సభలో చంద్రబాబు శపథం.. నేడు అదే సభలో ముఖ్యమంత్రి హోదాలో అడుగుపెట్టటంపై భువనేశ్వరి ఈమేరకు పోస్ట్ చేశారు. కాగా ఈపోస్ట్ ఇపుడు వైరల్‌గా మారింది.

## అంతరిక్ష కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**శ్రీహరికోట (తడ), జూన్ 21 ప్రభాతవార్త** శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఆయుష్ విభాగం వారి నిబంధనల ప్రకారం వివిధ కార్యక్రమాలు జరిపారు. యోగా ఆవశ్యకత గురించి ప్రముఖులు మాట్లాడారు. విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగులకు వివిధ పోటీలు నిర్వహించారు. అనంతరం సతీష్‌థవన్ స్పేస్ సెంట్రల్ స్కూలు ఆవరణలో బహుమతులు పంచిపెట్టారు. ఉదయం యోగాభ్యాసం కార్యక్రమంలో పలువురు ప్రముఖులు కూడా పాల్గొన్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే యోగాభ్యాసాలు చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, సీనియర్ అధికారులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్‌కు చెందిన వై.క్రాంతి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.



షార్‌లో యోగా దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేస్తున్న రాజరాజన్

## ఆరోగ్య భాగ్యానికి సులువైన మార్గం యోగా

### యోగా భారతీయ ఘన వారసత్వ సంపద :మంత్రి సత్యకుమార్‌యాదవ్



యోగసాధనలో మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూన్21, ప్రభాతవార్తప్రతినిధి:** యోగా మన ఘన వారసత్వ సంపద, ఆరోగ్య భాగ్యానికి సులువైన మార్గమని రాష్ట్ర వైద్య ఆరోగ్యం కుటుంబ సంక్షేమం వైద్య విద్యా శాఖ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ అన్నారు. పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎంజీరోడ్డులోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో రాష్ట్ర ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరైన మంత్రి సత్యకుమార్ యాదవ్ అనకాపల్లి నుంచి ఎన్నికైన ఎంపీ సీఎం రమేష్ తిరువూరు ఎచ్చెర్ల శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాస రావు ఎన్ ఈశ్వరరావు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, కమిషనర్ డా. వెంకటేశ్వర్ ఆయుష్ కమిషనర్ డా.ఎస్‌బీ రాజేంద్ర కుమార్, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో డా.జి.లక్ష్మీషా., ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, విజయవాడ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఊపిరి ఉన్నంత వరకు శరీరం, మనసు దృఢంగా శక్తిమంతంగా ఉండాలంటారు స్వామి వివేకానంద, శరీరంతో పాటు మనసు శక్తిమంతం కావాలంటే అందుకు ఏకైక మార్గం యోగా అని పేర్కొన్నారు. ఈ ఏడాది యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ ఇతివృత్తంతో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయని తొలుత మనల్ని మనం యోగా ద్వారా శరీరాన్ని మనసును సంస్కరించుకొని తర్వాత సామాజిక శ్రేయస్సుకు కృషిచేయాలన్న గొప్ప సందేశం ఇందులో ఉందన్నారు.గౌరవ ప్రధాని దార్శనికతతో యోగాను విశ్వవ్యాప్తం చేశారని. మన భారతీయ విశిష్ట సంపద ఫలాలు అందరికీ అందించాలనే భావనతో ఆయన చేసిన కృషి వల్ల నేడు 175 కు పైగా దేశాలు యోగాను ఆచరిస్తున్నాయని ఇది 140 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమన్నారు. యోగా,ధ్యానం అనేవి ప్రకృతితో మమేకమై మానసిక వికాసానికి తోడ్పడే గొప్ప సాధనాలని పేర్కొన్నారు. ఆరోగ్యపర, ఒత్తిడి సవాళ్లను ఎదుర్కొనేందుకు యువత యోగాసనాలను ఆచరించాలని సూచించారు. పిల్లలకు చిన్ననాటి నుంచే యోగా ఔన్నత్యాన్ని వివరించాలన్నారు.

## నిజాయితీ నిరూపించుకున్న స్వీపర్ సునీత



**నెల్లూరు క్రైం, జూన్ 21, ప్రభాతవార్త** మానవత్వం మిగిలే ఉందని, నిజాయితీ బ్రతికే ఉందని పేర్కొనే ఘటన శుక్రవారం నెల్లూరు నగరంలో చోటుచేసుకుంది. తనకు దొరికిన రూ. 3 లక్షల రూపాయలను నిజాయితీగా పోలీసులకు అప్పగించిన నిరుపేద మహిళ వివరాల్లోకెలితే అనంతసాగరం మండలం రేవూరు శంకర నగరం బీసీ కాలనీకి చెందిన మేముల శీనయ్య అనే శక్తి మినీ బైపాస్‌లో ఆటోలో ప్రయాణిస్తూ పూలే బొమ్మ వద్ద దిగిన తర్వాత తన వద్దనున్న నగదు సంచిని చూసుకోగా కనిపించకపోవడంతో ఆందోళనకు గురై బాలాజీ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అవసరాల నిమిత్తం తెచ్చుకున్న మూడు లక్షల రూపాయిలు నగదు మినీ బైపాస్‌లో ఆటోలో ప్రయాణిస్తూ పోగొట్టుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నెల్లూరు నగరం దుర్గా మిట్ట, సిండికేట్ బ్యాంకు సమీపంలోని బ్రహ్మానందపురంకు చెందిన మకర సునీత అనే మహిళ మినీ బైపాస్‌లోని ఓ బట్టల దుకాణంలో స్వీపర్ పనిచేస్తూ జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో మీనీ బైపాస్ మెయిన్ రోడ్డు పైన ఒక సంచి కనిపించగా దాన్ని ఓపెన్ చేసి చూస్తే అందులో మూడు లక్షల రూపాయిల నగదు కనిపించింది. వెంటనే తనకు దొరికిన బ్యాగుతో బాలాజీ నగర్ పోలీసులను సునీత సంప్రదించింది. బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్, హౌస్ ఆఫీసర్ ఆదేశాల మేరకు క్రైమ్ బ్రాంచ్‌కి చెందిన సాయి పోలీస్ సిబ్బంది తనకు నగదు దొరికిందని సునీత అనే మహిళ నిజాయితీగా వారికి నగదు అప్పచెప్పింది.

## విఆర్‌ఒల సమస్యలు పరిష్కరిస్తాం: ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర హామీ

**విజయవాడ, జూన్ 21, ప్రభాత'వార్త' :** విఆర్‌ఒల సమస్యలను పరిష్కరిస్తామని సిఎం ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర అన్నారు. శుక్రవారం విఆర్‌వో అసోసియేషన్ నేతలు అయిన రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ నేతృత్వంలో ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్రను క్యాంప్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు విఆర్‌వోల సమస్యలను విన్నవించగా రెండు వారాల తరువాత మీ సమస్యలను తెలియ చేస్తే పరి ష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీకా కుళం జిల్లా అధ్యక్షులు వి రమేష్‌కుమార్ తదితర అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.



సిఎం ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్రను అభినందిస్తున్న విఆర్‌ఓ అసోసియేషన్ నేతలు

# తిరుమల సమాచారం

## స్వర్ణకచవంలో శ్రీవారి ఉత్సవమూర్తులు



**తిరుమల,జూన్ 21ప్రభాత వార్తప్రతి నిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి విగ్రహాలు అభిషేకాలతో అరిగిపోకుండా పరిరక్షణకు నిర్వహించిన జ్యేష్టాభిషేకాలు శుక్రవారం మధ్యాహ్నం ముగిశాయి. ప్రతి ఏటా జ్యేష్టమాసంలో ఈ జ్యేష్టాభిషేకాలు పౌర్ణమికి ముందురోజు ముగుస్తాయి. చివరిరోజు శుక్రవారం ఉదయం సంపంగి ప్రాకారంలోని కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం, పాలు,పెరుగు, కొబ్బరిజలం, తేనె,చందనం,సుగంధద్రవ్యాల పరిమళాలతో అభిదేయక అబిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు బంగారుకవచం తొడిగారు.ఏడాదంతా ఉత్సవమూర్తులు బంగారుకవచంలోనే భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి ,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## టిటిడిలో వాచీలు, మొబైల్‌ఫోన్లు 24న ఇ వేలం

**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు ఇతర ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకలుగా సమర్పించిన వాచీలు, మొబైల్‌ఫోన్‌లు ఈ వేలం వేయ డానికి టిటిడి నిర్ణయించింది. ఇందులో టైటాన్, క్యాషియో, టైమక్స్, ఆల్విన్, సోనాట, టైమ్‌వెల్, ఫాస్ట్‌ట్రాక్ తదితర కంపెనీల వాచీలు ఉన్నాయి. వివో, నోకియో, శామ్సంగ్, మెటోరోలా, ఒప్పో తదితర మొబైల్ ఫోన్‌లు ఉన్నాయి. వాచీలు 14లాట్లు, మొబైల్ ఫోన్లు 24లాట్లు ఈ వేలంలో ఉంచారు. మరిన్ని వివరాలకు తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ కార్యాలయం, 0877-2264 429 నంబర్‌లో గానీ, డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు. తిరుమల. ఓఆర్‌జి, రాష్ట్రప్రభుత్వ పోర్టల్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. కొనుగోలు. ఏపి.జిఒవి. ఇన్‌ను సంప్రదించాలని టిటిడి తెలిపింది.

## భక్తులు ఆనందపడేలా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో అన్నప్రసాదాలు

### - ఇఒ శ్యామలరావు కృషి ఫలించిన వేళ

**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు దర్శనం కోసం వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో వేచివుండే సమయంలో అన్నప్రసాదాలు అందించే వారే లేకపోయారు. గతంలో భక్తులకు కంపార్టు మెంట్లలో నిరంతరాయంగా రుచిగా అన్నప్రసాదాలు అందించేవారు. గత ఐదేళ్ళలో ఈ విధానంలో లోపభూయిష్టంగా తయారైంది. దీనిపై భక్తులు అనేకమార్లు ఆందోళన కూడా చేశారు. తమ నిరసన తెలిపారు. అయినా టిటిడి అధికారుల్లో మార్పు రాకపోయింది. తాజాగా రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పాలన మొదలవడంతో టిటిడిలో ప్రక్షాళన చేస్తానని హామీ ఇచ్చారు.ఆ మేరకు టిటిడి ఇఒగా పనిచేసిన ఏవి ధర్మారెడ్డిని తప్పించారు. ఆ స్థానంలో సీనియర్ ఐఎఎస్ అధికారి జె,శ్యామలరావును నియమించారు. ఆయన టిటిడిపై, భక్తుల సౌకర్యాలపై, జరుగుతున్న లోపాలపై తొలి రోజు నుండి అవగాహనతో, పట్టుకలిగి ఉండేలా కలియ తిరుగుతూ విషయాలు తెలుసుకుంటున్నారు. తదనుగుణంగా భక్తుల సౌకర్యాలపై అవగాహనతో ముందుకు కదులు



తున్నారు. ఇందులో భాగంగా తొలి అడుగు కిలోమీటర్ల దూరం వ్యాపించిన క్యూలైన్ల కుదింపు, భక్తులకు సంతోష దర్శనం, తాజాగా వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో రుచికరంగా అన్నప్రసాదాలు భక్తులకు అందించే ప్రక్రియ మొదలుపెట్టారు. క్యూ లైన్లలో ఉండే భక్తులకు ప్రత్యేకించి పిల్లలు, అనారోగ్యకారణాలతో బాధపడే వారికి ,వృద్ధులకు ఈ మహాప్రసాదం అందించడం మొదలవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని ఇలాగే నిరంతరాయంగా కొనసాగిం చాలని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## తిరుమలలో అనధికార హాకర్లను పంపేయండి

### - అక్రమతట్టలు తొలగించాలని టిటిడి ఇఒకు వినతి

**తిరుమల,జూన్ 21ప్రభాతవార ప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల కొండపై అనధికార హాకర్లు ఆగడాలు శృతిమించాయని, వారిని పంపడంతో బాటు అనేకచోట్ల వెలసిన అనధికార తట్టలను తొలగించాలని టిడిపి నేతలు టిటిడి ఇఒ జె.శ్యామల రావుకు విజ్ఞప్తి చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో అనధికార హాకర్లు లెక్కకు మించి బయటివాళ్ళు ఇష్టానుసారంగా ఎక్కడబడితే అక్కడ అక్రమంగా



తట్టలు, పట్టలు వేసుకుని వ్యాపారాలు సాగించుకుంటున్నారన్నారు. అప్పట్లో అనధికార హాకర్ల వల్ల దాడులు, హత్యాయత్నాలు, హత్యలు జరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. తిరుమలలో జిఎన్‌సి, మాధవనిలయం,డిఎంబిరోడ్డు, వైకుంఠమ్ మార్గం, పాత అన్నదానం, బేడి ఆంజనేయస్వామి ఆలయం,వరాహస్వామి విశ్రాంతి గృహం, శ్రీవారి పాదాలు ప్రాంతాల్లో వందలాదిమంది అక్రమంగా తట్టలుపెట్టుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తే నిర్వాసితులకు ఇచ్చిన దుకాణాలపై దాడులు చేస్తూ వింతగా ప్రవర్తించారన్నారు. దీనిపై సానుకలంగా స్పందించిన ఇఒ శ్యామలరావు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సుగుణమ్మ, రాజుయాదవ్, షణ్ముగం,వెంకీ తదితరులు తెలిపారు.

## అత్యంత నాణ్యమైన నెయ్యి, ముడి పదార్థాలతో లడ్డూల తయారీ

### - పోటు కార్మికులతో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులు పవిత్రమైన లడ్డూల నాణ్యతపై చేస్తున్న ఫిర్యాదులపై స్పందించి, నాణ్యమైన లడ్డూల తయారు చేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు పోటు కార్మికులకు సూచించారు. ఇందుకు అవసరమైన నెయ్యి, ముడిపదార్థాలు కూడా నాణ్యత ఉన్నవాటినే వినియోగించాలని సూచనలు చేశారు. ఈ నాణ్యత ఉన్న వాటితో రుచికరమైన లడ్డూల నమూనాను (శాంపిల్స్) తయారు చేసి,నాణ్యతను పరిశీలించాలని కోరారు. లడ్డూప్రసాదం నాణ్యతతీసికట్టుగా తయారైందని,దిట్టం మేరకు లడ్డూలు లేవని భక్తుల నుండి వస్తున్న ఫిర్యాదులపై టిటిడి ఇఒ శ్యామలరావు శుక్రవారం ఉదయం ఏకంగా పోటు కార్మికులతో సమావేశమయ్యారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్,

ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పోటు కార్మికులతోకలసి లడ్డూల తయారీ, నాణ్యతపై సమీక్షించారు. అన్ని ముడిసరుకులు శనగపిండి, నెయ్యి. యాలకులు,జీడిపప్పు నాణ్యత లేవని, నాణ్యత ఉన్న పదార్థాలను తెప్పించాలని పోటు కార్మికులు ఇఒను కోరారు. పోటులో కార్మికులు తగినంతమంది లేకపోవడంతో ఉన్న వారిపై పనిభారం పెరిగిందని ఇఒకు విన్నవించారు.

మిత్రులు, శ్రేయోభిలాషులు చూసినట్లుగా మనల్ని మనం తరచుగా చూసుకోలేం.

-ఫ్రెడరిక్ లీ

# రాక్షసత్వానికి మించిన ఉన్మాదమిది

భారతదేశ సంస్కృతీసంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. సమాజంలో పూజ్యనీయులైన మహిళల రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. మహిళా భద్రత విషయంలో విఫలమవుతున్నామేమోననిపిస్తున్నది. చట్టం తనపని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నా చట్టాలు కానీ, ఏ అధికారులు కానీ తమను ఏమీ చేయలేవనే ధీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగేకొద్దీ, విజ్ఞానం ఆర్జించే కొద్దీ, మనుషుల ప్రవర్తనలో మార్పు రావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ప్రేమించలేదనే నెపంతో యువతులను గొంతు కోసి చంపేసంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో ఒక చెంచు మహిళను కొందరు కిరాతకులు ఓ ఇంట్లో నిర్బంధించి వివస్త్రను చేసి శరీరంపై వాతలు పెట్టి కండ్లలో, మర్మాంగాలలో కారంపెట్టి చిత్రహింసలు పెట్టిన దారణ సంఘటన నిన్న గురువారం వెలుగు చూసింది. దాదాపు వారం రోజులుపైగా ఆమెను చిత్రహింసలు పెట్టినట్లు సమాచారం. ఆలస్యంగా పోలీసులకు ఈ సమాచారం అందడంతో నిందితులపై కేసు నమోదుచేసి బాధి తురాలిని ఆస్పత్రికి తరలించారు. మొన్న ఆరేళ్ల చిన్నారి పై ఒక కామాంధుడు పాశవికంగా అత్యాచారం జరిపి హత్య చేసిన సంఘటన కలవరం కలిగిస్తుంది. తల్లిపక్కన నిద్రిస్తున్న ఆరేళ్ల బాలికను ఆ కామాంధుడు అర్ధరాత్రి ఎత్తుకెళ్లాడు. మెలుకువ వచ్చి చూసేసరికి పక్కన ఉం డాల్సిన పెద్దకుమార్తె కన్పించకపోవడంతో చుట్టుపక్కల వారిని నిద్రలేపి సమాచారం ఇచ్చింది. సిసికెమెరాల్లో ఫుటేజిని పరిశీలించడంతో ఆ చిన్నారిని ఒకవ్యక్తి ఎత్తు కెళ్లినట్లు గుర్తించారు. మరుసటిరోజు ఉదయం ఆ పరి సరప్రాంతాల్లో ఉన్నపొదల్లో చిన్నారి విగత జీవిగా కన్పించింది. నిందితుడు ఆమెను శారీరకంగా హింసించిన ఆనవాళ్లు గుర్తించారు. కాళ్లు చేతులు విరిచినట్లు పాలిపోయి ఉన్నాయి. రక్తపు మడుగులో విగతజీవిగా కన్పించిన బిడ్డను చూసి తల్లిదండ్రులు విలవిల్లాడారు. ఈ అఘాయిత్యానికి పాల్పడిన ఆ రాక్షసుడు గొంతునులిమి హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. నేరాన్ని అంగీకరించడంతో అరెస్టు చేసి జైలుకు పంపారు. మొన్న తెలంగాణాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ తన పోలీసు స్టేషన్లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మహిళను రివాల్వర్‌తో బెదిరించి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో విచారణ అనంతరం ఆయనను అరెస్టు చేశారు. ఆ తరువాత ఉద్యోగం నుండి తొలగించారు. అంతకు ముందు విజయవాడలో నిత్యం రద్దీగా ఉండే ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణ సంఘటన జరిగింది. మానసిక వికలాంగురాలైన ఒక యువతిని ఇరుకుగదిలో బంధించి దాదాపు ముప్పై గంటలకుపైగా ముగ్గురు కిరాతకులు అత్యాచారం చేశారు. ఇక తానుపోతే తన పిల్లలకు దిక్కు ఉండదనే భయాం దోళనతో పిల్లలను కూడా చంపి ఆత్మహత్యలకు పాల్పడుతున్న తల్లులు కూడా ఉన్నారు. దీనికితోడు కుల, మత వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మరోకపక్క మూర్తీభవించిన మూఢ నమ్మకాలు, కులవ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ కన్న తల్లిదండ్రులే హత్యలకు పాల్పడుతున్నారు. కుట్రపన్ని లక్షలాది రూపాయలు సుపారీలు ఇచ్చి తమ కుమార్తెల పసుపుకుంకుమలను తుడిచివేసేందుకు కూడా వెనుకాడడం లేదు. మొన్న ఆ మధ్య భువనగిరి జిల్లాలో జరిగిన సంఘటన కలవరపరుస్తున్నది. తన కుమార్తె తమ అభిష్టానికి వ్యతిరేకంగా ప్రేమించి పెళ్లి చేసుకోవడం నచ్చక హంతకుల ముఠాకు సుపారిఇచ్చి హత్యచేయించిన దారుణ సంఘటన వెలుగులోకి వచ్చింది. అది మొదటిదికాదు. చివరిది కూడా కాకపోవచ్చు. హైదరాబాద్ శివారులో గతంలో జరిగిన సంఘటనలు ఇప్పటికీ మరచిపోలేకపోతున్నారు. తమ కుమార్తె తమను ఎదిరించి కులాంతర వివాహం చేసుకుందన్న ఆ తండ్రి విచక్షణ మరిచి గొంతుకోసి హత్యచేశాడు. దాదాపు నాలుగేళ్ల క్రితం వివాహం జరిగినా, రెండేళ్ల వయసు ఉన్న కుమారుడు వారికి ఉన్నా, మరొకపక్క కుమార్తె నిండుగర్భిణి అని తెలిసినా అవన్నీ విస్మరించి ఆనాటి పగతో మంచిచెడులు మరచి రాక్షసుడిగా మారి గొంతుకోసి నేరుగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. అలాగే మిర్యాలగూడ ఉదంతం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. కులాంతర ప్రేమ పెళ్లిళ్లపై జరుగుతున్న ఈ అమానుషత్వంలో ఈ పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు వందమందికిపైగా హత్యలకు, ఆత్మహత్యలకు గురై ఉంటారని చెప్తున్నారు. ఇక తమ ప్రేమ వివాహాలకు పెద్దలు అంగీకరించకపోవడంతో ఎందరో యువతీయువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాగే ప్రేమవివాహాల పేరుతో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీ కావు. కొన్ని సందర్భాల్లో మోసపోయిన యువతులు దగా చేసినవారి ఇంటి ముందు ధర్నాలు, నిరాహార దీక్షలు చేసినా, చేస్తున్న సంఘటనలు కోకొల్లలు. ఇక వేధింపుల గూర్చి చెప్పక్కర్లేదు. ఈ విష సంస్కృతి పెరిగిపోతుందనేందుకు పోలీసు రికార్డులే అద్దం పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన షీటీమ్స్ కొంతమేరకు ఫలితాలు ఇస్తున్నాయి. కానీ అవి చాలావరకు నగరాలకే పరిమితమయ్యాయి. నిర్భయ చట్టంకూడా ఏమీచేయలేకపోతున్నది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు చట్టాలుచేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

మీ ఆలోచనలు సదాచారమార్గం నుంచి మిమ్మల్ని దూరం చేసే సంకేతాలను ఇస్తున్నాయంటే దురదృష్టం మీకై కాచుకు కూర్చుంది అని భావించండి.



తిరువళ్ళువర్

తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.



విలియం కాంటన్

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు

అక్రమాలకు పాల్పడి విద్యార్థుల నిరుద్యోగల జీవితాలతో ఆటలాడుకొనే అధికారులను ఉద్యోగాల నుండి తొలగించడమే కాదు క్రిమినల్ కేసులు పెట్టి ప్రాసిక్యూట్ చేయాలి. లీకులకు పాల్పడితే జీవితకాలం జైళ్లలోనే మగ్గిపోవాల్సి వస్తుందనే భయం లీకు వీరులకు కలిగేలా చట్టాలను రూపొందించాలి. వారి ఫోటోలను పత్రికల్లో, టీవీల్లో వాల్‌పోస్టర్ల ద్వారా ప్రజలకుతెలియజేయాలి. ప్రభుత్వం ఇంత కఠినంగా వ్యవహరించకపోతే డబ్బుతో ప్రశ్నాపత్రాలు సంపాదించి ర్యాంకులు, ఉద్యోగాలు దక్కించుకోవాలనే ఆశపడేవారికి, ప్రశ్నపత్రాలతో వ్యాపారం చేయాలనుకునేవారికి భయం ఉండదు.

దామెర్ల సాయిబాబ

అయ్యవారు ఏం చేస్తున్నారంటే చేసిన తప్పులు దిద్దుకుంటున్నారని వెనుకటికి ఎవరో అన్నారట. అలా ఉంది పరీక్షల నిర్వహణలో పెద్దలు వ్యవహరిస్తున్న తీరు. లక్షలాది మంది విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలకు సంబంధించిన అత్యంత కీలకమైన పరీక్షల నిర్వహణలో ప్రభుత్వాలు ఘో రంగా విఫలమవుతున్నాయి. ఫలితంగా దేశంలో కోట్లాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న వేదన, టెన్షన్, ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. కోట్లాది రూపాయల ప్రజా ధనం వెచ్చించి ఎంతో పకడ్బందీగా, కట్టుదిట్టంగా లీకులు, కాపీయింగ్‌కు అవకాశం లేకుండా నిర్వహించాల్సి న పరీక్షలు కొందరు అధికారుల అసమర్ధత, అవినీతి, అలక్ష్యంతో లక్ష లాదిమంది విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. జరగాల్సి న నష్టం జరిగిన తరువాతపరీక్షల అనంతరం కళ్లు తెరిచిన పాలకులు వాటిపై విచారణలు, దర్యాప్తులంటూ కొన్నిసార్లు కాలం గడపడం, మరికొన్ని సందర్భాల్లో పరీక్ష లను రద్దుచేసి మళ్లీ నిర్వహిస్తున్నారు. రాసిన పరీక్షలు మళ్లీ రాయాలంటే ఆ విద్యార్థులు ఎంతటి మానసిక సంక్షోభానికి గురవుతారో ఈపెద్దలు పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. ఏదోఒకసారి పొరపాటుతోనో, గ్రహపాటుతోనో జరిగిందంటే అర్థం చేసుకోవచ్చు. కానీ మళ్లీమళ్లీ పరీక్షల నిర్వహణలో అవకతవకలు చోటు చేసుకోవడం మాత్రం విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడమే కాదు, బాధ్యతారాహిత్యానికి పరాకాష్ఠ. దేశంలో ఒకవైపు నీట్ పరీక్షాపత్రం లీకైందని, పలు అక్రమాలు జరిగాయని ఆరోపణలు దేశవ్యాప్తంగా దుమారం లేపుతున్న తరుణంలో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. మంగళవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన యుజిసినెట్ (యూనివర్సిటీ ఆఫ్ గ్రాంట్స్ కమిషన్ జాతీయ అర్హత పరీక్ష)ను రద్దుచేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బుధవారం రాత్రి ప్రకటించింది. ఈ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ అవకతవకలపై దర్యాప్తుకోసం సిబిఐకి అప్పగించారు. యుజిసినెట్ పరీక్షను మంగళవారం మూడువందల పదిహేడు నగరాల్లో పన్నెండువందల ఐదు సెంటర్లలో తొమ్మిది లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. వారంతా మళ్లీ పరీక్షలు రాయాల్సి వస్తున్నది. ఇక దేశవ్యాప్తంగా వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాలకు మే ఐదో తేదీన నిర్వహించిన నెట్-యుజి 2024 పరీక్షాపత్రాలు లీకయ్యాయని పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా ఇంటర్మీడియేట్ తర్వాత జరుగుతున్న ప్రవేశపరీక్షలుఎంసెట్ కానీ, మరే ఇతర పరీక్షలతోపాటు వైద్యవిద్యకు నిర్వహించే నీట్ పరీక్షలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఒకటి, రెండు మార్కుల తేడాలతో ఎందరో విద్యార్థుల జీవితాలు తారుమారు అవుతాయి. ప్రధానంగా వైద్యవిద్య పేద, బడుగు వర్గాలకే కాదు ఎగువ మధ్యతరగతి వారికి కూడా అందని ద్రాక్షపండులాగా తయారైంది. వైద్యవిద్య వ్యాపారం దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నది. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసే ఈ పరీక్షలను ఎంతో పకడ్బం వందశాతం లీక్‌ప్రూఫ్‌గా, కాపీరహితంగా నిర్వహించలేకపోతున్నారనేది కాదనలేని వాస్తవం. వైద్యవిద్యకు ఉన్న ప్రాముఖ్యతను, డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని అవకతవకలను అధిగమించే ధ్యేయంగా జాతీయస్థాయిలో ఒకే పరీక్షను నిర్వహించే విధంగా ఆ బాధ్యతను ఎన్‌టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ)కు అప్పగించారు. కానీ ఈసారి నెట్ నిర్వ

### ఒక్క మాట

హించిన పరీక్షల్లో 720కి వందశాతం 720 మార్కులు ఏకంగా అరవైఏడు మంది విద్యార్థులకు రావడంతో అనుమానాలు మొదలయ్యాయి. ఇలా అత్యధిక మార్కులు వచ్చినవారిలో ఎనిమిదిమంది ఒకే పరీక్షా కేంద్రంలో ఆరుగురు ఒకే గదిలో పరీక్ష రాయడంతో ఈ అనుమానాలకు బలం చేకూరింది. పరిపాలనాపరమైన ఇబ్బందుల వల్ల 1563 మంది విద్యార్థులకు పరీక్షా సమయం తగ్గిందని, అందుకు పరిహారంగా గ్రేస్‌మార్కులు కలిపినట్లు కమిటీ వెల్లడించడంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు మొదలయ్యాయి. సమయం తగ్గితే అదనంగా సమయం కేటాయించాలే కానీ మార్కులు ఎలా కలుపుతారనే ప్రశ్నకు జవాబులేకుండాపోయింది. లీకులు వాస్తవమేనంటూ ముందు రోజే తమకు నీట్ ప్రశ్నపత్రం అందిందని బీహార్‌లో అరెస్టయిన కొందరు విద్యార్థులు పోలీసుల ముందు అంగీకరించారు. ఈ లీకుల్లో కీలక సూత్రధారైన నిందితుడు ఒక్కొక్క విద్యార్థినుండి ముప్పయి రెండులక్షలు వసూల్ చేసినట్లు వెలుగుచూసింది. ఈ లీకులు అనేవి ఇప్పటికిప్పుడు కొత్తగా వచ్చింది కాదు. చివరిది కూడా కాకపోవచ్చు. ఎంసెట్ ఆరంభం నుంచి ప్రశ్నపత్రాల్లో తప్పులు, లీకులు, మామూలుగా మారిపోయాయి. బయటపడినప్పుడు తప్పని పరిస్థితుల్లో పరీక్షలు రద్దు చేయడం, తిరిగి పరీక్షలు పెట్టడం, నిందితులపై కేసులు పెట్టడం, ఆ తర్వాత మరిచిపోవడం కేసులను అటకెక్కించడం సర్వసాధారణమైపోయింది. ఇంజినీరింగ్‌కు కొంత డిమాండ్ తగ్గినా మెడికల్ సీట్లకు రానురాను డిమాండ్ పెరుగుతూనే ఉంది. తమ పిల్లలను డాక్టర్ చేయాలనేది తల్లిదండ్రులకు ఒక స్వప్నంగా మారిపోయింది. ఎనిమిదో తరగతి నుండే శిక్షణ ఇప్పించే తల్లిదండ్రులున్నారు. అప్పటి నుండి పిల్లలకు కూడా పండుగలు, పబ్బాలు శుభకార్యాలే కాదు, కుటుంబ సభ్యులు మరణించినా రాలేని పరిస్థితి. సర్వం పరీక్షలే ధ్యేయంగా చదువుతున్న విద్యార్థులు లక్షల సంఖ్యలో ఉన్నారు. మరొకపక్క మెడికల్‌పై ఉన్న మోజును సొమ్ము చేసుకునేందుకు ఏనాటి నుంచో కొన్ని ముఠాలు ఒకవ్యూహం ప్రకారం ప్రశ్నపత్రాలు సంపాదించడం, కాపీయింగ్‌కు పాల్పడడం లాంటివి జరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నోసార్లు లీకై కొందరిని అరెస్టు చేసినా సిఐడి సమగ్రంగా పరిశోధిస్తుందని చెప్పుకున్నా అన్నీ కాగితాలకే పరిమితమైయ్యాయి. ఏదిఏమైనా ఈ లీక్‌లతో మళ్లీ మళ్లీ పరీక్షలు రాయాల్సి రావడంతో తమ భవిష్యత్తు ఏమవుతుందోనని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న మానసిక వేదన, టెన్షన్ అంతాఇంతా కాదు. ప్రస్తుత నెట్ ప్రశ్నపత్రం లీకులో కూడా లక్షలాది రూపాయలు చేతులు మారినట్టు నిందితులే ఒప్పుకుంటున్నారు. కోట్లల్లో వ్యాపారం జరిగి ఉండవచ్చు. చదువుల తల్లి సరస్వతిదేవిని నడిబజారులో విక్రయించే ఘోరస్థితికి చేరడం, చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్న విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక మానదు. ప్రశ్నపత్రాలు లీకై బయటపడకుండా ఉంటే ఆ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబును కంఠస్థం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా మేధావులుగా ఉన్నతస్థాయికి వెళ్లిపోతుంటే సంవత్సరాల తరబడి కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో వెనుకబడిపోతున్నారు. నిత్యం అధ్యయనాలతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సి నవిద్యా విధానం డబ్బుతో కొనుక్కునే అంగడి సరుకుగా మార్చడం అత్యంత విచారకరం. ఇందుకు కోచింగ్ సెంటర్లను, రెసిడెన్షియల్ కాలేజీలను దళారులను మరెవరినో నిందించి ప్రయోజనం ఉండదు. విద్యను, ఉద్యోగాలను వ్యాపార వస్తువులుగా మార్చి స్వేచ్ఛగా అమ్ముకొనే అవకాశం కల్పించిన ప్రభుత్వాలనే నిందించాలి. తప్పుపట్టాలి. అధికారంలో ఎవరు ఉన్నా తమచేష్టలు, మాటలమంత్రాలతో, విన్యాసాలతో పాలకులను మెప్పించగల సామర్థ్యం కొందరి అధికారుల్లో ఉంది. వారికి కొందరు విద్యావ్యాపారవేత్తల అండదండలున్నాయి. ఇప్పుడు ఈ రెండు సంఘటనలు కేంద్రప్రభుత్వ ప్రతిష్టకు మచ్చతెచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి లీకేజీలు బయటపడినప్పుడు సంబంధిత మంత్రులు రాజీనామా చేసిన సందర్భాలున్నాయి. గతంలో ఒకసారి ఇంటర్మీడియట్ ప్రశ్నపత్రాలు లీక్‌కు సంబంధించి అప్పటి విద్యాశాఖమంత్రి ముద్దుకృష్ణమనాయుడు రాజీనామా చేశారు. మరొకసారి పదవ తరగతి పరీక్షలకు సంబంధించి అప్పటి మంత్రి రామచందర్‌రావును తప్పించారు. కానీ ఈ పరీక్షల నిర్వాకంలో కీలకపాత్ర వహించే అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలగడంలేదు. ఈ అక్రమాలకు పాల్పడి విద్యార్థుల, నిరుద్యోగల జీవితాలతో ఆటలాడుకొనే అధికారులను ఉద్యోగాల నుండి తొలగించడమే కాదు క్రిమినల్ కేసులు పెట్టి ప్రాసిక్యూట్ చేయాలి. లీకులకు పాల్పడితే జీవితకాలం జైళ్లలోనే మగ్గిపోవాల్సి వస్తుందనే భయం లీకు వీరులకు కలిగేలా చట్టాలను రూపొందించాలి. వారి ఫొటోలను పత్రికల్లో, టివీల్లో వాల్‌పోస్టర్ల ద్వారా ప్రజలకు తెలిజేయాలి. ప్రభుత్వం ఇంత కఠినంగా వ్యవహరించకపోతే డబ్బుతో ప్రశ్నపత్రాలు సంపాదించి ర్యాంకులు, ఉద్యోగాలు దక్కించుకోవాలని ఆశపడేవారికి, ప్రశ్నపత్రాలతో వ్యాపారం చేయాలనుకునేవారికి భయం ఉండదు. ఇలాగే ఈ నిర్వాకం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంటుంది. ●

# ఇవిఎంల విషయంలో శషభిషలు దేనికి?

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ఎన్నికల తేదీ ప్రకటన వెలువడిన నాటి నుండి ఫలితాలు వెల్లడయ్యేంత వరకు, మరో రెండు, మూడు నెలల వరకు ఇవిఎంలపై పలు అనుమానాలు వెల్లడవుతూనే ఉన్నాయి. ఇప్పుడు ఎలెన్‌మాస్క్ ఎక్స్‌లో ఇవిఎంలపై చేసిన ప్రకటనతో మరోసారి ప్రపంచవ్యాప్తంగా దుమారం చెలరేగింది. అయితే ఆయన ప్రస్తావించింది. మనదేశంలోని ఇవిఎంలను గురించి మాత్రం కాదు. మనదేశంలో అన్ని జాతీయ, ప్రాంతీయ స్థాయి రాజకీయ పార్టీలు ఏదో ఒక సందర్భంలో ఇవిఎంలపై స్పష్టమైన అనుమానాలు, అపనమ్మకాన్ని వ్యక్తం చేసినవే. గతంలో బిజెపి, కాంగ్రెస్ టిడిపి, బిఆర్‌ఎస్, వామపక్షాల నేతలు ఇవిఎంలపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ మొదలుకొని చంద్రబాబు వరకు వారూవీరూ అనితేడా లేదు. అందరూ ఇవిఎంలపై తప్పుపట్టినవారే. ఎలెన్‌మాక్స్ మొదలుకొని ఇతర ఎలక్ట్రానిక్, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ నిపుణులు పలు సందర్భాల్లో ఇవిఎంలను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా, కౌంటర్ సాఫ్ట్‌వేర్ ద్వారా హ్యాక్ చేయవచ్చునని సాంకేతికంగా అది సాధ్యమేనని అంటున్నారు. ఈ ఇవిఎంలు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఆధారంగా రూపొందలేదు. బ్లూటూత్ ఆధారంగా, లేదా ఏ ఇతర రిమోట్ కంట్రోల్ డివైజ్ ఆధారంగా ఎన్నికల ఫలితాలను తారుమారు చేయలేం. ఇది క్యాలిక్యులేటర్ వేల పనిచేసే ఎలక్ట్రికల్ సర్క్యూట్ ఆధారంగా పనిచేసే ఎలక్ట్రానిక్ పరికరం. ఛార్జీ చేయబడిన బ్యాటరీ ఆధారంగా ఇవిఎంలలో విద్యుత్ ప్రవహించి పనిచేసే యంత్రం. దీనిని దూరం నుంచి గానీ, దగ్గర నుంచి గానీ రిమోట్‌ను లేదా సెల్‌ఫోన్ వంటి పరికరాలతో హ్యాక్ చేయలేం. ఏ సాఫ్ట్‌వేర్ దీనిముందు పనిచేయదు. దాదాపు ఈసిఐఎల్ కంపెనీ వాదనలతో ఎన్నికల సంఘం ఏకీభవించింది. ఇవిఎంలను ఏ విధంగా కూడా హ్యాక్ చేసి ఎన్నికల ఫలితాలను తారుమారు చేయలేం అని బలంగా నమ్ముతుంది. రోజురోజుకు శాస్త్ర, సాంకేతిక రంగంలో అనూహ్య మార్పులు జరుగుతున్నాయి. కలలో కూడా అసాధ్యం అనుకున్నవి, ఆచరణ



లో సుసాధ్యం అవుతున్నాయి. కనుక ప్రజాస్వామ్య దేశాలలో పలు రాజకీయ పార్టీలు, పార్టీనేతలకు పలు అనుమానాలు ఉన్నప్పుడు ఇవిఎంలను కొనసాగించడం ఎందుకు? పాత బ్యాలెట్ పత్రాల ఆధారంగా ఎన్నికలు నిర్వహించాలి అంటున్నారు. దీనికితోడు ఆర్థికంగా, సాంకేతికంగా మనకన్నా ఎంతో అభివృద్ధిచెందిన అమెరికా, ఇతర యూరోపియన్ దేశాలు ఇవిఎం లాంటి యంత్రాల జోలికిపోకుండా బ్యాలెట్ బాక్సులనే ఉపయోగిస్తున్నారు. కనుక మనం కూడా అనుమానాలకు తావులేకుండా బ్యాలెట్ పత్రాలనే ఉపయోగించడం మేలు అంటున్నారు. చదువుకున్న వారికి, కొందరు సాంకేతిక నిపుణులకు అనుమానాలు ఉన్నప్పుడు ఇవిఎం లాంటి మెషన్లను ఎందుకు ఉపయోగించాలి? కేరళ రాష్ట్రంలో ఒక గుర్తుపై మీట నొక్కితే వేరే గుర్తుకు ఓటుపడినట్లు పోలింగ్ బూత్‌లో ఈ విషయంలో గొడవ జరిగినట్లు గతంలో రెండు, మూడుసార్లు మీడియాలో వార్తలు వచ్చాయి. అలాంటప్పుడు పాత బ్యాలెట్ పేపర్లతో ఓట్లు వేస్తేసరి అంటున్నారు. భారత ఎన్నికలసంఘం అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో 1951 నుంచి2024 వరకు అనేక ఎన్నికలను అతి సమర్థవంతంగా క్రమశిక్షణతో, పారదర్శకంగా నిర్వహించి, ఇరుగుపొరుగు దేశాలతోపాటు, ప్రపంచదేశాల్లో మంచి పేరు ప్రతిష్టలు పొందింది. కనుక ఎన్నికల సంఘం అనవసరంగా ప్రిస్టేజ్‌కి పోకుండా ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయానికి విలువ ఇవ్వడం ఏ వ్యక్తికైనా, వ్యవస్థలకైనా తప్పనిసరి. కనుక భారత ఎన్నికల సంఘం తలుచుకుంటే ఈ సమస్యను ఒకగంటలో పరిష్కరించవచ్చు. ఎంపిక చేసిన అధికార, విపక్షనేతల, జాతీయ విదేశీ, మీడియా సమక్షంలో సాంకేతిక నిపుణులు కోరిన ఇవిఎంలను ఇచ్చి పరీక్షించిన తరువాత సాంకేతికంగా ఫలితాలను మార్చగలిగేలా సాంకేతిక నిపుణులకు అవకాశం ఇచ్చి వారు చేసిన ఆరోపణలను రుజువు చేయమని ఛాలెంజ్ విసరాలి. వారు రుజువు చేయగలిగితే భవిష్యత్తులో ఇవిఎంలకు బదులు బ్యాలెట్ బాక్సులను ఉపయోగించాలి. హాకర్లు విఫలమైతే ఇవిఎంలను తిరిగి కొనసాగించాలి. దీనితో 'సీతమ్మ తల్లి' వలే అపవాదులను ఎదుర్కొని, భారత ఎన్నికల సంఘం అగ్నిపరీక్షకు తలొగ్గి పునీతగా విజయ గర్వంతో తలెత్తుకొని నిటారుగా నిలబడుతుంది. సాంకేతిక లోపాలుంటే సవరించుకుంటుంది. ఎన్నికల సంఘానికి పోయేదేమీ లేదు. ప్రతీదీ పారదర్శకంగా ఉండటం అన్నివిధాల మేలు. ●

# ప్రజావాక్కు



### విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

భారతదేశంలో ఉన్న పేదపిల్లలందరికీ అన్నిప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయించి వారందరి నుంచి ఎటువంటి ఫీజు తీసుకోకుండా ఉచితంగా విద్యను బోధించాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని 2009వ సంవత్సరంలో రూపొందించింది. ప్రస్తుతం ఈ చట్టం తెలంగాణ రాష్ట్రంలో అమలుకావడం లేదు. ప్రస్తుతం అన్నిప్రైవేట్ స్కూళ్లలో విద్యావిధానంమొత్తం వ్యాపారంగామారింది. ప్రతిసంవత్సరం పాఠశాల యాజమాన్యం వారు వారి ఇష్టానుసారం ఫీజులను పెంచి లాభాలను పొందుతూకూడానాణ్యమైన విద్యనువిద్యార్థులకు అందించడం లేదు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వమైన విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో వెంటనే అమలు చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలి.

-కె.శ్రావణ్, కొండాపూర్, జనగామ

### రైల్వే ప్రమాదాలను నివారించాలి

ఆంధ్రప్రదేశ్‌తెలంగాణ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎంతో ప్రాముఖ్యత గల జంక్షన్. స్థానిక లోకల్ స్టేషన్లు ఉన్న రిజర్వేషన్ చేసేవారు, జనరల్ క్లాస్ ప్రయాణీకులు చాలాహెచ్చుగా ఉంటారు. ఫ్లాట్‌ఫారంలో దాదాపు మొత్తం ప్రదేశం నిండిపోతుంది. స్లీపర్ క్లాస్ వెయిటింగ్ రూంప్రదేశం ఒకచిన్న స్టేషన్‌గామాదిరిగా ఉంది. జనరల్ వెయిటింగ్ రూం కూడా విశాలంగాలేదు. అధిక రద్దీ వల్ల జరగబోయే నష్టాలుతెలిసినవే. స్టేషన్ సూపరింటెండెంట్ వారిస్థాయిలో లేకపోయినా జనరల్ మేనేజర్ స్థాయిలో ప్రత్యామ్నయం కోసం రైల్వేశాఖకి చేసిన ప్రయత్నాలను వేగవంతం చేస్తే, ప్రయాణీకుల రక్షణతోపాటు ఆదాయం కూడా పెరుగుతుంది.

-బొల్లోజు మెఘానాథం, విశాఖపట్నం

### మాతృభాషకు పెద్దపీటవేయాలి

ప్రాచీన హోదాగా గుర్తింపు పొందిన తెలుగు భాషను తెలంగాణరాజధానిలో మాట్లాడేవారేకరవయ్యారు. నామ ఫలకాలు, వాణిజ్య, వ్యాపార కేంద్రాలు, ఆంగ్లంలోనే పెద్ద పెద్దఅక్షరాలతో నిండిఉండడం, తల్లిభాషను ఓమూల రాసి ఉండడం జీర్ణించుకోలేకున్నాం. మాతృభాషకు పెద్దపీట వేసేభాగంలో రెండుతెలుగురాష్ట్రాల్లో70శాతం తెలుగును ఉపయోగించే విధంగా చట్టంతేవాలి. ఉల్లంఘించిన వారిని కఠినంగా శిక్షించాలి.

-ఆర్ వెంకటేష్‌చరన్, బెంగళూరు

### క్షేత్రస్థాయి పరిశీలన అవశ్యం!

రాష్ట్రంలోకొత్తగా కొలువు తీరినపలువురు మంత్రులు తమతమ శాఖల అధికారులకు పాలనాపరమైన అంశాలపై ఆదేశాలు జారీచేస్తున్నారు. అయితే ఆదేశాలతో తమ కర్తవ్యం అయిపోయిందనుకుంటే భంగపాటు తప్పదు. ముఖ్యమంత్రిలా క్షేత్రస్థాయి పర్యటనలుచేస్తూ వాస్తవ పరిస్థితిని మదింపు చేసుకోవాలి. అధికారులు ఇచ్చే సమాచారాన్ని వాస్తవ పరిస్థితిని తరచు తనిఖీలు చేయాలి. ప్రజలు విన్నూతమైన, వేగవంతమైన పాలన కోరుకుంటున్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మంత్రులు పాలన సామర్థ్యం కనబరచాలి. కుంటిసాకులు, సంజాయిషీలకు కాలం చెల్లింది. మంత్రులు ఆ విషయం గుర్తెరిగి ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలుపుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వరికి మద్దతు నామమాత్రమే

కేంద్రం 2024-25 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 పంటల ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను పెంచింది. జాతీయ సగటు వ్యయం ఆధారంగా పంటల సాగు ఖర్చుకు ఒకటిన్నర రెట్లుఎక్కువ ఆదాయం రైతుకు అందాలనే విధానానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం వెల్లడించింది. పెరిగిన మద్దతు ధర ఆయా పంటలకు రూ.117 నుంచి రూ.983 వరకు ఉంది. వరి మద్దతు ధర క్వింటాల్ రూ.3వేలు, పత్తికి రూ.8వేలు వరకు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అయితే వరిమద్దతు ధరను రూ.117 నామమాత్రంగా పెంచి రూ.2,300 చేశారు. మద్దతు ధరల విషయమై కేంద్రం పునరాలోచన చేయాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి

దేశవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులు వైద్యవిద్య ప్రవేశాలకు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా నిర్వహించిన నీట్ యూజిసి 2024 పరీక్షలో అవకతవకలు జరిగినట్లు గత కొన్ని రోజులుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నెల 4న వెలువడిన నీట్‌ఫలితాలు దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులనుంచి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నాయి. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ని నిర్ణయించే నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు సంబంధించి నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిగేలా గౌరవ భారత రాష్ట్రపతివారు జోక్యం చేసుకుని బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలి.

-గొనప అప్పన్న విశాఖపట్నం

# కరవులను తరిమికొట్టడం సాధ్యమేనా?

డి.జయరామ్

సుమారు 800 కోట్ల ప్రజల ఆహార అవసరాలు, భద్రత, శ్రేయస్సు, ఆరోగ్యం, జీవనోపాధి లాంటి ప్రతీ అభివృద్ధి అంశాలు సారవంతమైన భూములపైనే ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాలతోపాటు మనిషి స్వయం కృతాపరాధం వలన భూమి మీద కరవులు, నేల, ఎడారీకరణ ఎక్కువవుతుంది. ఒక ప్రాంతంలో ఎక్కువ కాలం వర్షాలు కురవకపోవడం వలన ఆ ప్రాంతంలో పంటల ఉత్పత్తి తగ్గే స్థితిని కరవు అని, సారవంతమైన భూమిలో ఏరకమైన పంటలూ పండే వీలు లేకపోవడాన్ని ఎడారీకరణ అని అంటారు. ఈ రెండు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. ఈ రెండింటికి నేలక్షీణత ఒకకారణం. ఐక్యరాజ్య సమితి సమాచారం ప్రకారం గతదశాబ్దకాలంలో ఎడారీకరణ తీవ్రత 35 రెట్లుపెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతిసెకనుకు సుమారు నాలుగు ఫుట్‌బాల్ మైదానాల విస్తీర్ణంలో సారవంతమైన భూమి క్షీణించబడుతుంది. 2040 సంవత్సరం నాటికి 25 శాతం పిల్లలు నీటి కరవును ఎదుర్కోబోతారు. 2050 సంవత్సరం నాటికి ప్రపంచ జనాభాలో 75 శాతం ప్రజలు కరవులకే లోనవుతారు. మనదేశంలో 2015 నుండి 2019 మధ్యలో 30.51 మి.హె నేల క్షీణించింది. 2015 లో 4.42శాతంగా ఉన్న క్షీణత 2019 నాటికి9.45 శాతానికి పెరిగింది. 25 అక్టోబర్ 2023నాటికి 25.1కోట్ల మంది భూమి క్షీణత బారినపడ్డారు. నీతి అయోగ్ ప్రకారం ప్రతీ సంవత్సరం 12 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం (నిమిషానికి హెక్టార్లు) కరవులు, ఎడారీకరణ కారణంగా నష్టపోతున్నాయి. దీనివలన నిమిషానికి ఇరవై మిలియన్ టన్నుల ధాన్యం కోల్పోయినట్లే. దేశవ్యాప్తంగా చూస్తే రాజస్థాన్లో 21.23 హెక్టార్ల భూమి ఎడారిగా మారగ, మహారాష్ట్ర గుజరాత్‌లో వరుసగా 14.3 మి.హె, 1.02 మి.హెభూమి క్షీణించింది. మన దేశంలో 21 శాతం ప్రాంతంలో యేటా 700 మి.మీ కంటే తక్కువ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రాంతాలు కరవు ప్రాంతాలుగా మారుతున్నాయి. మొత్తం కరవు ప్రదేశంలో విపరీతమైన కరవుగల ప్రాంతం దాదాపు 12శాతంగా ఉంది. గుజరాత్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, వాయువ్య మధ్యప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్లు ఇందులో ఉన్నాయి. తీవ్రమైన కరవు నలభైరెండు శాతంవిస్తరించి ఉంది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, మహారాష్ట్రలోని మరాఠ్‌వాడా విదర్భలోని కొన్ని ప్రాంతాలున్నాయి. దాదాపు నలభై ఆరు శాతానికిపైగా మితమైన కరవుఉంది. ఉత్తరమధ్యప్రదేశ్, చోటా నాగ్‌పూర్, ఒడిశా, జమ్మూకాశ్మీర్, తూర్పు తమిళ నాడులు ఇందులోకి వస్తాయి. దీని ప్రకారం దేశంలో భూసారక్షీణత, ఎడారీకరణ సుమారు 97.84 మిలియన్ హెక్టార్లుగా తేలింది. పర్యావరణ అటవీవాతావరణ మార్పులమంత్రిత్వశాఖ డేటాప్రకారం మనదేశం తనభూమిలో దాదాపు 32 శాతం క్షీణత, 25 శాతం ఎడారీకరణకు గురవుతోందని తెలిపింది. ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ నివేదిక ప్రకారం భారత్‌లో 90శాతం రాష్ట్రాల్లో ఎడారీకరణ విస్తరించింది. దీంతో వ్యవసాయరంగం కుదేలైపోతోంది. భారత్‌లో మొత్తం 29 రాష్ట్రాలకుగాను 26 రాష్ట్రాల్లో గత పదేళ్లలో ఎడారి ప్రాంతం బాగా పెరిగింది. రాజస్థాన్, ఢిల్లీ, గోవా, మహారాష్ట్ర, జార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో రోజురోజుకీ సారవంతమైన భూములు తగ్గిపోతున్నాయి. 2003 నుండి 2011 మధ్యలో అత్యధికంగా 1.8 మిలియన్ హెక్టార్ల భూమి ఎందుకూ పనికిరాకుండా పోయింది. ఆంధ్రప్రదేశ్ 14.35 శాతం, తెలంగాణలో31.40 శాతం, భూములు నిరుపయోగంగా మారాయి. ఎపిలో అనంతపురం జిల్లా, తెలంగాణలో ఉమ్మడినల్గొండ జిల్లాలో అధికంగా ఎడారీకరణ జరుగుతోంది. 1.6 బిలియన్ హెక్టార్ల పంటభూమి క్షీణత అనేది 3.2బిలియన్ల ప్రజల మీద ప్రభావం చూపుతుంది. 2050సంవత్సరం నాటికి ప్రపంచ జనాభాలో మూడొంతులమంది కరవులకు లోనవుతారని తెలిపింది. 4.8 నుండి 5.7 బిలియన్ల మంది ప్రజలు యేటా ఒక నెలపాటు నీటి కొరతను ఎదుర్కొంటారు. నీటి కొరత క్షీణిస్తున్న పంట ఉత్పాదకత, సముద్ర మట్టం పెరుగుదల, అధిక జనాభావంటి ఇతర అంశాలతోపాటు కరవుకారణంగా 2050నాటికి 216 మిలియన్ల మంది ప్రజలు వలస వెళ్లవలసి వస్తుందని తెలిపింది. ఇది ఆహార అభద్రత, నీటికొరత, అనారోగ్యాలతోపాటు పేదరికం, నిరుద్యోగానికి దారితీస్తాయి. ఇవిప్రజల్లో ఆర్థికఅసమానతలను పెంచుతాయి. చాలా మంది వలసపోతారు. జీవవైవిధ్యం, నీటి వనరులు, వృక్షసంపదకు నష్టం కలిగిస్తుంది. 2040నాటికి ఆహార ధరలు 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉంటుంది. నేటికీ ప్రపంచంలో 115 దేశాలు భూపునరుద్ధరణలో నిమగ్నమయ్యాయి. ఒక మిలియన్ హెక్టార్ల నేలఅటవీ నిర్మూలనను పునరుద్ధరణచేశారు. ఇక మన దేశంలో 1988 నాటి జాతీయ అటవీ విధానం లక్ష్యంగా మొక్కలను నాటడం, అడవుల విస్తీర్ణంపెంపుద్వారా ఎడారీకరణను ఎదుర్కోవడం జరుగుతోంది. 2021 నుండి 2022మధ్య 18.94 మి.హెక్టార్ల అటవీపెంపకం జరిగింది. సాధారణ అడవులతోపాటు మడఅడవులనూ కాపాడాలి. కొత్తగా మొక్కలను పెంచాలి. నీటి వనరులను సంరక్షించాలి. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 49కి చేరిన కల్తీసారా మృతులు



**చెన్నై,జూన్ 21 :**తమిళనాడులో కల్తీసారా బారిన పడి మృత్యువాత పడుతున్న వారి సంఖ్యక్రమంగా పెరుగుతోంది. కళ్లకురిచ్చి జిల్లా కరుణాపురం కల్తీసారా ఘటనలో 49 మంది మృతిచెందారు. 25 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని చెబుతున్నారు. పలు ఆసుపత్రుల్లో 115 మంది చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. కల్తీసారా ప్రభావంతో కొందరికి కిడ్నీలు, ఇతర అవయవాలు విఫలమవడంతో నిపుణులైన వైద్యులను రంగంలోకి దింపారు. విళుపురం, తిరువణ్ణామలై, తిరుచ్చి,సేలం తదితర జిల్లాల పరిధి లోని వైద్యకళాశాల వైద్యుల్ని తీసుకొచ్చి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు కుటుంబం పెద్దలను కల్తీసారా బలితీసుకోవడంతో కరుణాపురం చుట్టు పక్కల గ్రామాల్లో రోదను మిన్నంటుతున్నాయి. నిరసనలు పెల్లుబుకుతుండటంలో శాంతి భద్రతలు అదుపు తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం 1,000 మంది పోలీసుల్ని రంగంలోకి దించింది.

**అంత్యక్రియలకు వెళ్లి మద్యపానం :** కరుణాపురంలో ఓ వ్యక్తి అత్యక్రియలకు వెళ్లిన వారు అక్కడ అందుబాలుటో ఉన్న సారాను తాగినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. వారిలోనే కొందరు మృత్యువాతపడి, మరికొందరు బాధితులుగా మారి ఆసుపత్రుల్లో ఉన్నారు. కల్తీసారా కలిపిన మిథనాల్ కారణం గానే ఈ మరణాలు సంభవిస్తున్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. దర్యాప్తును సీబీసీఐడీకి అప్పగించి, మద్రాస్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ జరిపించేందుకు ఏక సభ్య కమిటీని ఏర్పాటు చేసింది. కళ్లకురిచ్చి కలెక్టర్‌ను బదిలీ చేయగా ఎస్పీని సస్పెండ్ చేశారు. మరో 9 మంది ఉన్నదికారుల్ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. మిథనాల్‌తో సారా అమ్ముతున్న విక్రయదారుల్ని అరెస్టుచేస్తున్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ మృతులకుటుంబాలకు రూ.10లక్షలు, చికిత్స పొందుతున్న వారికి రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. కల్తీసారా వ్యవహారంపై విచారణ జరపాలని మద్రాస్ హైకోర్టులో రెండు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. కళ్లకురిచ్చి మరణాలపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నిన్న తమిళనాడు అసెంబ్లీలో సంతాపం పాటించారు. గవర్నర్ ఆర్ఎన్.రవి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 22న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది.

# యుఎఇ చారిత్రక నిర్ణయం

## అత్యాచారం, వివాహేతర బంధాల కేసుల్లో అబార్షన్లకు ఓకే


**అబుదబి, జూన్ 21:** మహిళకు సంబంధించి కఠిన చట్టాలను అమలుచేసే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) ఈ మధ్య వారికి కొన్ని సడలింపులు కల్పిస్తోంది. మహిళల హక్కులు, వారి సాధికారత కోసం పలు సంస్కరణలు తీసుకొస్తూ లింగ సమానత్వం దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ఆ దేశం గర్భవిచ్ఛిత్తిపై చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అత్యాచారం, అక్రమ సంబంధం వంటి కేసుల్లో అబార్షన్లకు అనుమతించేందుకు ఓ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ మేరకు యుఎఇ అధికారిక మీడియా సంస్థ 'ది నేషనల్' కథనం వెల్లడించింది.




ఈ తీర్మానం ప్రకారం అత్యాచారం లేదా వివాహేతర సంబంధం వల్ల మహిళలు గర్భం దాల్చితే దాన్ని తొలగించుకునేందుకు అనుమతి లభిస్తుంది. అత్యాచార ఘటనను లేదా అక్రమ సంబంధంతో గర్భం దాల్చిన విషయాన్ని బాధితులు తక్షణమే అధికారులకు చెప్పాలి. దాన్ని నిరూపించే నివేదికను పబ్లిక్ ప్రాసిక్యూషన్ నుంచి తీసుకురావాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని 120 రోజుల్లోపు గర్భాన్ని మాత్రమే తొలగించేందుకు అనుమతి కల్పించారు. అది కూడా మహిళ ప్రాణానికి ఎలాంటి ముప్పు రాదని నిర్ధారించిన తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కాగా యుఎఇలో కనీసం సంవత్సరం నుంచి ఉంటున్న మహిళలకు మాత్రమే ఈ కొత్త నిబంధనలు వర్తించనున్నాయి.

'అత్యాచారం, అక్రమ సంబంధం వంటి కేసుల్లో దోషులను శిక్షించేందుకు అనేక చట్టాలు ఉన్నాయి. ఈ నేరాల వల్ల మహిళలకు ఎదురయ్యే గర్భధారణ సమస్యను పరిష్కరించేందుకు చట్టాలు కావాలి. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని యుఎఇ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దీనిపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత ఈ కొత్త నిబంధనలు అమలులోకి రానున్నాయి. ప్రస్తుతం యుఎఇ చట్టాల ప్రకారం.. అత్యాచార కేసుల్లో దోషిగా తేలితే జీవితఖైదు విధిస్తారు. అదే బాధితురాలు 18 యేళ్లలోపు అమ్మాయి లేదా దివ్యాంగురాలైతే నేరస్థులకు మరణశిక్ష వేస్తారు.

# అంబానీ డీప్‌ఫేక్ వీడియో వైరల్..కేటుగాళ్ల వలలో డాక్టర్



**ముంబయి,జూన్ 21:** స్టాక్ మార్కెట్ పెట్టుబడులతో పెద్ద మొత్తంలో లాభం అంటూ ఆన్‌లైన్ మోసగాళ్లు విసిరిన వలలో ఒక డాక్టర్ చిక్కుకున్నాడు.ముంబై స్టాక్ మార్కెటింగ్ ట్రేడింగ్ గురించి పెద్దగా పరిచయం లేకపోయినా.. అధిక రాబడి ఆశించి దానిలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకొని మోసగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. అందుకు కృత్రిమ మేధ సాంకేతికను వినియోగిస్తున్నారు. డీప్‌ఫేక్ వీడియోలతో అమాయకులను బుట్టలో వేసుకుంటున్నారు. ఈ తరహాలో భారత ప్రముఖ పారిశ్రామిక వేత్త ముఖేశ్ అంబానీ డీప్‌పేక్ కారణంగా ఓ వైద్యుడు మోసపోయారు. మహారాష్ట్రలోని అంధేరికి చెందిన డాక్టర్ పాటిల్‌కు ఇన్‌స్టాగ్రాం ఖాతా లక్ష్యంగా ఒక వీడియో దర్శనమిచ్చింది. రాజీవ్ శర్మట్రేడ్ గ్రూప్, దానికి చెందిన బీఎస్ఎఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అకాడమీలో పెట్టుబడులు పెడితే భారీ రిటర్న్ వస్తాయిని పేర్కొంది. ఆన్‌లైన్‌లో ఆ సంస్థ గురించి వెతికితే ముంబయి, లండన్‌లో దాని కార్యాలయాలు ఉన్నట్లు ఆయనకు కనిపించింది. దాని గురించి ముకేశ్ అంబానీయే ప్రచారం చేసినట్టు ఉండడంతో ఆయనకేటుగాళ్ల కుట్రలో చిక్కారు. దాంతో ఆయన ఏడు లక్షల రూపాయలను 16 బ్యాంక్ ఖాతాలకు పంపించారు. చెప్పినట్టుగా ట్రెండింగ్ వెబ్‌సైట్‌లో భారీ లాభాలు కనిపించాయి. దాంతో ఆ డబ్బును విత్‌డ్రా చేసుకుందామని ప్రయత్నించగా సాధ్యం కాలేదు. అప్పటికే తాను మోసపోయాన్న విషయంపాట్‌కు అర్థం కాలేదు. పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు. అప్పుడే మోసగాళ్ల డీప్‌ఫేక్ టెక్నాలజీ వాడాడని బయటపడింది. సదు ఖాతాల అక్రమ లావాదేవీలను బ్లాక్ చేసేలా బ్యాంకులకు పోలీసులు ఆదేశాలిచ్చారు. ఈమధ్యకాలంలో సెలబ్రిటీల డీప్‌పేక్ వీడియోలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ మార్ఫింగ్ వీడియోలపై ప్రముఖుల నుంచి ఆందోళన వ్యక్తం మవుతోంది.

ఓ గేమింగ్ యాప్‌నకు సచిన్ తెందూల్కర్ ప్రచారం చేస్తున్నట్లు గతంలో ఒక వీడియో వైరల్ అయింది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కూడా వాటి బారిన పడ్డారు. ట్రెండింగ్ యాప్‌లకు ఆయన ప్రచారం చేస్తున్నట్లు వీడియోలు చక్కర్లు కొట్టాయి. డీప్‌ఫేక్‌పై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో కేంద్రం దీనిపై చర్యలు చేపట్టింది. ఈ నకిలీ వీడియోల వ్యాప్తిని నిలువరించేందుకు కొత్త మార్గాలను సిద్ధం చేస్తోంది.

# జూన్‌టీంత్ వేడుకలపై కాల్పులు: మృతులు15 మంది

## అనేకమందికి గాయాలు

**ఆక్లాండ్, జూన్ 21:** అక్రమంగా నిర్వహిస్తున్న సైడ్‌షోలో జరిగిన ఆకస్మిక కాల్పుల్లో 15 మంది వరకూ చనిపోయినట్లు కాలిఫోర్నియా పోలీసులు తెలిపారు. గురువారం జూనెటీంత్ వేడుకల్లో ఈ కాల్పులు జరిగాయని అనేకచోట్ల 50కిపైగా ఉన్న బుల్లెట్ డొల్లలను స్వాధీనంచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఒకరికంటే ఎక్కువ మంది ఈ కాల్పుల్లో పాల్గొన్నారని అన్నారు. లేక్‌మెర్రిట్ ప్రాంతంలో జరిగిన ఈ కాల్పుల్లో 15 మంది వరకూ చనిపోగా మరికొందరు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. అయితే నిందితులకోసం గాలిస్తున్నామని, ఇప్పటివరక ఎలాంటి అరెస్టులు లేవని పోలీసులు ధృవీకరించారు. రెండురోజులముందునుంచే సుమారు 20 వాహనాలు, అన్ని వాతావరణా ల్లోను నడిచే వాహనాలు, డర్ట్ బైకులు రాత్రి 8.15 గంటల ప్రాంతంలో అక్కడకు చేరుకున్నాయని, ఈ సరస్సుకు ఉత్తరం వైపున సైడ్‌షో ప్రారంభించారని, జూన్‌టీంత్ వేడుకలుగా చెప్పుకునే ఈ వేడుకలకు సుమారు ఐదువేలమందికిపైగా హాజరయ్యారు. వీధుల్లో రెచ్చిపోయి వాకోవర్లు చేయడంఈ వేడుకల్లో కీలకంగా ఉంటుంది. వందలాదిమందిప్రేక్షకులు కూడా ఉత్సాహంగా ఈ వేడుకలు చూసేందుకు వస్తారు. అన్ని



డైరెక్షన్లలోను కార్లను బ్రేక్‌చేసి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కూడా కలిగి స్తుంటారు. ఓక్లాండ్ పోలీస్ చీఫ్ ఫ్లాయిడ్ మిచెల్ మాట్లాడుతూ సైడ్‌షో వాహనం పక్కనుంచే ఒక వ్యక్తి వెళ్లాడని, వెనువెంటనే అనేకమంది అక్కడకు చేరుకుని ఆతనిపై దాడిచేసారని, ఈ దాడుల్లో పరస్పరం బాధితులకు తీవ్ర గాయాల యినట్లు తెలిపారు. అందరినీ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈగుంపులో కొందరు పోలీస్ అధికారులపైనా దాడులకు దిగారు. ఒక అధికారిపై దాడిచేస్తున్నందుకు ఒక మహిళను కస్టడీలోకి తీసుకున్నామని, తుపాకీ గాయాలు తగిలిన మరొక బాధితుడికి పోలీస్ అధికారి ఫస్ట్ ఎయిడ చేస్తుండగా దాడులుచేసారన్నారు. ఇపుడు డిటెక్టివ్‌లు సోషల్‌మీడియాలో తనిఖీద్వారా షూటర్ల గుర్తింపును రాబడుతున్నట్లు మిచేల్ తెలిపారు. తుపాకీ కాల్పుల్లో ఒక యువకుడికి తీవ్ర గాయాలయ్యాయని, వీరంతా సుమారు 20 నుంచి 30 ఏళ్లలోపు వారేనన్నారు. కొందరికి వేళ్లు తెగిపడి తీవ్రగాయాలయ్యాయని, మరికొందరికి స్వల్పస్థాయిలో బుల్లెట్ గాయాలయ్యాయన్నారు. 1865లో బానిసలుగా ఉన్న టెక్సాస్‌లోని గాల్వెస్టాన్‌ప్రాంతంలో వీరికి విముక్తిని ప్రసాదించడంతో స్వేఛ్ఛ లభించిందన్నారు. ఆనాటి అధ్యక్షుడు అబ్రహాం లింకన్ బానిసత్వానికి విముక్తిని ప్రకటించడంతో టెక్సాసల్‌లోని గాల్వెస్టన్‌నుంచి ముందుగా విడుదలయ్యారు. అందువల్లనే 19వ తేదీని ప్రతి ఏటా జూన్‌టీంత్‌గా పేర్కొంటూ వేడుకలు చేసకుంటారు. ఆరోజును అమెరికాలో 202నుంచి ఫెడరల్ హాలిడేగా ప్రకటించారు. అందరూ ఆరోజుపనులు మానేస్తారు. విద్యార్థులు స్కూళ్లు, కాలేజిలకు వెళ్లరు. వీధుల్లో వేడుకలు జరుపకుంటారు. కచేరిలు, ఇతర నృత్య ప్రదర్శనలు, కార్లరేసింగ్‌లు, బైక్‌రేసింగ్‌లు వంటి వాటితో ఉత్సాహంగా గడుపుతారు. 2021లో ఇదే తరహా వేడుకలో లేక్ మెర్రిట్‌ప్రాంతంలోనే జరిగింది. ఆనాటి వేడుకల్లో కూడా ఇలాగే కాల్పులు జరిపారు. 22 ఏళ్ల శాన్‌ఫ్రాన్సిస్కో వ్యక్తి చనిపోయాడు.

# మధుమేహం,బరువుతగ్గేందుకు నకిలీమందుల జోరు

## ప్రపంచ దేశాలను హెచ్చరించిన డబ్ల్యుహెచ్ఒ

**న్యూఢిల్లీ,జూన్ 21:** ప్రపంచ వ్యాప్తంగా మధుమేహం నివారణ, బరువు తగ్గేందుకు వాడుకలోకి వస్తున్న మందులపై జాగ్రత్తలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ హెచ్చరికలు జారీ చేసింది. ఇలాంటి నకిలీ, బోగస్ మందులవల్ల ప్రాణహానికూడా ఉంటుందని అప్రమత్తం చేసింది. 2022 నుంచి కూడా అనేక రకాలుగా నకిలీ మందులు వస్తున్నాయని నోవో నార్డిస్కో వెగావీ,ఒజెంపిక్ వంటివి అన్ని భౌగోళిక ప్రాంతాలకు సైతం విస్తరించాయని, వీటిపట్ల అప్రవత్తంగా ఉండాలని సూచించింది. టైప్‌టు డయాబెటిస్ కోసం ఎక్కువగా స్కిన్నీ జాబ్, ఒజెంపిక్ వంటివి వినియోగిస్తున్నారన్నారు. అనేక దేశాల్లో ఇలాంటి నకిలీ మందులు వినియోగంలో ఉన్నాయని డబ్ల్యు హెచ్ఒ హెచ్చరించింది. వీటి వినియోగంతో ప్రాణహాని తప్పదన్నారు. ఔషధ తయారీ సంస్థ ఎలి లిల్లీ అండ్‌కో కూడా ఈ మందుఎల వినియోగంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సోషల్‌మీడియా పోస్టులద్వారాను, ఆన్‌లైన్ విక్రయాలద్వారా ఈ నకిలీ మందులు విరివిగా వినియోగంలోకి వచ్చాయన్నారు. టీఇర్జెపాటైడ్, మౌన్‌జారో, జప్‌బౌండ్ వంటివి విరివిగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఆఫ్‌లేబుల్ చికిత్సలు, వైద్యవిధానాలు ఆరోగ్యానికి హేతుబద్ధం కాదని ఎలీ లిల్లీ హెచ్చరించింది. ఈ మందులు తీవ్రస్థాయి వ్యాధులకు వాడేవి అయినా కాస్మెటిక్ పద్ధతిలో బరువు తగ్గేందుకు ఆమోదించలేదన్నారు. వీటికి అవసరమైన మందులు కేవలం తమ కంపెనీ మాత్రమే తయారుచేస్తోందన్నారు. అంతేకాకుండా తాముఎప్పుడూ కూడా టిరజ్జెపటైడ్ ఔషధాన్ని ఫార్మసీలు, వెల్‌నెస్ సెంటర్లు, ఆన్‌లైన్ రిటైలర్లకు పంపిణీచేయలేదని ఇండియానాపోలిస్ కేంద్రంగా ఉన్న కంపెనీ వెల్లడించింది. ఇలాంటి మందుల వినియోగం ఎప్పటికీ అనర్థమేనని స్పష్టంచేసింది. డబ్ల్యుహెచ్ఒ అసిస్టంట్ డైరెక్టర్‌జనరల్ మాట్లాడుతూ హెల్త్‌కేర్ వృత్తినిపుణులు,సంబంధిత క్రమబద్ధీకరణ అధి కార యంత్రాంగం,ఇలాంటి నాసిరకం, కల్తీమం దుల బ్యాచ్‌లపైజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మహేశ్‌రౌత్‌కు రెండు వారాల తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జూన్ 21:** ఎల్గార్ పరిషద్-మావోయిస్టు సంబంధాల కేసులో నిందితుడైన మానవ హక్కుల కార్యకర్త మహేశ్‌రౌత్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం రెండు వారాల తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. మహేశ్‌రౌత్



తన బామ్మ అంత్యక్రియల తర్వాత జరిగే కార్యక్రమాలకు హాజరయ్యేందుకు గాను సుప్రీంకోర్టు ఈ వెసులుబాటు కల్పించింది. న్యాయమూర్తులు విక్రమ్‌నాథ్, ఎస్‌విఎస్ భట్టిలతో కూడిన వెకేషన్ బెంచ్.. నిందితుడు రౌత్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేస్తూ ఈ నెల 26 నుంచి ఈ తాత్కాలిక బెయిల్ అమలులోకి వస్తుందని, వచ్చే నెల 10న కోర్టు ఎదుట లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో నిందితుడైన మహేశ్‌రౌత్ తన బామ్మ కర్మకాండ కార్యక్రమాలు ఈ నెల 29-30, జూలై 5-6 తేదీల్లో జరగనున్నాయని, ఆ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు తాత్కాలిక బెయిల్ కోరుతూ దాఖలు చేసుకున్న దరఖాస్తును పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు బెంచ్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిందితుడు మహేశ్‌రౌత్ ఈ నెల 26న జైలు నుంచి విడుదల కావాలని, అలాగే రెండు వారాల వ్యవధి పూర్తి కాగానే వచ్చే నెల 10న కోర్టులో లొంగిపోవాలని పేర్కొన్నారు.

# మరో సమరానికి సిఇసి కసరత్తు

## జమ్మూకాశ్మీర్ సహా 3 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు



**న్యూఢిల్లీ, జూన్ 21:** జమ్మూకశ్మీర్‌తో పాటు హర్యానా, ఝార్ఖండ్, మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు మొదలుపెట్టింది. ఆగస్టు 20 నాటికి ఓటర్ల సవరణ ప్రక్రియ పూర్తి చేసి తుది జాబితాను ప్రకటించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంత ప్రధాన ఎన్నికల అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు వీలుగా అవసరమైనచోట కొత్తగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ జూన్ 25 నుంచి ప్రారంభమవుతుందని ఇసి వెల్లడించింది. జులై 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించనున్నట్లు స్పష్టం చేసింది. జులై 25న ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటిస్తామని, ఆగస్టు 9 వరకు అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 20న తుది జాబితా విడుదల చేస్తామని పేర్కొంది. 2018లో జమ్మూకశ్మీర్ అసెంబ్లీ రద్దయిన తర్వాత నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆ తర్వాత అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలో జమ్మూకశ్మీర్ ఓటర్ల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ క్రమంలో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని ఇసి నిర్ణయించింది. అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులను ఆదేశించింది. మరోవైపు హర్యానా అసెంబ్లీ గడువు నవంబర్ 26, ఝార్ఖండ్ అసెంబ్లీ గడువు జనవరి 5, 2025తో ముగియనుంది. ఈ నేపథ్యంలో వీటన్నింటికీ ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. మరోవైపు ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల ఉన్నతాధికారులతో ఇసిఐ వారం రోజుల్లో సమావేశం కానుంది.



బంగ్లా ప్రధాని షేక్ హసీనా శుక్రవారం ఢిల్లీ వచ్చిన దృశ్యం

# ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు

## ట్రయల్‌కోర్టు బెయిల్‌పై స్టే ఇచ్చిన హైకోర్టు సింగిల్ బెంచ్

**న్యూఢిల్లీ, జూన్ 21:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురయింది. ఈకేసులో ఆయనకు సాధారణ బెయిల్ మంజూరుచేస్తూ ట్రయల్‌కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఢిల్లీ హైకోర్టు నిలిపివేసింది. తమ నిర్ణయాన్ని ఈనెల 25వ తేదీ వెల్లడిస్తామని హైకోర్టు సింగిల్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ సుధీర్‌కుమార్‌జైన్ ప్రకటించారు. అప్పటివరకూ దిగువకోర్టు బెయిల్‌పై స్టే ఉత్తర్వులిస్తున్నట్లు సింగిల్‌జడ్జి హైకోర్టు బెంచ్ ఉత్తర్వులు జారీచేసింది. మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌కు ముందురోజు సాయంత్రమే రెగ్యులర్ బెయిల్ లభించింది. లక్ష వ్యక్తిగత బాండు సమర్పించిన తర్వాత ఆయన్ను విడుదలచేయవచ్చని న్యాయమూర్తి ఆదేశించారు. విచారణకు ఆటంకం కలిగించకూడదని సాక్షుల్ని ప్రభావితం చేయకూడదని కేజ్రీవాల్‌పై ఆంక్షలు విధించారు. ఎప్పుడు అవసరం అయినా కోర్టుకు హాజరయి విచారణకు సహకరించాలని ఆదేశించారు. ఈ తీర్పుపై హైకోర్టులో అప్పీలు చేయడానికి వీలుగా 48 గంటలపాటు పక్కనపెట్టాలని ఈడీచేసిన వినతిని ట్రయల్‌కోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో శుక్రవారం ఆయన జైలునుంచి విడుదలకావాల్సి ఉండగా ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. ట్రయల్‌కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. బెయిల్‌ను వ్యతిరేకించేందుకు మాకు సరైనఅవకాశం రాలేదని, వెకేషన్‌కోర్టు మా వాదనలు వినిపించేందుకు సరైన సమయం ఇవ్వలేదని ఈడీ తరపున అసిస్టెంట్ జనరల్ ఎస్వీరాజు తన వాదనలు వినిపించారు.ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై స్టే విధించి తమ పిటిషన్‌పై అత్యవసర విచారణచేపట్టాలని అభ్యర్థించారు. దీనిపై శుక్రవారమే విచారిస్తామని, అప్పటివరకూ ట్రయల్ కోర్టు బెయిల్ ఉత్తర్వులను అమలు చేయవద్దని ఆదేశాలు జారీచేసింది. దీనితో కేజ్రీవాల్‌ప్రస్తుతానికి జైలునుంచి విడుదలయ్యే అవకాశం లేకుండాపోయింది. ఎఎస్‌జి రాజు తన వాదనలు వినిపిస్తూ ఈడీ ఇప్పటికే ఆప్ లిక్కర్ కుంభకోణంలో వచ్చిన ముడుపులను గోవా అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించిందని, 45 కోట్లువాడినట్లు ఆధారాలు కూడా చూపించామని తెలిపారు. అయితే దిగువకోర్టు వీటిని కొట్టివేసిం



దని,100 కోట్లు కిక్‌బ్యాక్స్ డిమాండ్‌పైనా కూడా పిటిషన్ కొట్టివేసిందని చెప్పారు. రాజ్యాంగ పదవిలో ఉంటే బెయిల్‌కు అర్హత ఉన్నట్లేనా దీన్ని బట్టిప్రనతి మంత్రి కూడా బెయిల్ ఇచ్చే పరిస్థితి వస్తుందని, ఇకపై ఇలాంటి పరిస్థితి రాకుండా ఇలాంటి ఉత్తర్వులు రాకుండా కట్టడి చేయాల్సిన అవసరం ఉందని రాజు తెలిపారు. కేజ్రీవాల్ తరపున న్యాయవాది అభిషేక్‌మను సింఘ్వి మాట్లాడుతూ ఒక్కపైసాను కూడా గుర్తించి నట్లు ఆధారాలు చూపించలేక పోయారన్నారు. ఈడీ వైఖరి పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, నిందితుడిని ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలులేకుండా నిరంతరం జైలులో ఉంచకూడదని వాదించారు. వండర్‌లాండ్‌లో గ్రహాంతర వాసులున్నట్లుగా ఈడీ తన సొంత వక్రబుద్ధితో వెళుతోందన్నారు. ఈడీ తన వాదనలోని ప్రతి అంశాన్ని కూడా పక్షపాతంతోనే చూస్తోందని ఆవైఖరే దిక్కుమాలినదని వాదించారు. ఢిల్లీ సీఎం తరపున వాదించిన సీనియర్ న్యాయవాది విక్రమ్‌చౌదరి మాట్లాడుతూ ఈడీ వైఖరి అత్యంత తీవ్రంగా ఉన్నదని, ఈడీ ప్రస్తావించిన అన్ని అంశాలను పరిగణనలోనికి తీసుకున్న తర్వాతనే ట్రయల్‌కోర్టు బెయిల్ మంజూరు చేసిందని గుర్తుచేసారు.

**వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌కాకుండానే అప్పీలుకు ఎలా వెళ్తారు?:** కాగా ఢిల్లీ ట్రయల్‌కోర్టు ఇచ్చినబెయిల్ ఉత్తర్వులు ఇంకా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌కాకుండానే ఈడీ అధికారులు ఎలా సవాల్ చేస్తారని ప్రశ్నించారు.ట్రయల్‌కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ కాకుండానే అప్పీలుచేసారని ఇది ఎలా సాధ్యమని, పూర్తి నియంతృత్వంతో హద్దులు దాటి వ్యవహరిస్తున్నారని కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ ఆరోపించారు. సీఎం స్థాయిలో ఉన్న కేజ్రీవాల్‌ను ఉగ్రవాదిలాచూస్తున్నారని, హైకోర్టు న్యాయం చేస్తుందనే ఆశిస్తున్నట్లు తెలిపారు.

# యుఎస్‌లో గ్రాడ్యుయేట్ అయితే నేరుగా గ్రీన్‌కార్డు

## మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రతిపాదన


**మియామీ, జూన్ 21:** అమెరికా కళాశాలల నుంచి గ్రాడ్యుయేట్ అయిన విదేశీ విద్యార్థులకు నేరుగా గ్రీన్‌కార్డు ఇవ్వాలని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించారు. కంపెనీలు విదేశాల నుంచి ప్రతిభావంతులను నియమించుకోవడంపై మీ ప్రణాళికలేమిటని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా సమాధానమిచ్చారు. ఎన్నికల ప్రచారంలో వలస విధానంపై తరచూ విరుచుకుపడే ఆయన నోటి నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. 'కళాశాలల నుంచి గ్రాడ్యుయేట్ కాగానే ఈ దేశంలో ఉండేందుకు వీలుగా డిప్లొమా తోపాటే నేరుగా గ్రీన్‌కార్డు ఇవ్వాలని అనుకుంటున్నారు. అది రెండేళ్లు.. నాలుగేళ్లు.. ఇలా విద్యాభ్యాసం వ్యవధితో సంబంధం లేదు. జూనియర్ కాలేజీలకు కూడా దీన్ని వర్తింపజేయాలని భావిస్తున్నాను' అని ట్రంప్ అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తొలిరోజే దీనిపై దృష్టి సారిస్తానని వెల్లడించారు. కరోనా వైరస్ కారణంగానే గతంలో దీన్ని అమలు చేయలేకపోయానని సమర్థించుకున్నారు. వీసా సమస్యల కారణంగా భారత్, చైనా వంటి దేశాల నుంచి వస్తున్న చాలామంది అమెరికాలో ఉండలేకపోతున్నారని తెలిపారు. వారంతా సొంతదేశాలకు వెళ్లి వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారని పేర్కొన్నారు. రెండోసారి అధ్యక్ష పీఠం కోసం బరిలోకి దిగనున్న ట్రంప్ సాధారణంగా ప్రచార కార్యక్రమాల్లో విదేశీ వలస విధానంపై తీవ్రస్థాయిలో



విమర్శలు గుప్పిస్తుంటారు. కానీ, అందుకు భిన్నంగా ఈసారి ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. అక్రమవలస దారులు దేశంలో నిరుద్యోగం, హింస, నేరాలు, వనరుల దోపిడీకి కారణమవుతున్నారని పలు సందర్భాల్లో తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను అధికారంలోకి వస్తే వారందరినీ తిప్పి పంపిస్తానని హామీ ఇచ్చారు. అక్రమంగా వలస వచ్చేవారిపైనే తమ దృష్టి ఉంటుందని ట్రంప్ ప్రచార బృందం పలుమార్లు వివరణ ఇచ్చింది. కానీ, ఆయన అధికారంలో ఉన్నప్పుడు చట్టబద్ధ వలసదారులపైనా ఆంక్షలు విధించారు. కుటుంబ ఆధారిత వీసాలు, వీసా లాటరీ విధానంలో మార్పులు చేశారు. 2017లో అధికారం చేపట్టిన వెంటనే 'బై అమెరికన్, హైర్ అమెరికన్' పేరిట ఉత్తర్వులు జారీ చేశారు. అత్యంత నైపుణ్యం గల వారికి మాత్రమే బిజినెస్ వీసాలు జారీ చేసేలా సంస్కరణలు చేపట్టాలని అప్పటి కేబినెట్‌కు సూచించారు. తద్వారా అమెరికన్ల ఉపాధి అవకాశాలను రక్షించాలని పేర్కొన్నారు.

# రెండుమూడునెలల్లోనే మణిపూర్ సమస్యకు పరిష్కారం: సిఎం బీరేన్‌సింగ్

**ఇంపాల్, జూన్ 21:** మణిపూర్‌లో పూర్తిస్థాయిలో శాంతి నెలకొంటుందని, వచ్చే రెండు మూడు నెలల్లో సాధారణ పరిస్థితులు నెలకొం టాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నాంగ్తోంబాం బీరేన్‌సింగ్ పేర్కొన్నారు. 14నెలలుగా కొనసాగుతున్న హింసకు తెరపడుతుందని, కొత్తగా ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం కేంద్రంలో మణిపూర్‌పై ప్రత్యేక శ్రద్ధచూపిస్తోందని అన్నారు. మణిపూర్ ఇప్పటికే సాధారణ స్థాయికి చేరిందని, వ్యాపారాలు, వాణిజ్యసంస్థలు తెరుచుకుంటు న్నాయని చెప్పారు. హింస అనేది ఈరోజుల్లో అన్నిచోట్లా ఉందని, మణిపూర్‌లో కొంతమేర తగ్గిందని, 14నెలలపాటు రాష్ట్రం ఈ సంక్షోభంలో కొట్టుమిట్టాడిందని, అసలైన హింస కేవలం ఏడు నెలల్లోనే విజృంభించిందని అన్నారు. ఏడునెలలపాటు జరిపిన కృషివల్ల నేడు స్కూళ్లు, వాణిజ్యసంస్థలు తెరుచు కుంటున్నాయని సింగ్ అన్నారు. అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఇంపాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సెక్యూరిటీ సిబ్బంది కొరత కారణంగా ఇప్పటికీ కొన్ని పాకెట్లలో హింస



కొనసాగుతున్నదన్నారు. వారిలో కొందరిని ఎన్నికల విధులకు పంపించామని వారంతా మళ్లీ తిరిగి విధుల్లోకి వస్తే కీలకప్రాంతాల్లో హింస తగ్గుతుందని అన్నారు. రెండుమూడునెలల్లోనే ఈసమస్యకు పరిష్కారం లభిస్తుందని మణిపూర్ సీఎం పేర్కొన్నారు. నరేంద్రమోడీ 3.0 ప్రభుత్వం ఈసమస్యకు అత్యంత ప్రాధాన్యత నిచ్చిందని అన్నారు.ఇప్పటికే హైసెక్యూరిటీ సమావేశం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అధ్యక్షతన జరిగిందన్నారు. మైన్మార్‌నుంచి శరణార్థుల రాక, డ్రగ్స్ అరాచకం బయటిప్రాంతాలనుంచి వచ్చినవారే మణిపూర్‌లో అశాంతికి కారణమని తమ ప్రభుత్వం వీటన్నింటినీ కట్టడిచేస్తోందన్నారు. ఇప్పటివరకూ ఈ జాతుల వైరం వల్ల 225 మంది చనిపోయారని, 62 వేలమంది నిరాశ్రయులయినట్లు తెలిపారు. మైయిటీ, కుకీజో తెగలమధ్య గత ఏడాది మే 3వ తేదీ నుంచి ఈ హింస ప్రారంభం అయిందని, మధ్య ఇంపాల్‌లోయనుంచి పరిసరాల్లోని కొండప్రాంతాలకు ఎగబాకిందని, అస్సాం సరిహద్దుల్లోని జిరిబాం జిల్లాలో కూడా ఈ ఘటనలు చోటు చేసుకున్నట్లుమణిపూర్‌సీఎం అన్నారు. ప్రస్తుతం సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని పూర్తిస్థాయిలో శాంతియువత వాతావరణం నెలకొనేందుకు మరికొంత సమయం పడుతుందన్నారు.

# స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం

**శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు,అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు. ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది. ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం



బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది. ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు. దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు.

# దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చిన ప్రముఖులు

**ఇంద్రకీలాద్రి, జూన్ 21, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మను శుక్రవారం నాడు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర డిజిపి, పలువురు విఐపిలు దర్శించుకున్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దంపతులు, కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర నూతన డిజిపి సిహెచ్ ద్వారకా తిరుమలరావు, ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, సుందరరావు విజయ్‌కుమార్, గౌతు శిరీష, భూమా అఖిలప్రియ, బొజ్జల శ్రీధర్, దగ్గుబాటి వెంకటేష్ ప్రసాద్, బోలిశెట్టి శ్రీనివాస్, ఆదిరెడ్డి వాసు, చైతన్యరెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డి, అరవ శ్రీధర్, వి వెంకటేశ్వరరావు, వంశీకృష్ణ, అశోక్‌రెడ్డి, గుండు శంకర్, మరియుపలువురు ప్రముఖులు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఇఓ కెఎస్ రామారావు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- నిత్యాన్నదానానికి విరాళాలు: దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విజయవాడ వాసి పులవర్తి వేంకట పద్మావతి రు.1,11,116ల విరాళాన్ని శుక్రవారం అందించారు. అలాగే రంగారెడ్డి లోని మన్సూరాబాద్‌కు చెందిన యర్రాజు ఉమారాణి రు.1లక్ష విరాళాన్ని నిత్యాన్నదానానికి, రు.1లక్ష విరాళాన్ని ఆలయ గోసంరక్షణ పథకానికి విరాళంగా అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- దుర్గమ్మకు నృత్యారాధన: దుర్గమ్మ ఆలయంలో ప్రతి నిత్యం జరిగే ధర్మపథంలో భాగంగా శుక్ర శ్రీ అమ్మవారి కొండపైన కళావేదిక వద్ద మలేషియాకు చెందిన నందిగేశ్వర్ డ్యాన్స్ అకాడమి నాట్యాచార్యులు డా చంద్రమోహన్ రామస్వామి నేతృత్వంలో శిష్యబృందం నృత్య నీరాజనాలను సమర్పించారు. ప్రస్తుతం మలేషియలో వుంటున్న తాన్వి గరిమెళ్ళ తండ్రి రాకేష్ గరిమెళ్ళ వారి నేతృత్వంలో డా చంద్రమోహన్ రామస్వామి ఆయన శిష్యబృందం సమర్పించిన నృత్యం భక్తులను అలరించింది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు డా చంద్రమోహన్ రామస్వామివారిని అభినందించి సత్కరించి దుర్గమ్మ ప్రసాదం, చిత్రపటం అందజేశారు. - నేడు గిరి ప్రదక్షిణ: ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణను శనివారం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. జేష్టమాసం పౌర్ణమి శనివారం నాడు ఉదయం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామథేను అమ్మవారి ఆలయం వద్ద ఉదయం 5.55గంటటలకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ ప్రారంభించి కుమ్మరిపాలెం,



రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావుకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

నాలుగుస్తంబాల సెంటర్, సితార, కబేళా, పాలఫ్యాక్టరి, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రుబొమ్మ, బ్రాహ్మణ వీది, గుండా శ్రీ అమ్మవారి ఆలయానికి ఉదయం 9 గంటలకు చేరుకుంటుందన్నారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.

- భక్తులరద్దీ: దుర్గమ్మ దర్శనానికి శుక్రవారం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. వారికి సులభంగా దర్శనమయ్యేలా ఇఓ పలువురుసిబ్బందికి విధులుకేటాయించి పర్యవేక్షించారు. మజ్జిగ పంపిణీ తదితర ఏర్పాట్లుచేశారు. దుర్గమ్మ ఆలయంలో నిత్యం జరిగే సుప్రభాతం, శాంతికళ్యాణం, ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం తదితర సేవల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దుర్గమ్మను సేవించారు.

# భూసేకరణలో మాజీ మంత్రి రజని అవినీతి

## - పల్నాడు ఎస్పీకి రైతుల ఫిర్యాదు

**చిలకలూరిపేట, జూన్ 21, ప్రభాత వార్త:** పల్నాడుజిల్లా ఎస్పి మల్లికాగార్గ్‌ను శుక్రవారం పసుమర్రు గ్రామానికి చెందిన పలువురు రైతులు కలిసి తమకు మాజీమంత్రి రజిని అన్యాయం చేశారని ఫిర్యాదు చేశారు. అనంతరం ఎస్‌పి కార్యాలయం ముందు రైతులతో కలిసి కౌన్సిలర్ జాలాది సుబ్బారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పసుమర్రు గ్రామంలో జగనన్న కాలనీకోసం 200 ఎకరాలు భూసేకరణ చేయడం జరిగిందన్నారు. ఈ భూసేకరణలో మాజీమంత్రి విడదల రజిని మా వద్ద కొన్న ప్రతి ఎకరానికి రూ2.50లక్షల చొప్పున లంచం తీసుకున్నారని పిర్యాదులో పేర్కొన్నారు. మాజీమంత్రి రజిని ఆమె మరిది విడదల గోపి, ఆమె పిఎలు రామకృష్ణ, ఫణీలు లంచం డబ్బులు వసూలుచేశారని రైతులు ఆరోపించారు. మధ్యవర్తిగా పసుమర్రు గ్రామానికి చెందిన వైసిపి నేత గోరంట్ల ఉమామహేశ్వరరావువ ఉన్నాడని రైతులు తమ పిర్యాదులో పేర్కొన్నారు. పిర్యాదును తీసుకున్న జిల్లా ఎస్‌పి విచారణ జరిపి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం..

# కవిత రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న బిఆర్ ఎస్ ఎంఎల్‌సి కవిత జుడిషియల్ రిమాండును సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) మరోసారి పొడిగించింది. కవిత రిమాండు గడువు ముగియడంతో శుక్రవారం నాడు వర్చువల్ ద్వారా సిబిఐ అధికారులు కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ఈ కేసును విచారించిన సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి బవేజ కవిత రిమాండును జూలై నెల ఏడవ తేదీ వరకు పొడిగించారు. గత మార్చి నెల 15వ తేదీన కవితను ఈడీ అధికారులు హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో అరెస్టు చేయడం తెలిసిందే. అదే రోజు విమానంలో ఢిల్లీకి తరలించి మరుసటి రోజు కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించడం విదితమే. దీని తరువాత సిబిఐ కూడీ కవితను అరె స్టు చేసింది. కవితపై లిక్కర్ స్కాంతో పాటు మనీ లాండరింగ్ కేసు కూడా నమోదు చేశారు. ఈ కేసులో ఆమె మూడున్నర నెలలుగా తీహార్‌జైల్లో వుండగా ఇదే సమయంలో ఆమె బెయిల్ దరఖాస్తులు డిస్మిస్ అయ్యాయి.

# అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ.లక్ష విరాళం

## - సిఎం చంద్రబాబుకు చెక్కు అందజేసిన గుంటూరుకు చెందిన సుష్మ కుటుంబ సభ్యులు

**అమరావతి, జూన్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పునరుద్ధరించనున్న అన్న క్యాంటీన్ల నిర్వహణకు గుంటూరుకు చెందిన మర్రిపూడి సుష్మ అనే యువతి విరాళం అందించారు. సిఎం చంద్రబాబునాయుడును సచివాలయంలో శుక్రవారం కలిసి రూ.లక్ష చెక్కును అందించారు. గుంటూరు వికాస్‌నగర్‌కు చెందిన సుష్మ యుఎస్‌ఏలో ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు.



గత టిడిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను వైఎస్సార్సీ ప్రభుత్వం మూసివేసిందని, మళ్లీ టిడిపి కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తున్నందున ప్రభుత్వానికి తమవంతు సాయంగా విరాళం అందించామని సుష్మ కుటుంబ సభ్యులు తెలిపారు. సుష్మతోపాటు ఆమె తల్లిదండ్రులు రాధాకృష్ణ, మంజువాణిని సిఎం చంద్రబాబు అభినందించారు.

# రూ. 300 కోట్ల మైనింగ్ అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## సోదాల అనంతరం ఇడి వెల్లడి

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** పటాన్‌చెరు ఎంఎల్‌ఎ గూడెం మహిపాల్ రెడ్డి (బిఆర్ఎస్) అతని సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి ఇళ్లతో పాటు వారి బం ధువుల ఇళ్లపై రెండు రోజుల పాటు నిర్వహించిన సోదాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు శుక్రవారం నాడు అధికారిక ప్రకటన విడుదల చేశారు.

పటాన్‌చెరు ఎంఎల్‌ఎ మహిపాల్ రెడ్డితో పాటు అతని సోదరుడు మధుసూదన్ రెడ్డి మైనింగ్ పేరిట అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలు వుం డడం వల్లే దాడులు నిర్వహించినట్లు ఆ ప్రకటనలో అధికారులు తెలిపారు. గురువారం ఉదయం పటాన్‌చెరు పరిధిలో నివసించే ఎంఎల్‌ఎ మహిపాల్ రెడ్డి ఆయన సో దరుడు మధుసూదన్ రెడ్డి సమీప గ్రామాల్లో వుండే వారి బంధువుల ఇళ్లలో ఈడీ అధికారులు సోదాలు చేప ట్టడం తెలిసిందే.

ఈ సోదాలు రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగడం విదితమే. 40 మందికి పైగా అధికారులు పలు బృందాలుగా విడిపోయి ఈ సోదాలు నిర్వహించగా ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పత్రాలతో పాటు కొంత నగదును, వస్తువులను జప్తు చేశారు. మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇటీవలే అక్రమ మైనింగ్ కేసులో అరెస్టయి 21 రోజుల పాటు జైల్లో వుండి బెయిలు పై విడుదలయ్యారు. ఈ ఘటన జరిగిన వారం రోజులలోపే ఈడీ అధికారులు సోదాలు జరపడం మరింత సంచలనం రేపింది. కాగా ఈ సోదాలపై ఈడీ అధికారులు ఒక ప్రకటన విడుదల చేస్తూ మనీలాండరింగ్, హవాలా నేపథ్యంలో సోదాలు జరిగాయని తెలిపారు. సంతోష్ శ్యాండ్, సంతోష్ గ్రానైట్ కంపెనీల ద్వారా మహిపాల్ రెడ్డి అతని సోదరుడు మదుసూదన్ రెడ్డి అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఈడీ అధికారులు వెల్లడించారు. మహిపాల్ రెడ్డి, మదుసూదన్ రెడ్డి లు 300 కోట్ల రూపాయల అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని వారు తెలిపారు. దీనివల్ల ప్రభుత్వానికి 39 కోట్ల రూపాయల నష్టం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా 19 లక్షల రూపాయల నగదును జప్తు చేశామని వారు తెలిపారు. బినామీ లావాదేవీలు జరిగినట్లు తేలిందని, పలు బ్యాంకు ఖాతాలను ఇంకా తెరవాల్సి వుందని, దీనిపై విచారణ జరుగు తోందని వారు పేర్కొన్నారు.

# కరెంటు షాక్‌తో ఇంటర్ విద్యార్థి మృతి

**హైదరాబాద్ (హయత్‌నగర్), జూన్ 21, ప్రభాత వార్త:** కరెంటుషాక్‌తో ఇంటర్మీడియెట్ విద్యార్థి మృతి చెందిన సం ఘటన హయత్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. తెనాలికి చెందిన విజయ్ కుమార్ కుటుంబంతో కలిసి సికిందరాబాద్ వెస్ట్ మారేడుపల్లిలో నివా సముంటున్నాడు. అతని కుమారుడు గిరీష్ కుమార్(16)ను ఇటీవలే కోహె డలోని నారాయణ కళాశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్స రంలో చేర్పిం చారు. హాస్టల్ ఉండడం ఇష్టంలేని గిరీష్‌కుమాం ప్రయత్నించాడు.

# గోవిందుని 'లడ్డు'నాణ్యత మెరుగయ్యేనా?

## - జీడిపప్పు, ఎండుద్రాక్ష దిట్టం సరిచేస్తారా?



**పి.పద్మనాభమ్ /తిరుమల:** ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూ ప్రసాదం నాణ్యతపై కొంతకాలంగా భక్తుల నుండి వినిపిస్తున్న విమర్శలకు చెక్‌ఫెడతారా!?భక్తులు ఆశించిన విధంగా లడ్డూప్రసాదం తయారవుతుందా?అనే ప్రశ్నలకు టిటిడి వర్గాల నుండి ఔననే సమాధానం వినిపిస్తోంది. లడ్డూప్రసాదంలో జీడిపప్పు, ఎండుద్రాక్ష శాతం తగ్గిపోయిందని, చక్కెర ఎక్కువైందని నాణ్యత లేకపోతోందని అనేక సందర్భాల్లో పలువురు భక్తులు 'డయల్ యువర్ ఇఒ"లో ప్రస్తావించారు. దీనిపై అప్పటి టిటిడి అధికారులు తగిన సమాధానం చెప్పి లడ్డూ ప్రసాదం తయారీలో నాణ్యతలో రాజీఉండదని వివరించారు. అయినా గత కొన్ని నెలలనుండి లడ్డూల నాణ్యత, దిట్టంలో భాగంగా వినియోగించాల్సిన ముడిపదార్థాలు నెయ్యి, జీడిపప్పు, ఎండుద్రాక్ష,యాలకులు తగ్గిపోయి చక్కెరశాతం ఎక్కువైందనేది భక్తుల నుండి వినిపిస్తున్న విమర్శలు. దీనిపై ఇప్పటివరకు టిటిడి అధికారులు సమస్యను చక్కబెట్టలేదనేది వినిపిస్తూనే ఉన్నాయి.ప్రస్తుతం టిటిడి ఇఒగా జె.శ్యామలరావు బాధ్యతలు చేపట్టిన తరువాత తిరుమలలో భక్తుల సౌకర్యాలపై, సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. కొండకు వచ్చిన ప్రతి భక్తుడు స్వామివారిని దర్శించుకుని సంతోషంగా తిరిగివెళ్ళాలనేది ఆయన అభిప్రాయం. ఇదే విషయంలో అధికారులతో కలసి అన్ని చోట్లా తనిఖీలు, పరిశీలనలు చేస్తున్నారు. తిరుమలలో ప్రతి అణువణువూ ఏం జరుగుతోంది, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై స్వయంగా పర్యవేక్షణ చేస్తున్నారు. వెంకన్నకు నిర్వహించే కైంకర్యాలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా నైవేద్యం తయారీ, సమర్పణపై ఆరా తీశారు. అందులో భాగంగా దేవుని దర్శనం తరువాత లడ్డూప్రసాదాలపై భక్తులు చూపుతున్న విశ్వాసం ఎక్కువే. దీంతో లడ్డూల నాణ్యతపై నూతన ఇఒ శ్యామలరావు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శ్రీవారి ప్రియభక్తుడైన ముఖ్యమంత్రి నారాచంద్రబాబనాయుడు ఆశయాలకనుగుణంగా, భక్తుల నుండి వినిపిస్తున్న విమర్శలకు చెక్‌పెట్టి లడ్డూల నాణ్యతను పెంచేలా చూడనున్నారు. ఇందుకు వినియోగించే ముడిపదార్థాలు నంబర్‌వన్ క్వాలిటీవి ఉండేవి సరఫరా చేసుకోవాలని భావిస్తున్నారు. లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్పత్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు,కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తున్నారు. అయితే ఈ నాణ్యతను మరింత పెంచాలనేది భక్తుల నుండి సూచనలు వెల్లువెత్తుతున్నాయి.

**-లడ్డూలకు డిమాండ్ ఉన్నా...నాణ్యత ఏదీ!?:** దేశవిదేశాల నుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతోంది. లడ్డూప్రసాదం అందుకునేందుకు ప్రతి భక్తుడు ఉవ్విళ్ళూరుతుంటారు. అవసరమైన లడ్డూప్రసాదాలు తయారుచేయడంపై తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు దృష్టి పెట్టారు. ఇందుకు కీలకమైన బూందీ తయారీపోటులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉంది. ప్రతిరోజూ 3-3.50లక్షల వరకు 50రూపాయలు లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. ప్రతిరోజూ సరాసరి 4.50లక్షల నుండి 5లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. తిరుమలలో భక్తుల రద్దీ లక్షమంది పైగాచేరిన రోజుల్లో సరాసరి 80వేలమందికి పైగా 90వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించిన రోజుల్లో ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తున్నారు. ప్రస్తుతం టిటిడి అమలుచేస్తున్న విధానంలో శ్రీవారి దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజుకు సరాసరి 80వేల వరకు లడ్డూలు సరిపోతున్నాయి. ఇక మిగిలిన 2.70లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది. ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ప్రతినెలా కోటిపైగా లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు)తోబాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 3వేల వరకు ,వడలు 2వేలవరకు తయారుచేస్తున్నారు.

# మానవ జీవితానికి దిక్సూచి:ఆచరణకు మార్గదర్శకం దివ్యఖుర్ఆన్ :ముఫ్తినయిం సాహెబ్

**శ్రీకాళహస్తి,జూన్ 21 ప్రభాతవార్త** మానవుని సన్మార్గంలో నడిపే దిక్సూచి దివ్యఖుర్ ఆన్ అని దానిని ఆచరించటానికి ఓ చిహ్నం,మార్గదర్శకం మహమ్మద్ ప్రవక్త జీవితం అని చిత్తూరుజిల్లా ముఫ్తి నయిం సాహెబ్ అన్నారు. శుక్రవారం ఇక్కడి జామియామస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు ఇస్లాం మతం,నమాజు గురించి దిశ దెశ నిర్దేశం చేసారు. మనిషి ఎంత సంపాదించిన సంసారాల్లో సుఖం ఉండటం లేదు. నిత్యం సమస్యలతో సతమతమౌతున్నారు. కారణం మనం 'దేవుని కరుణను'కోల్పోతున్నామనే దిశగా యోచించటం లేదన్నారు. నిత్యం రోగపీడితులుగా మారి డాక్టర్ల చుట్టు చక్కర్లు కొడతాము కానీ ఏదైనా అల్లాహ్ నిర్ణయమే కాబట్టి ఆతని వద్ద మోకరిల్లి శరణువేడుదామనే దిశగా యోచించటం లేదని ముఫ్తి నయిం అన్నారు.

దివ్యఖుర్ సన్మార్గం నేర్పుతుంది:నమాజు క్రమశిక్షణను సూచిస్తుంది: దివ్యఖుర్ ఆన్‌ను అల్లాహ్ మనిషి సృష్టిలోని సకల సదుపాయాలను అనుభవిస్తూ తనను స్మరించుటకు



ముఫ్తి నయిం సాహెబ్

ఆదేశించాడన్నారు. అంతేకాక మనిషి సన్మార్గంలో నడిచేందుకు దివ్యఖుర్‌ఆన్‌ను ప్రసాదించిన అల్లాహ్ దానిని ఆచరించేందుకు మహమ్మద్ ప్రవక్తను పుట్టించారన్నారు. ఆయన జీవితాంతం అల్లాహ్ ఆదేశాలను ఆచరించుటకు దివ్యఖుర్ ఆన్‌ను ఆచరించుటకు ప్రయత్నించారన్నారు. మానవుని జీవన విధానాన్ని దివ్యఖుర్ ఆన్‌లో స్పష్టంగా పేర్కొన్నారన్నారు.

**ఏకాగ్రతతో కూడిన నమాజు ఎంతో అవసరం:** ఎవరైతే ఏకాగ్రతతో అల్లాహ్‌ను ప్రార్థిస్తూ తమ తప్పిదాలను క్షమించమని,తమ బాధలను రూపుమాపమని వేడుకుంటారో అలాంటి వారి ప్రార్థనలను తప్పక ఆమోదించి అల్లాహ్ వరాలిస్తారన్నారు. అయితే మనం నమాజులో నిలబడినపుడు మనస్సును ఏకాగ్రతకు అలవాటు చేయాలి. అలా కాకుండా నమాజులు నిలబడి పరి పరి విధాలా మనస్సును పరుగులు తీయించరాదు. నువ్వే శరణు, నిన్నే వేడుకుంటున్నా, నువ్వే మా బాధలను రూపుమాపాలని వేడుకున్న వారి ప్రార్థనలను అల్లాహ్ ఆమోదిస్తారని ముఫ్తి నయిం వివరించారు.మన ప్రవక్తలకే సాధక బాధకాలు తప్పలేదు. ఎందుకంటే వారు భావి తరాలకు మార్గదర్శకులు కాబట్టి వారు ఆచరించిన విధానాలను తెలియాలి కాబట్టి అల్లాహ్ వారికి పరీక్షించారన్నారు.

# అన్నారంలో సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నిపుణుల పరిశోధనలు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో రెండో అత్యంత కీలకమైన అన్నారం బ్యారేజికి బుంగలు పడి ప్రాజెక్టు అస్థిత్వంపై అనిశ్చితి నెలకొన్న తరుణం లో శుక్రవారం పుణేకు చెందిన సెంట్రల్ పవర్ రిసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్తలు ఇతర నిపుణులు ఆరుగురు ధనుంజయనాయుడు నేతృత్వంలో అక్కడ భూభౌతిక స్థితి, ప్రాజెక్టు వద్ద నీటి త్వర ణం గణన చేసే పరిశోధనలు మొదలు పెట్టారు. బ్యారేజిలోని 34,35 పియర్ ప్రవాహం దిగువవైపు పరీక్షలు చేయడం మొదలు పెట్టగా ఈ మొత్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ఆనకట్టల భద్రత సంస్థ ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు.

సిడబ్ల్యుపిఆర్ఎస్ బృందం పది రోజులపాటు పరిశోధనలు జరిపి అన్నారం భవిష్యత్‌పై కీలక సమాచారం అందించే అవకాశం ఉంది. నేషనల్ డ్యామ్‌స్టేఫీ అథారిటి నిపుణుల కమిటీ సూచించినట్లుగా గ్రౌండ్ పెనెట్రింగ్ రాడార్స్ జిపిఆర్ సాంకేతిక ఇతర పద్దతులను పాటిస్తూ పరీక్షలు చేస్తున్నారు.

కటాఫ్‌వాల్స్‌కి కటాఫ్ ర్యాఫ్ట్ పునాదుల్లో పగుళ్ల పూడివేయడానికి బుంగలు ఏర్పడిన ప్రాంతంతో ఎందుకు అలా ఏర్పడి నాయో గమనించి వాటిని పూడ్చడనికి అవసరమైన పద్ధతులు వీరు సూచించే అవకాశం ఉంది. బ్యారేజి గేట్లు మూసి వేశాక నీటి ఉధృతి పీడనం పెరిగి లీకేజిలు పునరావృతం కావడాన్ని ధనుంజయ్ బృందం అత్యంత ప్రాధన్యతతో అధ్యయనం చేసిందని ఆయన అన్నారు. బ్యారేజి 28,38 గేట్లముందు నీళ్ళు లీక్ ఉన్నాయి వాటిని తాత్కాలికంగా ఇసుక బస్తాలు, బౌల్డర్ రింగ్ బండ్‌లను నిర్మించారు. బ్యారేజి గేట్లు ముందు భాగం కాంక్రీట్ బ్లాక్‌లకు దిగువన నిర్మించిన ఇన్‌వర్టెడ్ ఫిల్టర్ సైతం కొట్టుకుఒకి పోయిన ప్రాంతాన్ని కూడా ధనుంజయ్ బృందం పరిశీ లించనున్నది. 3.4. బ్లాకులతో పాటు 44 వ గేట్‌వద్ద గతంలో ఏర్పడిన బుంగలు పాలీమర్‌ఆధారిత సీలంట్ రసాయన మిశ్రంతో నివారిం చగా వాటిని సెస్మిక్ వేవ్ మెథడ్ ద్వారా పరీక్షలు చేసున్నారు జియో రాడర్ యంత్రం, జియో టెక్నికల్ జియో ఫిజికల్ పరీక్షలు చేస్తారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వేధింపులు

## మాజీమంత్రి హరీశ్‌రావు

**పటాన్‌చెరు, జూన్ 21, ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలైన బీజేపి, కాంగ్రెస్‌లు బీఆర్ఎస్ నాయకులను బెదిరించి లొంగదిసుకునే ప్రయత్నం చేస్తున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరిష్‌రావు శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు గూడెం మదుసుధన్‌రెడ్డిలను కలిశారు. గురు వారం వారి ఇళ్లలో ఇడి సోదాలు చేసిన విషయం తెలిసిందే. ఈడీ అధికా రుల తనిఖీల వివరాలను గూడెం బ్రదర్స్‌ను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎమ్మెల్యే కుటింబీకులను కలిసి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లా డుతూ అధికారంలో ఉన్న కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఇడి, ఐటి దాడులతో వేదిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఇంట్లో ఎలాంటి అవినీతి ఆస్తులు దొరకలేదని, బీహార్, గుజరాత్‌లలో నీట్ ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని తెలిపారు. ప్రశ్నాపత్రాలు లీకవుతున్నా అక్కడ ఈడీ అధికారులు ఎందుకు దాడులు చేయటం లేదని ప్రశ్నించారు. మన రాష్ట్రం లో లక్షలాది కుటుంబాలు నీట్ పరీక్ష రాశారని, వారి భవిష్యత్తు అయోమయంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒత్తిడికి గురి చేస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇండ్ల చుట్టూ తిరుగుతూ అధికార పార్టీ బెదరింపు ధోరణికి పాల్పడుతున్నా రని అన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చాలా ధైర్యంగా ఉన్నరని, వారు ఏలాంటి తప్పులు చేయలేదని తెలిపారు. ఈడీకి ఎలాంటి అక్రమ ఆస్తులు దొరకలేదని అన్నారు. ఇంట్లో చిన్నపిల్లలు ఎడుస్తున్నా, కర్కశంగా ఎమ్మెల్యే ఇంట్లో ఈడీ దాడులు చేయడం దారుణమన్నారు. మాకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని, ధర్మం, గెలుస్తుందని ఆయన అన్నారు. మాజీ మంత్రితో పాటు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి,



మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సి భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, వంటేరు ప్రతాప్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డ నగేష్, కురుమ స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోచారం నివాసం వద్ద బాల్క సుమన్, అనుచరుల ఆందోళన

**హైదరాబాద్ (పంజాగుట్ట), ప్రభాతవార్త:** మంచి ర్యాల జిల్లా బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ శాసన సభ్యుడు బాల్క సుమన్ శుక్రవారం బంజారా హిల్స్ లో తన అనుచరులతో కలసి ఆందోళనకు దిగారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీని వాసరెడ్డి నివాసానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రావడంతో సమాచారం అందుకున్న బాల్కం సుమన్ బీఆర్ఎస్ శ్రేణులతో కలసి పోచారం ఇంటి పరిసరాలకు చేరుకుని ఆందోళనకు దిగారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. వెంటనే సంఘటనా స్థలానికి బంజారాహిల్స్ పోలీసులు చేరుకుని ఆందోళన కారులను చెదరగొట్టారు.

# ఎన్ని ఆలోచనలు ఉన్నా మౌనంగానే ఉంటా..

## ఆకలి ఉన్నవాళ్లకు అన్నం పెట్టండి.. సెంటిమెంట్‌తో రెచ్చగొట్టకండి

## ఐటిఐఆర్ వస్తే 15 లక్షల మందికి ఉపాధి దొరికేది: జగ్గారెడ్డి

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** 'నాలో ఎన్ని ఆలోచనలు ఉన్నా మౌనంగానే ఉంటాను, 14 నెలల క్రితం రాహుల్‌గాంధీ నాకు ఒకమాట చెప్పారు అందుకే రాజకీయ వ్యవహారాల్లో నేను ఒక పరిధిని పెటు ్టకొన్నాను' అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఐటిఐఆర్ హైదరాబాద్‌కు తెచ్చే వరకు కార్యాచరణ ప్రణాళిక ప్రకటి స్తానని బిజెపి ఎంపిలకు, మంత్రులకు ఆయన హెచ్చరిక చేశారు. బండి సంజయ్ హైదరాబాద్ గడ్డమీద అడుగుపెట్టి ఐటిఐఆర్ తెస్తా అంటే బాగుండేది భాగ్యలక్ష్మీ అమ్మవారిని బంగారు దేవాలయం చేస్తా అన్నాడు ఆకలితో ఉన్న వాళ్లకు అన్నం పెట్టు సెంటిమెంటుతో రెచ్చగొట్టకండి అని ఆయన అన్నారు.

ఐటిఐఆర్ కోసం యుపిఏ ప్రభుత్వం అన్ని పర్మిషన్లు ఇచ్చి మంజూరు చేస్తే ఎన్‌డిఏ ప్రభుత్వం దానిని రద్దుచేసిందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి ఆరోపించారు. తెలంగాణ నుంచి ఎన్నికైన కేంద్రం మంత్రి మండలిలో ప్రాతినిధ్యం వహించిన మంత్రులు ఐటిఐఆర్‌పై చర్చపెట్టలేదని ఆయన విమర్శిం చారు.

రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని గుడులు గోపురాలు తిరుగుతున్నారు తప్ప యువతకు ఏటా 15లక్షల ఉద్యోగాలు కల్పించే ఐటిఐఆర్ సాధించాలనే తపన వీరికి లేదని జగ్గారెడ్డి ఆవేదన చెందారు. హైదరాబాద్ భౌగోళికంగా అత్యంత సురక్షితమైనదని భావించి ఆనాటి యుపిఏ చైర్మన్ సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ ఐటిఐఆర్ మంజూరు చేశారని పదేళ్ళు గడిచినా కిషన్‌రెడ్డి దత్తాత్రేయలు ఆ ప్రతిపాదననే కిల్ చేశారని ఆగ్రహంవ్యక్తచేశారు. తెలంగాణలో కుల వృత్తులకు కూడా ఉపాధి దొరికేది ఈ జ్ఞానం ఎందుకు బిజెపి నేతలకు లేదో అని ఆయన అన్నారు. తెలంగాణలో నాలుగున్నర కోట్ల మంది కుల వృత్తులపై జీవనం సాగిస్తున్నారని ఆయన లెక్కలు చెప్పారు. పార్టీలో చేరికల అంశం సిఎం పరిధిలోని శాసనసభ వ్యవహారాల్లో నేను జోక్యం చేసుకోను రాజకీయాల వరకు నా పరిధి అని ఆయన అన్నారు. నాకేదైనా ఇబ్బంది ఉంటే రాహుల్‌గాంధీ తనకు చెప్పమని అన్నాడు.. ఆయన మాటను జవదాటనని జగ్గారెడ్డి అన్నారు.

## మాజీ మంత్రి తలసాని కుటుంబాన్ని పరామర్శించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



మాజీమంత్రి తలసాని కుటుంబాన్ని పరామర్శిస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జూన్ 21, ప్రభాతవార్త:** మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పరామర్శిం చారు. ఇటీవల మాజీ మంత్రి తలసాని సోదరుడు తలసాని శంకర్ యాదవ్ మరణించగా శుక్రవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎం.ఎస్. ప్రభాకర్‌రావు మారేడ్‌పల్లి లోని శంకర్‌యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు.

# ప్రజావాణికి పోటెత్తిన జంటనగరాల జనం

## పలు అంశాలపై అందిన దరఖాస్తులు 575



ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యలు వింటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తదితరులు

**హైదరాబాద్ (బేగంపేట), జూన్ 21, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వారితోపాటు జంట నగరాలకు చెందిన వారు వివిధ సమస్యలపై శుక్రవారం జరిగిన ప్రజావాణి కార్యక్ర మానికి ప్రజలు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. వివిధ శాఖలకు చెందిన సమస్యలతో వచ్చిన ప్రజలు చిన్నారెడ్డిని, ప్రజాభవన్ అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేసారు. శుక్రవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 575 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ సమస్యలకు సంబంధించి 185, హౌసింగ్‌కు సంబం ధించి 64 దరఖాస్తులు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌర సరఫరాల శాఖలకు సంబంధించి 42 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 191 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

**వర్శిటీ ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం ప్రజాభవన్‌లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్యాదేవరాజన్‌ను కలిసి రెగ్యులరేషన్‌కు సంబంధించి వినతి పత్రం అందించారు. ఈ విషయంపై చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెగ్యులరేషన్‌కు సంబంధించి సానుకూలంగా ఉన్నారని, త్వరలోనే తీనిపై మిగతా అధికారులతో కూడా చర్చించి సానుకూలంగా ఒకన నిర్ణయం తీసుకొని మీకు న్యాయం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్శిటీకి సంబం ధించిన కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ పల్లాటీ నరేష్, డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ సత్యం, డాక్టర్ సనత్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఫ్రైడ్ ఇండియాలో ప్లాట్లు కొన్నవారికి న్యాయం చేయాలి**

బేగంపేట మాతాజీనగర్ సమీపంలోని ఫ్రైడ్ ఇండియా వెంచర్‌లోని బాలాజీనగర్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరు సంవత్స రాల క్రితం తాము ప్లాట్లు కొనుగోలు చేసామని, కొందరు నిర్మాణాలు కూడా చేసుకున్నారని, ఇటీవల జీహెచ్ఎంసీ అధికారులు ఇది హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్ స్థలం అని పేర్కొంటూ తమ ఇళ్లను కూల్చివేసారని, నర్సరీ ఏర్పాటు చేసారని, వారిపై తగిన చర్యలు తీసుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలంటూ ప్రజావాణిలో బాలాజీనగర్ ఫ్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు స్వామి, బేగ్, సలీం, మహేందర్, మునీర్ ఖాన్, జయరాం తదితరులు అధికారులను కోరారు.

## లోన్ తీర్చనందుకు పేటిఎం ఏజెంట్ల బరితెగింపు

### బడంగ్‌పేట్ కో-ఆప్షన్ మెంబర్ భర్తకు కత్తితో బెదరింపు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జూన్ 21, ప్రభాతవార్త:** తీసుకున్న అప్పును చెల్లించమంటూ ఓ రుణ గ్రహీతను నానా దుర్భాషలాడి పేటిఎం ఏజెంట్లు కత్తితో బెదిరించారు. ఈ సంఘటన హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యురాలైన సమైక్య జ్యోతి భర్త అయిన గుర్రంగూడ టీచర్స్ కాలనీవాసి ఇరుగండ్ల అశోక్ (34) బడంగ్‌పేట్‌లో నిర్వహిస్తున్న సెకండ్ హోం బేకరీ అభివృద్ధి నిమిత్తం తన భార్య పేరు మీద పేటిఎం సంస్థ నుండి రూ.6 లక్షల లోను తీసుకున్నాడు. లోను మొత్తంలో రూ.1.60 లక్షలు మాత్రమే చెల్లించిన అశోక్ బేకరీకి నష్టాలు రావడంతో మిగతా డబ్బులను వాయిదాల మేరకు చెల్లించలేక పోయాడు.

ఈ నేపథ్యంలో లోన్ డబ్బుల కోసం ఇటీవల రంగంలో దిగిన పేటిఎం ఏజెంట్లు అశోక్‌ను సంప్రదించగా వాయిదాల్లో చెల్లిస్తానని వారికి హామీనిచ్చి నచ్చజెప్పి పంపాడు. అయితే డబ్బుల కోసం శుక్రవారం మధ్యాహ్నం వచ్చిన ఏజెంట్లు బడంగ్‌పేట్‌లోని సురుచి రెస్టారెంట్ వద్ద ఉన్న అశోక్‌ను లోన్ అమౌంట్ కట్టమని బెదిరించారు. డబ్బులు చెల్లించకపోతే చంపేస్తామంటూ వారు నానా బూతులు తిడుతూ కత్తితో బెదిరించి వెళ్ళిపోయారు. దీంతో ఆందోళన చెందిన అశోక్ మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అయితే డబ్బుల రికవరీ కోసం శివగుండే అలియాస్ గురుచరణ్ సింగ్, మహేష్ పవన్, చిరంజీవితో పాటు మరో వ్యక్తి బడంగ్‌పేట్‌కు వచ్చినట్లు పోలీసులకు తెలిసింది. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తక్షణమే దివ్యాంగుల పెన్షన్ చెల్లించాలి

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాండ్




సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గత యేడాది డిసెంబరు నుంచి దివ్యాంగులకు, ఒంటరి మహిళలు, వితంతువులకు చెల్లించాల్సిన పెన్షన్‌లను తక్షణమే చెల్లించాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నెల 25న అన్ని వికలాంగుల సంఘాలతో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని నిర్వ హించి ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎపి ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఏప్రిల్ నుంచి దివ్యాంగులకు పెన్షన్ చెల్లించారని, కెసిఆర్ అధికారంలోకి వచ్చిన ఒక్క నెలలోనే దివ్యాంగులకు పెన్షన్ చెల్లించారని, కాని సిఎం రేవంత్‌రెడ్డి అధికారం లోకి వచ్చి 7 నెలలు గడిచినా వారికి పెన్షన్ చెల్లించకపోవడం మోసం, దగా చేయడమేనని ఆరోపించారు. వికలాంగులకు సంబంధించిన పెన్షన్ డబ్బులు 6,233 కోట్ల రూపాయలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ సమావేశంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ఎల్. గోపాల్‌రావు, అందోరాంబాబు, సుజాత సూర్య వంశీ, భవాని చౌదరి, జంగయ్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 24 నుంచి బిసి గురుకుల ఉపాధ్యాయుల సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకుల ఉపాధ్యాయుల నియామక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ఎంజేపీ బీసీ గురుకులాల్లో నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు ఈ నెల 24 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు తెలిపారు.

ఈ నెల 24 నుంచి 30 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని సంత్ సేవాలాల్ బంజారా భవన్‌లో నిర్వహించ నున్నట్టు తెలిపారు.

బీసీ గురుకులాలోలన నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 24న ఉదయం 10 గంటల నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరు కావాలని సూచించారు. 24న లైబ్రేరియన్(స్కూల్, జూనియర్ మరియు డిగ్రీ కాలేజీలు), జూనియర్, డిగ్రీ కాలేజీల పీడీలు, డిగ్రీ లెక్చరర్లు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరు కావాలన్నారు.

### సంపూర్ణ ఆరోగ్యానికి, ఒత్తిడిలేని జీవనానికి

# ప్రతిఒక్కరు యోగాను ఆచరించాలి

### మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

### మేడ్చల్‌లో ప్రపంచ యోగా దినోత్సవం

**మేడ్చల్, జూన్ 21, ప్రభాతవార్త:** సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు మన పూర్వీకులు అందించిన యోగాను ప్రతి ప్రతి ఒక్కరు ఆచరించి రోగ రహితులుగా జీవించాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. పతంజలీ యోగ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని ఎంపిడిఓ కార్యలయ ఆవరణలో శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ మనిషి జీవితంలో ఎన్ని ఉన్న ఆరోగ్యం సక్రమంగా లేకపోతే అవన్నీ నిరర్థకంగా మారుతాయని అన్నారు. నేడు సమాజంలో డబ్బులు, ఆస్తులు, అంతస్తులు, పదవులు ఉన్నా మనిషికి ప్రశాంతత కరువైందన్నారు. ఉరుకులు పరుగుల జీవితంతో తీవ్ర ఒత్తిడితో మనిషి జీవించి రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు కష్టపడి పని చేసేవారికి రోగాలు రావని చెప్పేవారు కాని నేడు చిన్న. పెద్ద, బీద, గొప్ప అనే తేడా లేకుండా వయస్సు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి రోగాలు వస్తున్నాయని తెలిపారు. శారీరక శ్రమ కరువైన నేటి రోజుల్లో ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండటానికి మనకు పూర్వికులు అందించిన యోగాను చేయాలని సూచించారు. మినిషి ఆరోగ్యంగ ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందని, ఆర్థికాభివృద్ధితో పాటు ఆరోగ్య భారత్‌గా మార్చే బాధ్యత అందరిపై ఉందని, భారత్‌దేశం మరో సారి ప్రపంచానికి విశ్వగురువు కావా లన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పది సంవత్సరాల పూర్వమే ప్రదానమంత్రి మోదీ ప్రపంచ యోగా దినోత్సవాన్ని ప్రారంభించడం గర్వకారణమని తెలిపారు. పది సంవత్సరాలుగా మేడ్చల్‌లో ఈ యోగా దినోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షుడు నందారెడ్డి, బిజెపి మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు అంజనేయులు, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, పతంజలీ యోగ సమితి అధ్యక్షుడు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




మేడ్చల్‌లో నిర్వహించిన యోగా దినోత్సవంలో పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

## రిజర్వేషన్లపై పాట్నా హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నాం

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 21,ప్రభాతవార్త:** బిహార్ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బిసి ఈబిసి సామాజిక రిజర్వేషన్లు 50శాతం దాటడం సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమని కాబట్టి బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సామాజిక రిజర్వేషన్లను రద్దు చేస్తున్నట్లు పాట్నా హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిసున్నామని ఇది ముమ్మాటికి బడుగు బలహీనవర్గాల వ్యతిరేక తీర్పు అని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.

ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వివిధ బిసి కులసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయస్థానాలు వెలువరించే తీర్పులో కూడా వివక్షత ఉంటుందనడానికి పాట్నా హైకోర్టు తీర్పే నిదర్శనమన్నారు. ఎలాంటి గణాంకాలు లేకుండా కమిషన్ సిఫార్సులు లేకుండా రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ 10శాతం రిజర్వేషన్లపై అనుకుకూలమైన తీర్పులు ఇస్తున్న కోర్టులు ఇదే సమయంలో బడుగు బలహీనర్గాల విషయాల తీర్పుల్లో మాత్రమే వ్యతిరేకంగా రావడం చాలా అన్యాయం అన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే సత్యం భార్య ఆత్మహత్య

### భర్తకు ఫోన్‌చేసి ఆఘాయత్యానికి పాల్పడిన రూపాదేవి

### అల్వాల్‌లో అంత్యక్రియలు పూర్తి



ఎమ్మెల్యే సత్యం, రూపాదేవి(ఫైల్)

**హైదరాబాద్ (అల్వాల్), జూన్ 21, ప్రభాతవార్త:** కష్టకాలంలో ఆమె భర్త వెన్నంటి ఉన్నారు. రూపాదేవి ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తూనే రాజకీయంగా ఉన్నతస్థితికి ఎదగాలని భర్తను ప్రోత్సహించారు. రెండు సార్లు పోటీచేసి ఓడి మూడోసారి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టి కొద్ది నెలలు కాకుండానే ఆమె కనుమరుగయ్యారు. పిహెచ్‌డి చేసిన ఆమె ఇతరులకు దిశానిర్దేశం చేసే మనస్తత్వం ఉన్న ఆమెను ఆత్మహత్య వైపు నకు ఎందుకు వెళ్లారో అంతు పట్టని ప్రశ్నగా మారింది. కరీంనగర్ జిల్లా చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపాదేవి ఆత్మహత్య చర్చాంశనీయమైంది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించిన సత్యం, రూపాదేవిలది ప్రేమ వివాహం. ఘటనకు సంబంధించి పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చొప్పదండి అసెంబ్లీకి సత్యం ఎన్నికయ్యారు. ఆయన భార్య బాధితురాలు రూపాదేవి రావల్‌కోల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుతం అల్వాల్, పంచ్‌షీల్ కాలనీ రోడ్డు నెంబరు 12లోని శ్రీచక్ర నిలయం అపార్ట్‌మెంట్ అద్దె ఫ్లాట్‌లో సత్యం దంపతులు ఇద్దరు పిల్లలు యెజిత్, రిషిక శ్రీతో నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి 9.30 గంటలు సమయంలో భర్తకు రూపాదేవి ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పింది. షాక్‌కు గురైన ఎమ్మెల్యే హుటాహుటిన ఒంటరిగా వాహనంలో హైదరాబాద్‌కు బయలుదేరారు. మూడు రోజులుపాటు అల్వాల్‌లోని ఇంట్లోనే ఉన్న ఆయన అదేరోజు ఉదయం తన నియోజకవర్గానికి వెళ్ళారు. తల్లి భూలక్ష్మీ పిల్లలుతో కొద్ది సేపు ఉండి బెడ్‌రూములోకి వెళ్ళి తలుపులు మూసుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు గుర్తించి బెడ్‌రూము తలుపులు విరగొట్టి ఆమెను కొంపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు స్పష్టం చేయడం జరిగింది. రాత్రి 12 గంటలు సమయంలో ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే సత్యం భార్యను విగత జీవిగా చూసి సొమ్మిసిల్లి పడిపోయారు. ఆయనతో పాటే ఉన్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఓదార్చారు. మాజీ శాసనసభ్యుడు మైనంపల్లి హనుమంతరావు అంత్యక్రియలకు సంబంధించిన వ్యవహారాలను దగ్గర ఉండి చూసుకున్నారు. మానుకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు, ప్రభుత్వ విప్‌లు శ్రీనివాస్, లక్ష్మణ్‌లు ఎమ్మెల్యే సత్యం ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కంటోన్మెంట్, టీచర్స్ కాలనీలోని స్వర్గవాటికలో రూపాదేవి అంత్యక్రియలు శుక్రవారం మధ్యాహ్నం జరగగా మంత్రి శ్రీధర్ బాబు ఇతర రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

# రిజర్వేషన్లపై బీహార్ హైకోర్టు తీర్పు సుప్రీం తీర్పునకు వ్యతిరేకం

### రాజ్యాంగాన్ని సవరించాలని ఆ రాష్ట్ర సిఎం నితీష్‌కుమార్‌కు ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 21, ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్లు 65 శాతానికి పెంచడాన్ని అభ్యంతరం వ్యక్తం చేస్తూ బీహార్ హైకోర్టు రిజర్వేషన్ల పెంపును కొట్టివేయడం అన్యాయమని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల సందర్భంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకమని ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు సుప్రీంకోర్టు 50 శాతంకు ఉండటం సబబేనని, 50 శాతంకు మించి ఉండవచ్చునని, తీర్పు చెప్పిందని సుప్రీంకోర్టు ఇచ్చిన ఫుల్‌బెంచ్ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా బీహార్ హైకోర్టు తీర్పు ఇలా ఇవ్వడం అన్యాయమన్నారు. జనాభా లెక్కలు శాస్త్రీయంగా ఉంటే దాని ప్రకారం రిజర్వేషన్‌లు పంచవచ్చునని ఉత్తరప్రదేశ్‌లోని ఒక కేసు విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఆర్.కృష్ణయ్య కోరారు. బీహార్ సిఎం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామి అని, రాజ్యాంగాన్ని సవరించి బిసిలకు రిజర్వేషన్‌లు పెంచుతూ రాజ్యాంగ సవరణ చేయాలని కోరాలన్నారు. ఈ మేరకు శుక్రవారం బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కు ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు.

# డిఎస్సీ-2024కు సుమారు 2.79 లక్షల దరఖాస్తులు

### జూలై 17 నుంచి 31 వరకు పరీక్షలు

### ఫిబ్రవరి 29న 11,062 పోస్టులకు జారీచేసిన నోటిఫికేషన్

**హైదరాబాద్, జూన్21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి జారీ చేసిన డీఎస్సీ-2024కి 2లక్షల 79వేల 966 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గురువారంతో దరఖాస్తు గడువు ముగిసినప్పటికీ.. శుక్రవారం సాయంత్రం వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయో తేలింది. సబ్జెక్టు వారీగా, మీడియం వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో అధికారులు వివరాలను వెల్లడించారు. గతంలో 2017లో ఉపాధ్యాయ నియామకాలను అప్పటి టీఎస్‌పీఎస్సీ చేపట్టిన నేపథ్యంలో దరఖాస్తు గడువు ముగిసిన తరువాత సబ్జెక్టుల వారీగా మీడియం వారీగా వివరాలను ప్రకటించింది. కానీ ఈ సారి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను విద్యా శాఖనే చేపడుతున్నందున.. డీఎస్సీ దరఖాస్తులను పాఠశాల విద్యా శాఖ అధికారులే స్వీకరించారు. డీఎస్సీ పరీక్షలను జులై 17 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్టు ఇప్పటికే పాఠశాల విద్య శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటి వరకు రోజు వారీ షెడ్యూల్‌ను మాత్రం అధికారులు విడుదల చేయలేదు. పరీక్షలకి నెల రోజుల సమయం కూడా లేకపోవడంతో.. పరీక్షల రోజు వారీ షెడ్యూల్ కోసం నిరుద్యోగ అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరిలో జారీ చేయగా.. అనంతరం మార్చిలో డీఎస్పీ పరీక్షలను జులై 17 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్టు పాఠశాల విద్య శాఖ అధికారులు ప్రకటించారు. అధికారులు ప్రకటించిన పరీక్షల తేదిలకి నెల రోజుల సమయం కూడా లేదు. ఈ నేపథ్యంలో 15 రోజులపాటు నిర్వహించనున్న పరీక్షలకి సంబంధించి రోజువారీ సబ్జెక్టు వారీ పరీక్షల షెడ్యూల్‌ను జారీ చేయాలని నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. పరీక్షలకి సిద్ధమవ్వడానికి నెల రోజుల సమయం కూడా లేకపోవడం.. ఇప్పటి వరకు రోజువారీ షెడ్యూల్ ప్రకటించకపోవడంతో.. అసలు జులై 17 నుంచి డీఎస్సీ పరీక్షలు జరుగుతాయా? లేదా? అనే సందేహాన్ని అభ్యర్థులు వ్యక్తం చేస్తున్నారు. జులై 17 నుంచి పరీక్షలను నిర్వహించేటట్టు అయితే వెంటనే పరీక్షల రోజు వారీ, సబ్జెక్టుల వారీ షెడ్యూల్‌ను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలా చేస్తే డీఎస్సీకి సిద్ధమయ్యే నిరుద్యోగులు టెన్షన్ లేకుండా తమ పరీక్షలకి సిద్ధమవుతారని అభ్యర్థులు అంటు న్నారు.

11,062 పోస్టులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్సీ) నోటిఫికేషన్ నంబర్ 24/ఆర్‌సీ-1/టీఆర్‌టీ/డీఎస్సీ/2024ని జారీ చేశారు. పరీక్షను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహించనున్నారు.. 11,062 పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్ 2629 పోస్టులు ఉండగా.. 6508 సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులు, లాంగ్వేజ పండిట్ పోస్టులు 727, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) 182 పోస్టులతో కలిపి మొత్తం 11,062 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేశారు.

## ఆరు గ్యారంటీలతో ప్రజలు హ్యాపీ

### ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ఆరు గ్యారెంటీల అమలుతో తెలంగాణలో ప్రజలు హాపీగా ఉన్నారని అందువల్లనే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ విధానాలకు ఆకర్షితులై పార్టీని మారుతున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరిన వాతావర్ణ సామాజిక కార్యకర్త లుబునా సర్వత్ కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి చేరికలు ఉంటాయన్నారు.

# బాలకృష్ణ తెలుగు సినీ ఇండస్ట్రీలో 50 యేళ్లు పూర్తి

తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి, తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ తరఫున హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గారు భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా కలిసి అభినందనలు తెలిపారు. నందమూరి బాలకృష్ణ తెలుగు సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్ల పూర్తి చేసుకున్నారు. అద్భుతమైన బ్లాక్‌బస్టర్ విజయాలు సాధిస్తూ ఎప్పుడూ ముందంజలో ఉంటారు. అదే విధంగా బసవతారకం హాస్పిటల్‌తో బిజీగా వుండి కూడా ఎంతోమందికి సేవలందిస్తూ సేవా కార్యక్రమాలలో ముందుంటారు. ఇటీవల వరుస మూడు సినిమాలు బ్లాక్‌బస్టర్ విజయం సాధించడంతో హ్యాట్రిక్ హీరోగా నిలబడ్డారు. అంతే కాకుండా హిందూపూర్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిచి హ్యాట్రిక్ లీడర్ అనిపించుకున్నారు. అదే విధంగా ప్రజలకు ఎన్నోవిధాలుగా సేవ చేస్తున్నారు. 2024లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో హిందూపురం నియోజకగవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన శ్రీ నందమూరి బాలకృష్ణ గారికి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపిన తెలుగు చలనచిత్ర నిర్మాత మండలి అధ్యక్షులు కె.ఎల్.దామోదర్ ప్రసాద్, కార్యదర్శి టి. ప్రసన్న కుమార్, ఈసీ మెంబర్ వి. వెంకట రమణ రెడ్డి(దిల్‌రాజు), తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి అధ్యక్షులు వి. వెంకట రమణ రెడ్డి(దిల్‌రాజు), కార్యదర్శి, కె.ఎల్ దామోదర్ ప్రసాద్, కోశాధికారి టి. ప్రసన్న కుమార్, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కె.అనుపం రెడ్డి, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి తదితరులు.



# 'పద్మవ్యూహంలో చక్రధారి' ప్రీ రిలీజ్

వీసీ క్రియేషన్స్ బ్యానర్‌పై కే.ఓ. రామరాజు నిర్మాతగా, సంజయ్‌రెడ్డి బంగారపు దర్శకత్వంలో రూపొందించిన చిత్రం పద్మవ్యూహంలో చక్రధారి. ప్రవీణ్ రాజ్‌కుమార్ హీరోగా, శశిక టిక్కూ, అశురెడ్డి హీరోయిన్స్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం తాజాగా ప్రీ రిలీజ్ వేడుక జరుపుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని రాయచోటిలో ప్రముఖులు, ముఖ్య అతిథుల మధ్య చిత్ర యూనిట్ ఘనంగా ప్రీ రిలీజ్ వేడుక జరిగింది. ఈ వేడుకలో మూవీ కాస్ట్ అండ్ క్రూతో పాటు జబర్దస్త్ నటీనటులు వినోదిని, పంచుప్రసాద్ నాగిరెడ్డి, ఫణి, ఉప్పల్ బాలు, శాన్వి, సత్తి, రేలారే రేలా గోపాల్ పాలు



పంచుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ, రాయలసీమ బ్యాక్‌డ్రాప్ వస్తున్న పద్మవ్యూహంలో చక్రధారి సినిమా పెద్ద హిట్ అవుతుందని చెప్పారు. ఈ సినిమా హీరో ప్రవీణ్‌రాజ్‌కుమార్ ఇదే ప్రాంతం వాడు అయినందుకు ఎంతో సంతోషిస్తున్నట్లు పేర్కొన్నారు. చిత్ర దర్శక నిర్మాతలు మాట్లాడుతూ, సినిమాను ఆదరించి విజయవంతంగా నటించారు. అందరూ పద్మవ్యూహంలో చక్రధారి ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తుంది. యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ ట్రైలర్ చాలా బాగుండడంతో ప్రేక్షకులకు సినిమాపై మంచి అంచనాలు ఏర్పాడ్డాయి అన్నారు.

# 'కల్కి 2898 ఎడి' త్రీ వరల్డ్స్ మధ్య నడిచే కథ

మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి' ఫెంటాస్టిక్ ప్రమోషనల్ కంటెంట్‌తో గ్లోబల్ వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్స్‌కి గ్రాండ్ బ్రేకింగ్ రెస్పాన్స్ వచ్చింది. 'భైర అంథమ్' ఇండియన్స్ బిగ్గెస్ట్ సాంగ్ ఆఫ్ ది ఇయర్‌గా టాప్ చార్ట్‌లో వుంది. ఎపిక్ జర్నీ ఎపిసోడ్ 1 - ది ప్రిల్యూడ్ ఆఫ్ కల్కి 2898ఎడి మరింత క్యూరియాసిటీ పెంచింది. ఈ రోజు.. మేకర్స్ ఆఫ్ కల్కి 2898 ఎడి - ఎపిసోడ్ 2ని రిలీజ్ చేశారు. వరల్డ్ ఆఫ్ కల్కి 2898ఎడి - ఎపిసోడ్ 2లో డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, కాశీ భూమి మీద మొదటినగరం. అలాంటిది ఈ ప్రపంచంలో కాశీనే ఆఖరిసిటీ అయితే ఎలా ఉంటుందన్న ఐడియాతో కల్కి స్క్రిప్ట్ స్టార్ట్ చేశాం. కలియుగం ఎండింగ్‌లో అంతా అయిపోయిన తర్వాత గంగ ఎండిపోయి తర్వాత లాస్ట్ సిటీ ఏముంటుందని అనుకుంటే, అలాంటి సమయంలో మన కాశీ వుంటే ఎలా వుంటుంది. ఇండియన్ ఆర్కిటెక్చర్, వెహికిల్స్, కరెన్సీ ఇలా అన్ని ఫ్యూచరి స్టిక్‌గా కాశీని బిల్డ్ చేయడం మొదలుపెట్టాం. కాశీపైన పిరమిడ్ ఆకాశంలో ఉండే స్ట్రక్చర్ వుంటుంది. దాన్ని మేము కాంప్లెక్స్ అంటాం. భూమిపై లేని నేచర్, యానిమల్స్, ఫుడ్, ఇలా ప్రతిదీ ఇక్కడ ఉంటుంది. ఒక రకమైన స్వర్గం అనుకోవచ్చు. కల్కి కథలో మూడో వరల్డ్ కూడా వుంది. అదే శంబాల.




ఇది కల్కి స్టోరీకి ఇంటిగ్రల్‌గా వుంటుంది. ఈ వరల్డ్ వున్న వారు కాంప్లెక్స్‌లో వున్నవారిని ఛాలెంజ్ చేస్తుంటారు. ఈ వరల్డ్‌లో గాడ్ అనే ఐడియా వుండదు. గాడ్‌ని బ్యాస్ చేసి వరల్డ్. ఈ మూడు వరల్డ్ మధ్య మన కథ నడుస్తుది. ఒక్కొక్క వరల్డ్‌ని ఒక్కథాట్ ప్రాజెస్‌తో డిజైన్ చేశాం. కాశీలో ప్రజలు, వెహికిల్స్, కరెన్సీ, ఫుడ్ వెపన్స్ ఒకలా వుంటాయి. ఒక్కొక్క ఒక్కో కల్చర్. శంబాలాలో దేవుడు మళ్లీ పుడతాడనేది ఒక బిలీవ్‌వుంది. కల్కి అవతారం శంబాలాలో పుడుతుందనే నమ్మకం మన పాపులర్ కల్చర్‌లో వుంది. ఈ మూడు వరల్డ్స్ ఒకదానితోఒకటి కనెక్ట్ అవుతూ 'కల్కి' కథ నడుస్తుంది అన్నారు.

# కృతి సనన్ న్యూలుక్



# 'లెవెన్' యూనిక్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్: హీరో నవీన్ చంద్ర

నవీన్ చంద్ర లోకేశ్ అజ్ల్స్, ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ తెలుగు తమిళ్ బైలింగ్వల్ 'లెవెన్' టీజర్‌ని లాంచ్ చేసిన హీరో నిఖిల్ నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ వాయిస్ ఓవర్‌తో మొదలైన టీజర్ అవుట్ అండ్ అవుట్ ఎంగేజింగ్‌గా వుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, లెవెన్ కథ విన్న వెంటనే చాలా బావుందనిపించింది. ఈ సినిమాని తమిళ్, తెలుగు ఒరిజినల్‌గా ఒక షాట్‌ని రెండుసార్లు షూట్ చేయడం జరిగింది. ఎనిమిది నెలలు ప్రీ ప్రొడక్షన్ చేయడం జరిగింది. నా కెరీర్‌లో బెస్ట్ థ్రిల్లర్ అవుతుంది. తప్పకుండా సినిమా థియేటర్‌లో చూడండి అని కోరారు. డైరెక్టర్ లోకేశ్ అజ్ల్స్ మాట్లాడుతూ, ఈ కథ చెప్పినప్పటి నుంచి నిర్మాతలు చాలా బలంగా సపోర్ట్ చేశారు. నవీన్ దిబెస్ట్ ఇచ్చారు. ఇందులో ఆయన క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా వుంటుంది. ఈ టీజర్‌ను లాంచ్ చేసిన నిఖిల్‌కి థాంక్స్ చెప్పారు. నిర్మాత అజ్మల్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇది మా మూడో సినిమా. తొలి రెండు సినిమాలు బాక్సాఫీసు హిట్స్ అయ్యాయి. లెవెన్ సినిమాని తెలుగు తమిళ్‌లో స్ట్రయిట్ సినిమాలా తీశాం. అందరికీ నచ్చుతుంది అన్నారు. యాక్టర్ శశాంక్ మాట్లాడుతూ, నవీన్ వలనే ఈ సినిమా చేశాను. నన్ను పిలిచి ఈ పాత్ర గురించి చెప్పారు. యాక్టర్‌గా మంచి ఎక్స్‌పీరియన్స్. లోకేషన్ పెద్ద డైరెక్టర్ అవుతారు. నిర్మాతలు చాలా ఫ్యాషన్‌తో సినిమా చేశారు. ఇందులో చాలా కీలక పాత్ర చేశాను. తప్పకుండా ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు అన్నారు.



థ్రిల్లర్ 'లెవెన్' ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు. ఈ సినిమా టీజర్‌ని హీరో నిఖిల్ ట్విట్టర్ ద్వారా లాంచ్ చేశారు. 'లెవెన్' టీజర్ చాలా ఎంగెజింగ్ అండ్ స్టన్నింగ్‌గా వుంది. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. టీం అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ చెప్పారు నిఖిల్. రంజిత్ లాంటి ఎఫిషియంట్ పోలీస్ ఆఫీసర్ ఈ కేసుని ఎందుకు క్రాక్ చేయలేకపోయాడో ఇప్పుడు అర్థమౌతోంది అంటూ నవీన్ చంద్ర

# ఇవిఒఎల్ డిఫరెంట్ టైటిల్

ఈ మధ్య కాలంలో చిన్నసినిమా పెద్ద సినిమా అని తేడా లేకుండా కొత్తగా ఉండి, ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటే నెత్తిన పెట్టేసుకుంటున్నారు. అందుకే దర్శక నిర్మాతలు కూడా కొత్తదనం ఉండేలా సినిమాలు ప్లాన్ చేసుకుంటున్నారు. ఇక ఈ క్రమంలోనే ఒక ఆసక్తికరమైన సినిమా నుంచి ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. సూర్య శ్రీనివాస్, శివ బొడ్డు రాజు హీరోలుగా జెనిఫర్ ఇమ్మానుయేల్ హీరోయిన్లుగా నటించిన సినిమా ఇవిఒఎల్ (ప్రేమ)ని ఈవోఎల్ అని ఈ సినిమా కూడా ఒక రివర్స్ లవ్‌స్టోరీగా మన ముందుకు రాబోతుందని ప్రాజెక్ట్ ప్రొడ్యూసర్ - డైరెక్టర్ రామ్ యోగి వెలగపూడి. రిలీజ్ అయిన ట్రైలర్‌ని మంచి స్పందన లభిస్తోంది. ఈవోల్ డిఫరెంట్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమా వివరాలను ప్రసాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించిన పత్రిక సమావేశంలో దర్శక నిర్మాత రామ్‌యోగి వెలగపూడి పాల్గొని మాట్లాడుతూ, తేడా బ్యాచ్ సినిమా సమర్పణలో నక్షత్ర ఫిల్మ్ ల్యాబ్స్ పతాకంపై రూపొందించిన ఈ చిత్రం ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. ఇద్దరు స్నేహితుల మధ్య అండర్ స్టాండింగ్, నేపథ్యంలో సాగే కథ అని. సినిమా డిఫరెంట్ అంశాలు, వాణిజ్య విలువలతో క్రైమ్ థ్రిల్లర్‌గా.రూపొందించిన ఆద్యంతం ఉత్కంఠంగా సాగుతుంది. ఈ హైదరాబాద్, వైజాగ్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపాం.



నటీనటులు:
సంగీత దర్శకుడు: సునీల్ కశ్యప్, కెమెరా: తేడా బ్యాచ్ సినిమా టీమ్, ఎడిటర్: విజయ్, కళ: యోగి వెలగపూడి, కొరియోగ్రాఫర్: జిన్నా, కథ- స్క్రీన్ ప్లే - మాటలు- నిర్మాత - దర్శకత్వం: రామ్ యోగి వెలగపూడి, పిఆర్‌వో: మధు విఆర్.

# 'మట్కా' న్యూ లెన్తీ షెడ్యూల్ షురూ

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన అప్ కమింగ్ పాన్ - ఇండియా మూవీ 'మట్కా'తో దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నారు. కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని వైరాఎంటర్టైన్మెంట్స్ డా.విజయేందర్ రెడ్డి తీగల, ఎస్ఆర్‌టి ఎంటర్టైన్మెంట్స్ రజనీ తాళ్లూరితో కలిసి నిర్మిస్తున్నారు. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. హ్యూజ్ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అద్భుతమైన నటీనటులు, టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. 'మట్కా' తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. మ్యాసీవ్ సెట్‌లో శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఈ లెన్తీ 40 -రోజుల ముఖ్యమైన షెడ్యూల్ కోసం ఆర్‌ఎఫ్‌సిలో మ్యాసీవ్ సెట్‌ను నిర్మించారు. ఇందులో యూనిట్ చాలా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తుంది. వరుణ్‌తేజ్, నోరాఫతేహి, మీనాక్షిచౌదరి ఈ షెడ్యూల్‌లో పార్ట్ అయ్యారు. 'మట్కా' దేశం అంతటా సెన్సేషన్ క్రియేట్ చేసిన నిజ జీవిత సంఘటన స్ఫూర్తితో డిఫరెంట్ టైం లెన్స్‌లో రూపొందుతోంది. క్యారెక్టర్ పట్ల వరుణ్‌తేజ్ చాలా డెడికెట్‌గా వున్నారు. ఇందులో నాలుగు డిఫరెంట్ అవతార్‌లో కనిపిస్తారు. మెయిన్ కాస్ట్ మీనాక్షి చౌదరి, నోరాఫతేహి నవీన్‌చంద్ర, అజయ్‌ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్రవిజయ్, పి.రవిశంకర్ ఉన్నారు. మట్కా భాషాపరమైన హద్దులు దాటిన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుంది. 'మట్కా' సినిమాటోగ్రఫీ ఎ.కిషోర్‌కుమార్ అందిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. ఎడిటింగ్ కార్తీక శ్రీనివాస్ ఆర్ హ్యాండిల్ చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎంటర్‌టైన్మెంట్‌తో పాటు నిజ జీవితంలోని సంఘటనలు హ్యూమన్ ఎమోషన్స్ చాలా అద్భుతంగా వుండబోతున్నాయి.



నటీనటులు: వరుణ్‌తేజ్, నోరాఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్‌చంద్ర, అజయ్‌ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్రవిజయ్, పిరవి శంకర్ తదితరులు.
సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణకుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్టైన్మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్మెంట్స్, సంగీతం : జివి ప్రకాష్‌కుమార్, డీవీపీ : ఎ.కిషోర్ కుమార్, ఎడిటిర్ : కార్తీక శ్రీనివాస్ ఆర్, సీఈఓ : ఈవీవీ సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ఆర్కేజానా, ప్రశాంత్ మండవ, సాగర్.

# 'ది కానిస్టేబుల్' షూటింగ్ పూర్తి

వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం 'ది కానిస్టేబుల్'. వరుణ్ సందేశ్‌కి జోడిగా మధులిక వారణాసి హీరోయిన్‌గా తొలిపరిచయం కానున్నారు. ఈ సినిమా హైదరాబాద్‌లో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, 'సినిమా షూటింగ్ అంతా చాలా హాయిగా సాగింది. త్వరలో కానిస్టేబుల్ పాత్రలో కొత్తకోణంలో, ఒక థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను' అని చెప్పారు. నిర్మాత బలగం జగదీష్ మాట్లా డుతూ, 'కథ, కథనాలు అద్భుతంగా అమర్చిన చిత్రమిది. పోలీస్ పాత్రలో వరుణ్ సదేశ్ ఆకట్టుకుంటారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి' అని పేర్కొన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్‌కె మాట్లాడుతూ, సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రమిది. ఇందులో వరుణ్ సందేశ్ నట విశ్వరూపం చూడవచ్చు. త్వరలో ఈ చిత్రం పాటలను, మోషన్ పోస్టర్‌ను విడుదల చేస్తామని అన్నారు. ఈ చిత్రంలో దువ్వాసి మోహన్, సూర్య, రవివర్మ, మురళీ ధర్ గౌడ్, బలగం జగదీష్, ప్రభావతి, కల్పలత, నిత్యశ్రీ, శ్రీ భవ్య తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: హజరత్ షెక్(వలి), సంగీతం: సుభాష్ ఆనంద్, ఎడిటింగ్: వరప్రసాద్, బి.జి.ఎమ్.గ్యాని, ఆర్ట్: వి.నాని, పందు, మాటలు : శ్రీనివాస్ తేజ; పాటలు: రామారావు, శ్రీనివాస్‌తేజ, సహనిర్మాత: బి.జగదీష్, నిర్మాత: బలగం జగదీష్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఆర్యన్ సుభాన్ ఎస్.కె.



# 'అహో! విక్రమార్క' టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా.. ఈవెంట్‌లో దేవ్ గిల్

బ్లాక్ బస్టర్ 'మగధీర' సహా పలు దక్షిణ భారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో దేవ్ గిల్ అందరినీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఆయన నేతృత్వంలో దేవ్ గిల్ ప్రొడక్షన్స్ నుంచి 'ఆహో! విక్రమార్క' అనే మొదటి ప్రాజెక్టు రాబోతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ రిలీజ్ చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. దేవ్‌గిల్ మాట్లాడుతూ, మగధీర నుంచి నామీద ప్రేమను కురిపిస్తూనే ఉన్నారు. పూణెలో మా తల్లిదండ్రులు జన్మనిచ్చి ఉండొచ్చు.. కానీ హైదరాబాద్‌లో రాజమౌళి నాకు పేరు ఇచ్చారు. రమా నాకు తల్లిలా సపోర్ట్ ఇచ్చారు. వారి వల్లే ఈ రోజు 'అహో విక్రమార్క' అనే చిత్రాన్ని నిర్మించగలిగాను. మీటీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. త్వరలోనే పాటలు రిలీజ్ చేస్తాం. మా సినిమా మీద ఆడియోన్స్ ప్రేమను కురిపించి, ఆదరించాలని కోరకుంటున్నాను అని అన్నారు. యువరాజ్ మాట్లాడుతూ, నేను ప్రొడక్షన్ టీంలో పనిచేశారు. తెలుగు ప్రజలంతా ఈ సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నాను. దేవ్‌గిల్ భార్య, నిర్మాత ఆర్తి మాట్లాడుతూ, మా కల నేరవేరోబోతోంది. ఇదేమాకు మొదటి చిత్రం రాబోతోంది. తెలుగు ప్రేక్షకుల మాపై ఇప్పటి వరకు ప్రేమను కురిపిస్తూనే వచ్చారు. ఈచిత్రం కొత్తగా ఉండబోతోంది. టెక్నికల్‌గా ఈ సినిమా అద్భుతంగా ఉంటుంది. అందరూ మా సినిమాను ఆదరించండి. నటి చిత్రా శుక్లా మాట్లాడుతూ, ఈ చిత్రంలో ఎంతో స్ట్రాంగ్ కంటెంట్ ఉంది. త్రికోటితో పని చేసినందుకు ఆనందంగా ఉంది. దేవగిల్‌తో పనిచేయడం ఆనందంగా ఉంది. అందరు మా సినిమాపై ఆడియోన్స్ ప్రేమ కురిపిస్తారని ఆశిస్తున్నాను.



# పాత్రలపై మరకలు పోవాలంటే !

మనం తయారుచేసే ప్రతి కూరలోనూ పసుపు వేయడం సహజం. ఈ క్రమంలో కొన్నాళ్లకు ఆ పాత్ర లోపలి వైపు పసుపు పచ్చగా మారిపోవడం, మెరుపు కోలోనపవడం.. వంటివి గమనిస్తుంటాం. ఇక ఈ మరకలు స్టీల్ స్క్రబ్బర్‌తో ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. మరి ఇలాంటి మొండి మరకల్ని తొలగించాలంటే కొన్ని చిట్కాలు ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు.



✦ రెండు కప్పుల నీటికి, పావు కప్పు గ్లిజరిన్, మరో పావు కప్పు లిక్విడ్ సోప్‌ను జతచేసి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. ఇందులో ఒక క్లాత్ ముంచి. దాంతో పసుపు మరకల ఉన్న పాత్ర లోపలి భాగంలో ఈ మిశ్రమాన్ని పూయాలి. పావుగంట తర్వాత డిష్‌వాషింగ్ లిక్విడ్‌తో ఒకసారి రుదినద వేడి నీటితో శుభ్రం చేస్తే మరక వదలిపోతుంది.


✦. నిమ్మలోని ఆమ్ల గుణాలకు ఎలాంటి మరకనైనా తొలగించే శక్తి ఉంటుంది. అందుకే దీన్ని సహజ క్లీనర్‌గా పరిగణిస్తాం. వేడినీళ్లలో కొంచెం నిమ్మరసం కలిపి ఆ మిశ్రమాన్ని పసుపు మరక ఉన్న పాత్రలో నింపాలి. రాత్రంతా అలాగే ఉంచి ఉదయాన్నే అన్ని గిన్నెలతో పాటు సాధారణంగా శుభ్రం చేస్తే సరిపోతుంది. ఇక్కడ నిమ్మ రసానికి బదులు వెనిగర్ కూడా వాడచ్చు.

✦ బేకింగ్ సోడాలో కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని పసుపు మరకలున్న పాత్ర లోపలి వైపు పూయాలి. అరగంట తర్వాత స్క్రబ్బర్‌తో రుద్ది సాధారణ డిష్ వాష్ లిక్విడ్‌తో శుభ్రం చేస్తే మరక వదిలి పోతుంది.



✦ హైడ్రోజన్ పెరాక్సైడ్‌తోనూ పాత్రలపై పడిన పసుపు మరకల్ని తొలగించచ్చు. ఈ క్రమంలో మరక ఉన్న చోట కొన్ని చుక్కల ఈ ద్రావణాన్ని వేసి.. పావుగంట పాటు పక్కన పెట్టేయాలి. ఆపై సాధారణంగా కడిగేస్తే ఫలితం ఉంటుంది.

✦ పసుపు మరకలున్న పాత్రల్లో బ్లీచ్-నీళ్లు కలిపి తయారుచేసిన ద్రావణాన్ని నింపాలి. కొన్ని నిమిషాల తర్వాత స్క్రబ్బర్‌తో రుద్ది కడిగేస్తే సరిపోతుంది.



✦ పాత్రపై పడిన పసుపు మరకను తొలగించడానికి టూత్ పేస్ట్‌ని కూడా ఉపయోగించచ్చు. ఈ క్రమంలో కొద్దిగా పేస్ట్‌ను మరక ఉన్న చోట మందంగా పూయాలి. అరగంట తర్వాత పొడి క్లాత్‌తో రుద్ది సాధారణ డిష్‌వాషింగ్ లిక్విడ్‌తో శుభ్రం చేయచ్చు.

✦ రెండు వంతులవేడి నీటికి ఒక వంతు వెనిగర్ లేదా బ్లీచ్‌ని కలిపి ఈ మిశ్రమాన్ని పసుపు మరక ఉన్న పాత్రలో నింపాలి. రాత్రంతా అలాగే వదిలేసి ఉదయాన్నే సాధారణ సోప్‌తో కడిగేస్తే ఫలితం ఉంటుంది. ఈ చిట్కా గ్లాస్, సెరామిక్.. వంటి పాత్రలకూ వర్తిస్తుంది. □

# ఆడపిల్లల్లో ధైర్యాన్ని నింపుతూ..

**నల్లపిల్ల, కాకి అంటుంటే రంగు వల్లే అని సరిపెట్టుకుంది. కానీ అవి శ్రుతిమించాయి. వేధింపులు, ఛీత్కారాలు.. బలాత్కారాలుగా మారాయి. మగ నీడను చూసినా.. సమాజమన్న మాట విన్నా ఒళ్లంతా వణికేది. అలాంటి సంధ్యా నాయర్.. తన తలరాతను మార్చుకోవడమే కాదు, ఆడపిల్లల్లో ధైర్యాన్నీ నింపుతోంది. ఆమె మనోగతం గూర్చి తెలుసుకుందాం.**



అమ్మ నాలుగిళ్లల్లో పాచిపని చేస్తోంటే నేను తోచిన సాయం చేసేదాన్ని. అందమైన బాల్యమంటే నాకు గుర్తొచ్చే సంఘటన అదే. అప్పటికి అయిదారేళ్లు ఉంటాయేమో! యూనిఫామ్‌లో స్కూలుకి వెళుతున్న వాళ్లని చూసి, నేనూ వెళతానని మారం చేశా. పాపం అమ్మకు కాస్త భారమే. అయినా నన్ను కాన్వెంట్‌లో చేర్చింది. బోలెడంతమంది స్నేహితులు అవుతారని ఉత్సాహంగా వెళితే నల్లపిల్ల, కాకి అంటూ ఏడిపించడం మొదలుపెట్టరు. బాధేసినా తట్టుకున్నా. కానీ ఒక రోజు వాళ్లచూపుల్లో మార్పు. ఈ సారి సరదాగా ఆటపట్టించడం కాదు అసహ్యం కనిపించింది. ఎవరు ఎటునుంచి కొట్టేవారో తెలీదు. రక్త కారుతున్నా టీచర్లు వాల్లను ఏమనకపోగా నన్నే చీదరించుకునేవారు. ఆఖరి బెంచీలో కూర్చోబెట్టేవారు. ఒక్కరూ మాట్లాడరు, కలిసి భోజనం చేయరు. ఇలాగైనా స్కూలు వదిలిపోతానని వాళ్ల ఆశ మరి! ఓ సారి ఎందురు తిరిగితే 'మీ అమ్మ వేశ్య' అన్నారు. టాయ్‌లెట్‌లో నా తల ముంచి 'ఇదే నీ స్థానమన్నారు. వేశ్య అంటే ఏమిటో.. నాకీ చిత్రహింసలు ఎందుకో ఆ వయసులో నాకేం అర్థమవలేదు. తరవాత నెమ్మదిగా నా చుట్టూ గమనించుకున్నాక కాస్త బోధపడింది. అమ్మేకాదు మా చుట్టుపక్కల వాళ్లదీ అదే వృత్తి. నేను పుట్టింది ముంబయిలోని కామటిపురాలో మరి. అమ్మ అక్కడికెలా చేరిందో తెలీదు. కానీ తన గురించి తెలిసీ మిలిటరీలో పనిచేసే నాన్న పెళ్లాడారు. ఫలితమే నేను. ఆయనేమో సరిహద్దుల్లో.. మేమక్కడా మిగిలాం. వయసు పెరిగేకొద్దీ నా పరిస్థితి మరింత దిగజారింది. పదేళ్ల వయసులో తొలిసారి బలాత్కారానికి గురయ్యా. తరవాత అది సర్వసాధారణమైంది. నోరు తెరిస్తే చంపేస్తామన్న బెదిరింపులు. ప్రతిరోజు తప్పించుకోవడానికి చేయని ప్రయత్నం ఉండేదికాదు. అమ్మకిమేమీ తెలియదు. తనకు చెప్పలేక.. ఆ బాధ తగ్గుకోలేక లోలోపలే ఏడ్చి డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా. పానిక్ అటాక్‌లూ వచ్చేవి. చనిపోవడానికీ ప్రయత్నించి, బతికి బయటపడ్డా, దీనంతటికీ అమ్మే కారణం అనిపించేది. తనంటే అసహ్యం, కోపం. తనే లేకపోతే నాకీ పరిస్థితి ఉండేది కాదనుకునేదాన్ని ఇంతలో ఫోన్.. నాన్న ఆరోగ్యం బాగోలేదు. సొంతూరికి చేరామని. అలా కేరళ చేరుకున్నాం. అప్పటికి నా పదోతరగతి పూర్తయ్యిందంతే! నాన్న చనిపోయాక అమ్మ టైలరింగ్ చేసేచోట కుదురుకుంది. ఆ డబ్బులతో ఇల్లే గడిచేదికాదు. నా చదువుకీ అంటే కష్టమే. అందుకే నేనూ పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేసేదాన్ని. అలా ఇంటర్, డిగ్రీ చదువుతూ వచ్చా. నరకం నుంచి బయటపడినా..మగవాళ్ల నీడ చూసినా భయపడేదాన్ని. ఓసారి పేపర్‌లో ఒకమ్మాయి ఇంటర్వ్యూ చూశా. తనదీ నాలాంటి కథే. కానీ విదేశాల్లో చదువుతోంది. అది చూశాక ఆమె నాకు ఏదైనా సాయం చేయగలదేమోనన్న ఆశ కలిగింది. ఇంటర్నెట్ కెఫేకి వెళ్లి ఫేస్‌బుక్‌లో ఆమె ఐడి వెదికి మరీ నా జీవితం గురించి రాసుకొచ్చా. బయటపడే మార్గం చెప్పమని కోరా. రోజూ తిరుగు సమాధానం వచ్చిందేమోనన్న ఆశ. అలాగన వెళ్లి చూద్దామంటే కెఫేకి డబ్బులు కట్టాలి. అందుకని బలవంతంగా నన్ను నేను సంభాళించుకొని వారం



రోజులయ్యాక వెళితే అవతలి నుంచి రిప్లై ఉంది. తనకి క్రాంతి అనే ఎన్‌జిఓ సాయం చేసిందనీ, వాళ్లని సంప్రదించమనీ చెప్పింది. అలాగే చేశా. అదే నా జీవితాన్ని మలుపు తిప్పంది. వాళ్లు ముందు నాకు మానసిక చికిత్స అందించారు తరవాత ఉన్నత చదువులకు సాయం చేశారు. కాబట్టే విదేశాల్లో చదువుకోగలిగా. యూనివర్సిటీ ఫర్ పిస్ నుంచి క్లినికల్ సైకాలజీలో మాస్టర్స్ పూర్తిచేశా. ఇప్పుడు నాలో చాలా మార్పు అమ్మంటే అసహ్యం లేదు. కష్టాలు పడి నాకో భవిష్యత్తును ఇవ్వాలనుకున్న తనపై కృతజ్ఞత మాత్రమే ఉంది. ప్రస్తుతం హిమాచల్‌ప్రదేశ్‌లో స్థిరపడ్డా. మరో 50 మంది అమ్మాయిలతో కలిసి నాలాంటి వారికి సాయం చేయడంపై దృష్టిపెట్టా. చాలామంది నా కథను చెప్పమని అడుగుతున్నారు. నేనూ ధైర్యంగా చెబుతున్నా. కారణం.. ఎవరూ ఇష్టంగా వేశ్యావృత్తిలోకి రారు. అందరూ అనుకున్నట్టుగా వారి జీవితాలు పూలపాన్పుకాదు. వాళ్ల పిల్లలకి జీవించే హక్కు ఉందని చెప్పడంతోపాటు నిరాశలో కూరుకుపోయిన నాలాంటి వాళ్లు బయటపడేలా చేయడమే నా ఉద్దేశం. మానసిక ప్రశాంతత.. మనలోని అంతర్గత శక్తి ప్రవంతులను, అతీంద్రియ కేంద్రాలను తెరవగలిగే శారీరక భంగిమలే ఆసనాలు. ఇవి శారీరక, మానసిక స్థితిని తెలియజేస్తాయి. వీటివల్ల బాధ, ఒత్తిడి, ఆందోళనలను అధిగమించే అవకాశం కలుగుతుంది. మనసునుశాంతపరిచి సమతుల్యత సాధించటానికి యోగాభ్యాసం ఉపకరిస్తుంది. □

# చీరెకు వన్నెల సింగారం !

ట్రెండ్‌ని ఫాలో అవ్వాలంటే దుస్తుల డిజైన్ మాత్రమే కాదు.. వాటి రంగుల ఎంపికా ముఖ్యమే. మనలో కొందరిని ముదురు ఛాయలు మెప్పిస్తే, లేత వర్ణాలు ఇంకొందరి మనసు దోచుకుంటాయి. మరికొందరు రెండింటినీ ఇష్టపడినా.. తమ ఒంటికి నప్పవేమో అన్న భయంతో వాటిని ఎంచుకోవడానికి వెనకడుగు వేస్తారు. ఇలాంటివారంతా ఇప్పుడు రెండు మూడు రంగులూ ఛాయలూ కలగలిసిపోయేలా డై చేసిన ఓంబ్రే చీరల్ని ఎంచుకోవచ్చు.



## రసబలీ

ఒడియా ప్రసిద్ధ పండివంటల్లో 'రసబలీ' మిఠాయి ఒకటి. దీన్నెలా చేయాలంటే అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో రెండు కప్పుల పాలు పోసి, కాస్త కుంకుమ పువ్వు వేయాలి. సన్న సెగ మీద పాలు సగం అయ్యేవరకూ మరిగించాలి. అందులో అర కప్పు పంచదార వేసి అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి..కలియ తిపి దించేయాలి. మరోపాత్రలో కప్పు తురిమిన పనీర్, చెంచా చొప్పున ఉప్మా రవ్వ, గోధుమ పిండివేసి బాగా కలిపితే.. మెత్తటి పిండిలా తయాంవుతుంది. దాన్ని నిమ్మ కాయంత భాగాలుగా చేసి, టిక్కీలుగా ఒత్తుకోవాలి. సైజు, మందం అన్నీ సమానంగా ఉండేట్లు చేసి, కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించాలి. వీటిని టిష్యూ పేపర్ మీదికి తీస్తే.. అదనంగా ఉన్న నూనె పీల్చేసుకుంటాము. ఈ టిక్కీస్‌ను మరిగించిన పాలలో వేయాలి. అరగంట నానితే సరి.. తియ్యటి రసబలీ మిఠాయి సిద్ధమైపోతుంది. సులువైన ఈ స్వీటు సూపర్ టేస్టీగా ఉంటుంది. తిని ఆనందించడమే తరువాయి. □



### చెలి చిట్కా

రోజ్ వాటర్‌లో చందనంపొడి పసుపునీళ్ళలో కలిపి పేస్టులాచేసి ముఖానికిరాసి పది నిమిషాల తర్వాత కడగాలి. □

# కార్డియో వాస్కులార్ ట్యూబిర్క్యులోసిస్



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

దీన్నే కార్డియాక్ టాంపనేడ్, ట్యూబర్క్యులస్ పెరికార్డటిస్, గుండెకు వచ్చే క్షయవ్యాధిగా వ్యవహరిస్తారు. ఇది అరుదుగా వస్తుంది. గుండెలోని కండరాలకు , చుట్టూ ఉన్న కణజాలానికి క్షయ రావడం వల్ల ఇన్‌ఫ్లమేటరీ ఛేంజ్స్ మరియు ద్రవం చేరడం వల్ల దీన్ని 3 రకాలుగా విభజించవచ్చు.

1. ఆక్యూట్ పెరికార్డైటిస్, 2. పెరికార్డియల్ ఎఫ్యూజన్ 3. కన్‌స్ట్రక్టివ్ పెరికర్డైటిస్ కార్డియో వాస్కులార్ ట్యూబిర్క్యులోసిస్ ప్రపంచ వ్యాంగా 3-8% మందిలో వస్తుంది. **వ్యాప్తి:** ఇది పల్మోరీ లేదా బోన్ టి.బి. మిడియస్టీయినల్ టి.బి. ఉన్నప్పుడు వస్తుంది. ఇది రక్తం ద్వారా, లింఫాటిక్స్ (లింఫ్ ద్రవం) ద్వారా లింఫ్ గ్రంధుల నుంచి డైరక్ట్‌ఈ వస్తుంది. ఇది శరీరంలో క్షయ లేదా టిబి వున్నప్పుడు గుండె జబ్బులున్న వారిలో, ఊపిరితిత్తుల వ్యాధులున్న వారిలో, పోషకాహార లోపం ఉన్న వారిలో, అతి పేదరికం, హెచ్‌ఐవి ఇన్ఫెక్షన్ ఉన్నవారిలో, సరైన వైద్య వసతులు లేనిప్పుడు, అపరిశుభ్రత, చిత్తడి, మురికి వాడల్లో, సరైన వసతులు లేని చోట, తీవ్ర అనారోగ్య పరిస్థితులున్నప్పుడు, సరైన వ్యాధి నిర్ధారణ జరిగినప్పుడు, క్షయ వ్యాధి ముదిరినప్పుడు, క్షయ వల్ల కాంప్లికేషన్స్ ఏర్పడినప్పుడు వస్తుంది. పిల్లల్లో, ముసలివారిలో, అనాధలు, నిరాశ్రయులు, వలసలు వెళ్లేవారు, క్షయ వ్యాధి ప్రబలి ఉన్న ప్రాంతాల్లో (ఎండమిక్ ఏరియా) నివశించేవారిలో ఇది ఎక్కువగా కన్పిస్తుంది 1% మంది మధ్య వయస్కుల్లో కన్పిస్తుంది. ఇది గేండు కండరాల పొరల్ని, చుట్టు ఉన్న కణజాలాన్ని ప్రభావితం చేయడం వల్ల గుండెకు క్షయవ్యాధివచ్చే అవకాశాలు, సరైన జీవన వసంతులు, సాంఘిక ఆర్థిక వ్యత్యాసాల వల్ల వచ్చే ఆస్కారం ఉంది. గుండెకు టిబి బాసిల్లె (మైక్రోబాక్టీరియమ్ ట్యూబర్క్యులోసిస్) చేరే విధానాన్ని బట్టి దీన్ని మూడు విధాలుగా గుర్తిస్తారు.



**రకాలు :** 1 అక్యూట్ పెరికార్డైటిస్: గుండెలోని సీరో ఫెబ్రికస్ లేయర్ ఇన్‌వాల్వ్ కావడం వల్ల ఇది వస్తుంది, నగ్రాన్యులోమాటస్ ఇన్‌ఫ్లమేటరీ ఛేంజ్స్ పెరికార్డియమ్‌లోని పై పొర అయిన పెరైటల్ లేయర్‌లో ఏర్పడడం వల్ల దీన్ని అక్యూట్ పెరికార్డైటిస్ అని అంటారు.

**వ్యాధి లక్షణాలు :** వ్యాధి లక్షణాలు నిదానంగా ఏర్పడతాయి. వీక్‌నెస్, నిస్సత్తువ, వళ్ళునొప్పులు, బరువు తగ్గడం ఆకలి లేకపోవడం, జ్వరం, దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడడం, ఛాతీనొప్పి గాలి బలంగా తీసుకున్న ఎక్కువవుతుంది. ఛాతీనొప్పి దగ్గిన, ముందుకు వంగిన, ఎంగిరి మ్రింగిన తగ్గుతుంది. ఛాతీ నొప్పి ఛాతీ ముందు భాగంలో ఉండి ఎడమ భుజం, మెడ చెయ్యి వరకు ఉంటుంది. గుండె వేగంగా కొట్టుకోవడం, ఊపిరి బలంగా తీసుకోవడం ఉంటుంది. పెరికార్డియల్ రబ్ ఉంటుంది. □

ఆరోగ్య భాగ్యం

# కసరత్తులు చేస్తున్నారా?

క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారికి ఎక్కువ శకినతనిచ్చే కొన్ని పోషకాలు అవసరమవుతాయి. అవేంటంటారా?

✪ కసరత్తులు చేసేవారు తప్పనిసరిగా రోజూ గుప్పెడు బాదం నానబెట్టి తీసుకోవాలి. ఇవి కండరాలకి శక్తినిస్తాయి. చెడుకొవ్వుల్ని కరిగించి.. రక్తంలో చక్కెర స్థాయులను అదుపు చేస్తాయి.

✪ ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు మెదడు ఆరోగ్యాన్ని కాపాడతాయి. పీచు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే యాపిల్, జామ, బొప్పాయి వంటివి తీసుకోవాలి. ఇవి హృదయ సంబధిత రోగాలను రానివ్వవు. వ్యాయామానికి ముందు కొన్ని నట్స్ తీసుకోవడం వల్ల మెదడు, శరీరం మరింత ఉత్సాహంగా పనిచేస్తాయి. కండరాల పనితీరుకీ ఎముకల ఆరోగ్యానికీ మేలు చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లూ, మెగ్నీషియం, ఫైబర్ మెండుగా ఉండి రోగనిరోధక శక్తిని మెరుగు పరుస్తుంది. □



# అహల్య ప్రాయశ్చిత్తం



**పూర్వం** సత్యవర్ష మహర్షి అనే జ్ఞాని అరణ్యంలో కుటీరం ఏర్పరచుకుని, వేదపాఠాలు నేర్పేవాడు. ఒకసారి ఓ శిష్యుడు 'గురుదేవా! ఎంతోకాలంగా నన్నొక సంశయం పట్టిపీడిస్తోంది. దాన్ని తీరానచల్సిందిగా ప్రార్థిస్తున్నాను అంటూ చేతులు జోడించాడు. ఏమిటో చెప్పమన్నారాయన. అయ్యా! దేవేంద్రుడిది తేజోమయమైన దివ్యదేహం. అహల్యది మట్టితో కూడినది. ఈ రెండు దేహాలకూ సాంగత్యం కుదరదు కదా! మరీ దీన్నెలా అర్థం చేసుకోవాలి? అనడిగాడు. నాయనా! అహల్య భావపరమైన మోహానికి పాల్పడింది. అందువల్ల భర్త శపించాడు. సంవత్సరాల తరబడి ఆమె ఆకలిదప్పులు లేని ఒక శిలామూర్తిగా ఉండిపోయింది. అలా ప్రాయశ్చిత్తం చేసుకోవడం వల్ల తన మానసిక దోషాన్ని సంపూర్ణంగా ఉండిపోయింది. అలా ప్రాయశ్చిత్తం చేసుకోవడం వల్ల తన మానసిక దోషాన్ని సంపూర్ణంగా ప్రక్షాళన చేసుకుంది. అది చాలక. పరమ పావన మైన శ్రీరామచంద్రుడి పాదస్పర్శకూ నోచుకుంది. అందువల్లే ఆమె కడిగిన ముత్యంలా ప్రకాశించింది. పతివ్రతా శిరో మణుల్లో తొలి స్థానం అందుకుని పూజ్యురాలయ్యింది. కేవలం మానసిక దోషానికే అంత ప్రాయశ్చిత్తం చేసుకున్నదంటే.. ఇక మనలాంటి సామాన్యులు ఎంత అప్రమత్తంగా ఉండాలో ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అహల్యగాథ తెలియచేస్తుంది అంటూ వివరించాడు సత్యవర్ష

ఆధ్యాత్మికం

# ఊబకాయం తగ్గేదెలా ?

ప్రస్తుత సమాజంలో ఊబకాయం ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తోంది.

ఆరోగ్య సమస్యల్లో ఇది ప్రధాన సమస్యగా మారుతోంది. మారుతున్న జీవన విధానంలో ఆహార అలవాట్లు మారుతుండటం ఊబకాయం (ఒబెసిటీ) వ్యాధికి కారణమని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. శారీరక వ్యాయామం లేకపోవడం ఇందుకు కారణం. పెద్దలతో పాటు చిన్నారులు ఊబకాయం బారినపడడం ఆందోళన కల్గిస్తుంది.

**సమస్య ఇలా..** పెద్దవారిలో సహా, చిన్నపిల్లలు 20 శాతం ఈ ఊబకాయం వ్యాధి బారినపడుతున్నారు. నెయ్యి, డాల్డా, నూనె అధిక మోతాదులో కలిసిన ఆహార పదార్థాలు ఎక్కువగా తినటంతో రక్తంలో కొవ్వు శాతం పెరుగుతుంది. దీని కారణంగా ఊబకాయ బాధితుల్లో 40 శాతం మంది గుండెపోటుకు గురవుతున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం సమస్యలు వీరిని పట్టిపీడిస్తున్నాయి. పక్షవాతం, నరాల సమస్యలు వంటివి దారితీస్తున్నాయి. గత పదేళ్లలో ఆహార అలవాట్లు ఇతరత్రా కారణాల వల్ల చిన్నారుల్లో ఊబకాయ సమస్యలు తీవ్రంగా ఉంది.

**ముందు జాగ్రత్తలు..** సమతుల్యమైన ఆహారపు అలవాట్లు రోజు తీసుకోవాలి. వ్యాయమాన్ని కొనసాగిస్తే బరువు పెరగకుండా కాపాడుకోగలుగుతాం. ఒబెసిటీకి గురయ్యాక చేసే వర్కవుట్ల కంటే ముందస్తూ జాగ్రత్తలు పాటించాలి.

**వ్యాయమాలు చేయాలి...** చాలామంది ఒబెసిటీకి గురవుతుంటారు. మొదటి నుంచే బరువు పెరగకుండా సమతుల్యత పాటిస్తే ఉబకాయాన్ని కచ్చితంగా నివారించవచ్చు. మంచి ఆహారపు అలవాట్లు, మానసిక ప్రశాంతత, రోజు వ్యాయమాలు చేయాలి.



జాగ్రత్తలు ఇవే.. ఊబకాయ సమస్యతో బాధపడేవారు శరీర బరువు తగ్గాలంటే వారంలో రెండు రోజులు ఉపవాసం చేయాలి. 20 ఏళ్లు దాటినవారు ప్రతీరోజు 2,500 కేలరీలు తీసుకోవాలి. ఏ ఆహారం తీసుకున్న ఈ కెలరీలు దాటకుండా చూసుకోవాలి. మిగిలిన రెండు రోజుల్లోకేవలం పావు వంతు అంటే 500 కేలరీలు మాత్రమే తీసుకోవాలి. కార్బొహైడ్రేట్లు తక్కువగా ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. కూరగాయలతోపాటు అన్నానికి బదులు రాగి, జొన్న, చేపలు, చికెన్ తీసుకోవాలి. కాఫీ టీ తీసుకోవచ్చు. తరచూ నీటిని తాగుతూ ఉండాలి. □

# ఆస్ట్రేలియాకు వరుణుడి లక్



## బంగ్లాదేశ్‌పై 28 పరుగుల తేడాతో గెలుపు
## సూపర్ 8లో డక్‌వర్త్ పద్ధతిన అంపైర్ల నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టి20-2024 సూపర్ మ్యాచ్‌ల్లో వరుణుడి కటాక్షం ఆస్ట్రేలియాకు కలిసొచ్చింది. సూపర్-8 మ్యాచ్‌లో భాగంగా నార్త్ సౌండ్‌లోని వివైన్ రిచర్డ్స్ స్టేడియంలో శుక్రవారంజరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై ఆస్ట్రేలియా 28 పరుగుల తేడాతో విజయం సాధించింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 141 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వరుణుడు అడ్డు తగలడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన ఆసిస్‌ను విజేతగా ప్రకటించారు. వర్షం మొదలయ్యే సమయానికి ఆస్ట్రేలియా స్కోరు 11.2 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 100 పరుగులుగా ఉంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన బంగ్దాదేశ్ జుట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 140 పరుగులు స్కోరు చేసింది. బంగ్లాన ఇన్నింగ్స్‌లో ఆజట్టు కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో 36 బంతుల్లో 41 పరుగులు,5 ఫోర్లు, 1 సిక్స్, తౌహిద్ హ్రిదోయ్ 28 బంతుల్లో 40 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో రాణించారు. మిగిలిన వారంతా తమ పేలవఫామ్ వల్ల జట్టు అంతంత మాత్రంగానే స్కోర్ చేయగలిగింది.

తంజిద్ హసన్ 0, లిటన్ దాస్ 16 పరుగులు, రిషద్ హోసేన్ 2 పరుగులు, షకీబ్ 8 పరుగులు, మహ్మదుల్లా 2 పరుగులు, మెహిది హసన్0 పరుగులకు ఔటయ్యారు. తస్కిన్ అహ్మద్ 13 పరుగులు, తంజిమ్ హసన్ సకీబ్ 4 పరుగులతో అజేయంగా నిలిచారు. ఇక ఆస్ట్రేలియా జట్టులో కమిన్స్ (4-0-29-3), ఆడమ్ జంపా(4-0-24-2), మిచెల్‌స్టార్క్ (4-0-21-1), మ్యాక్స్‌వెల్ (2-0-14-1) ధాటికి నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 140 పరుగులకే పరిమితమైంది. 141 పరుగుల లక్ష్యన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టుకు కాసేపటి వరకూ ఆడినప్పటికీ వరుణుడు అంతరాయం కలిగించడంవల్ల ఆటకు బ్రేక్ పడింది. వర్షం మొదలయ్యే సమయానికి ఆసిస్ 11.2 ఓవర్లలో 2 వికెట్లు నష్టానికి 100 పరుగులు చేసింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ 35 బంతుల్లో 53 పరుగులు, 5ఫోర్లు, 3 సిక్సులతో నాటౌట్‌గాను, మ్యాక్స్‌వెల్ 6 బంతుల్లో 14 పరుగులు, 1 ఫోరు, 1సిక్స్‌తో నాటౌట్‌గా క్రీజ్‌లో ఉన్నారు. వార్నర్, ట్రవిస్ హెడ్ 31 పరుగులతో ఆస్ట్రేలియాకు మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ కలిసి పవర్ ప్లేలో 59 పరుగులు జోడించారు. ఈ సమయంలో వర్షం ప్రారంభం కావడంతో స్ట్రేలియాను విజేతగా ప్రకటిస్తూ అంపైర్లు నిర్ణయం తీసుకున్నారు. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆస్ట్రేలియా 28 పరుగులతేడాతో బంగ్లాపైవిజయం చేజిక్కించుకుంది.



## వరల్డ్ కప్‌లో నిరాశపర్చిన ఇండియా రికర్వ్ ఆర్చర్లు

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్ స్టేజ్-3లో ఇండియా రికర్వ్ ఆర్చర్లు నిరాశపరిచారు. ఒక్కరు కూడా మెడల్ సాధించ లేకపోయారు. అయినా పారిస్ ఒలింపిక్స్‌లో బెర్త్‌కు చేరువగానే ఉన్నారు. టర్కీలోని అంటాల్యాలో జరిగిన వరల్డ్ కప్ సెమీస్‌లో భజన్ కౌర్, కుమారి దీపికా, అంకితా భాకట్‌తో కూడిన ఇండియా త్రయం 4-5తో ఫ్రాన్స్ చేతిలో ఓడింది. అంతకు ముందు జరిగిన క్వార్టర్స్‌లో ఇండియా 5-3తో ఉక్రెయిన్‌ను ఓడించి సెమీస్‌లోకి అడుగుపెట్టింది. ఇక బ్రాంజ్ మెడల్ మ్యాచ్‌లోనూ ఇండియా 0-6తో జపాన్ చేతిలో చిత్తయ్యారు. ధీరజ్, తరుణ్ దీప్ రాయ్, ప్రవీణ్ జాదవ్‌తో కూడిన ఇండియా మెన్స్ టీమ్ కూడా 1-5తో నెదర్లాండ్స్ చేతిలో కంగు తిన్నది. స్టేజ్-3 పూర్తయ్యేసరికి ఇండియా మహిళల టీమ్ 4వ స్థానంలో నిలిచింది. కాగా దీనికి సంబంధించి ఈ నెల 24వ తేదీన పారిస్ ఒలింపిక్స్ కటాఫ్ ర్యాంకింగ్స్ వరల్డ్ ఆర్చరీ ప్రకటించనుంది. కొత్త నిబంధనల ప్రకారం ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో కోటాను సాధించ లేక పోయిన తొలి 2 దేశాలకు పారిస్ ఒలింపిక్స్‌లో బెర్త్‌లను కేటాయించనున్నారు.



## ఫుట్‌బాల్ టోర్నీలో ఇంగ్లండ్ ఖాతాలో తొలి డ్రా

**న్యూఢిల్లీ:** యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీలో గత రన్నరప్ ఇంగ్లండ్ జట్టు ఖాతాలో తొలి డ్రా చేరింది. డెన్మార్క్‌లో జరిగిన గ్రూప్ సి లీగ్ మ్యాచ్‌ను ఇంగ్లండ్ 1-1 గోల్స్‌తో డ్రాగా ముగించింది. ఇంగ్లండ్ తరపున ఆట 18వ నిముషంలో హ్యారీ కేన్ గోల్ చేయగా, 34వ నిముషంలో హిజుల్ మండ్ చేసిన గోల్‌తో డెన్మార్క్ జట్టు స్కోరును సమం చేసింది. ఆ తర్వాత రెండు జట్లు మరో గోల్ చేయలేకపోయాయి. ఇక గ్రూప్ ఎలో స్కాట్లాండ్, స్విట్జర్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్ 1-1తో, గ్రూప్ సిలో స్లోవేనియా, సెర్బియా మధ్య జరిగిన మ్యాచ్ కూడా 1-1తో డ్రాగా ముగిశాయి.

## దక్షిణాఫ్రికాతో టీమిండియా టి20 సిరీస్
## నవంబరు 8 నుండి మ్యాచ్‌ల షెడ్యూల్ ఖరారు



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాలో భారత్ క్రికెట్ జట్టు పర్యటన ఖరారైంది. ఈ ఏడాది నవంబరులో దక్షిణాఫ్రికా పర్యటనకు టీమిండియా వెళ్లనుంది. ఈ మేరకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు, దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు సంయుక్తంగా శుక్రవారం షెడ్యూల్ విడదల చేశాయి. ఈ టూర్‌లో భాగంగా సఫారీ గడ్డపై భారత్ 4 మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడనుంది. ఇరు జట్ల మధ్య నవంబరు 8వ తేదీన డర్బన్ వేదికగా తొలి టి20తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. రెండో టీ 20 మ్యాచ్ 10వ తేదీన సెయింట్ జార్జ్ పార్క్‌లోను, మూడో టీ 20 ఇదే నెల 13వ తేదీన సెంచూరియన్‌లో, నాలుగో టి 20 నవంబరు 15న జోహన్స్‌బర్గ్‌లోనూ దక్షిణాఫ్రికా, భారత్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరుగనున్నాయి.

ఈ సందర్భంగా దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు ఛైర్పన్ లాసన్ నైడూ మాట్లాడుతూ దక్షిణాఫ్రికా క్రికెట్‌ఉ ఎల్లపువడూ మద్దతుగా నిలుస్తున్న భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఈ సిరీస్ క్రికెట్ అభిమాను లకు ఎంతో అనుభూతి కల్పిస్తుందన్నారు. అలాగే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జైషా మాట్లాడుతూ భారత్, దక్షిణాఫ్రికా మధ్య టీ 20 సిరీస్‌పై హర్షం వ్యక్తం చేశారు. ఇరు జట్ల మధ్య పోటీ ఎప్పుడూ ఉత్కంఠ భరింతంగా ఉంటుందని చెప్పారు.

## టీమిండియా మహిళా జట్టులో షబ్నమ్
## దక్షిణాఫ్రికాతో 23న మూడో వన్డే



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరుగుతున్న మహిళల వన్డే క్రికెట్ సిరీస్‌ల్లో పాల్గొంటున్న టీమిండియా మహిళా జట్టులో అదనంగా మరో ప్లేయర్‌ను చేర్చారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 17 ఏళ్ల మీడియం పేస్ బౌలర్ షబ్నమ్ షకీల్‌ను తొలిసారి భారత్ సీనియర్ జట్టులోకి ఎంపిక చేశారు. మూడు ఫార్మాట్‌లలోని వన్డే, టెస్టు, టీ20లలో టిమిండియాలో షబ్నమ్‌కు చోటు దక్కడం విశేషం. విశాఖపట్నంకు చెందిన షబ్నమ్ గత ఏడాది జనవరిలో జరిగిన అండర్-19 మహిళల టి 20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత్ జట్టులో సభ్యురాలిగా ఉంది. అలాగే ఈ ఏడాది మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) గుజరాత్ జెయింట్స్ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడిన షబ్నమ్ 4 వికెట్లు పడగొట్టింది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టుతో జరుగుతున్న సిరీస్‌లో బెంగళూరు వేదికగా జరిగిన తొలి రెండు వన్డేల్లో భారత్ జట్టు గెలిచింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. కాగా ఈ రెండు జట్ల మధ్య చివరిదైన మూడో వన్డే ఆదివారం బెంగళూరులోనే జరుతుంది.

# వాణిజ్యం

## ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్ భారత్

**న్యూఢిల్లీ, జూన్ 21:** ప్యాసింజర్‌వాహనాలకు సంబంధించి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్‌గా భారత్ ఎదిగింది. స్పోర్ట్ యుటిలిటీ వాహనాల (ఎస్‌యువి) వాటా ఇందులో దాదాపు సగం స్థాయిలో ఉంటోంది. దేశీయంగా గత ఆర్థిక సంవత్సరం నాటికి 60లక్షలకు చేరొచ్చని, ఇందులో 20-21శాతం వాటా ఎలక్ట్రిక్ వాహనాలదేఉండొచ్చనే అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలోనే వాహనాల డిమాండ్ కి అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాలను పెంచుకోవడం, పర్యావరణ అనుకూల కొత్త టెక్నాలజీలను వినియోగంలోకి తేవడంపై ఆటోమొబైల్ కంపెనీలు మరింతగా దృష్టి పెడుతున్నాయి. వచ్చే కొన్నేళ్లలో ఇందుకోసం దాదాపు రూ.2 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. మారుతి సుజుకి ఎస్‌యువి కేటగిరీలో తొలి ఈవీని గతేడాదే ఆవి ష్కరించనున్నట్లు తొలుత ప్రకటించినా అది ఈ ర్థిక సంవత్సరానికి వాయిదా పడింది. 2029-30 నాటికి మొత్తం ఆరు ఈవీలను భారత్‌లో ప్రవేశ పెట్టాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. 50శాతం మార్కెట్ వాటాను తిరిగి దక్కించుకునే క్రమంలో సామర్థ్యాల పెంపు, కొత్త మోడళ్ల అభివృద్ధి మొదలైన వాటిపై 2024-25లో రూ.10వేల కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో సింహభాగం వాటా హరియాణాలోని ఖార్ఖోడా ప్లాంటుపైనే వెచ్చించనుంది. 2025 నాటికి ఇందులో ఉత్పత్తి ప్రారంభం కానుండగా, సంస్థకు యేటా 2,50,000 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం జతకానుంది. ఎంఎస్‌ఐఎల్ ప్రస్తుతం గురుగావ్, మానెసర్, హన్సల్‌పూర్ ప్లాంట్లలో యేటా 23.5 లక్షల యూనిట్లను ఉత్పత్తి చేస్తోంది. వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 40 లక్షల యూనిట్లకు, మోడళ్ల శ్రేణిని 28కి పెంచుకునేందుకు 2023-31 నాటికి రూ.1.25 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేసే ప్రణాళికల్లో కంపెనీ ఉంది. టాటా మోటార్స్ 2030 ఆర్థిక సంవత్సరం నాటికి ఈవీలపై రూ.16,000-18,000 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు ఇటీవల ప్రకటించింది. ప్రస్తుతం నాలుగు ఎలక్ట్రిక్ కార్ల మోడల్స్ విక్రయిస్తున్న కంపెనీ 2026 మార్చి నాటికి మరో ఆరు ఈవీలను ఆవిష్కరించాలని నిర్దేశించుకుంది. 2030 నాటికి పివి మార్కెట్లో 20 శాతం వాటాను లక్ష్యంగా పెట్టుకుంది.



ఈవీల విభాగం మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్‌పై వచ్చే మూడేళ్లలో రూ.12వేల కోట్లు ఇన్వెస్ట్ చేసే ప్రతిపాదనకు ఎంఅండ్ఎం బోర్డు ఆమోదముద్ర వేసింది. 2025 తొలి త్రైమాసికంలో కంపెనీ తమ తొలి 'బార్న్ ఈవీ) శ్రేణిని ప్రవేశ పెట్టే యోచనలో ఉంది. 2027 నాటికి ఎంఅండ్ఎం అమ్మకాల్లో ఈవీల వాటా 20-30శాతం ఉంటుందని అంచనా. 2030 నాటికి తొమ్మిది ఎస్‌యువిలను, ఏడు బార్న్ ఎలక్ట్రిక్ వాహనాలను, ఏడు తేలికపాటి వాణిజ్య వాహనాలను ప్రవేశపెట్టేందుకు 2024-25 నుంచి 2026-27 మధ్య కాలంలో రూ.27వేల కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు కంపెనీ గతంలో తెలిపింది. ఇందులో ఐసిఇ వాహనాల కోసం రూ.8,500 కోట్లు వెచ్చించనుంది.

## బడ్జెట్‌లో వేతన జీవులకు ఊరట!

**న్యూఢిల్లీ, జూన్ 21:** మూడోసారి ప్రధాని మోడీ అధికారంలోకి రావడంతో జులైలో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే బడ్జెట్‌లో తక్కువ ఆదాయం గల వ్యక్తులకు పన్ను తగ్గించేలా నిర్ణయాలు ఉండే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి 5 నుంచి 20శాతం మధ్య పన్ను విధిస్తుండగా, వాటిలో మార్పులు తేవాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొత్త పన్ను శ్లాబ్‌ల గురించి ప్రస్తుతం ఆర్థిక శాఖ చర్చలు జరుపుతుందని సంబంధిత వర్గాల వారు తెలిపారు. పన్ను రేట్లను తగ్గించడం ద్వారా వినియోగం పెరిగి జిఎస్‌టి రూపంలో ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరుతుందని కేంద్రం భావిస్తోంది. దాదాపు రూ.50 వేల కోట్లు అంటే 6 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన వినియోగాన్ని పెంచే చర్యలను పరిశీలిస్తున్నారు. అలాగే రాబోయే బడ్జెట్ వేతన జీవులకు మాత్రమే కాకుండా ఇతర వర్గాలకు సైతం మేలు కలిగేలా పలు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కనీస ఉపాధి హామీ పథకం కింద వార్షిక చెల్లింపును పెంచడం, మహిళా రైతులకు ఆర్థిక సహాయాన్ని విస్తృతం చేయడంపై కూడా చర్చలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ వారం నుంచి ఆర్థికవేత్తలు, ట్రేడ్ యూనియన్లు, పరిశ్రమల ఛాంబర్‌లతో సహా వాటాదారులతో ముందస్తు బడ్జెట్ సంప్రదింపులు జరుపుతున్నారు.




## ఫుడ్ డెలివరికి ప్లాస్టిక్ కంటైనర్‌లు ప్రమాదం

### జొమాటో సిఇఒ

**ముంబై, జూన్ 21:** ప్లాస్టిక్ వినియోగం పెరగడంపై చాలాకాలంగా ఆందోళనలు మొదలయ్యాయి. ప్రపంచాన్ని కలవరపెడుతున్న ఈ ప్లాస్టిక్ భూతం గురించి ఎందరో నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇటీవలే ప్రముఖ న్యూట్రిషనిస్ట్, లైఫ్‌స్టైల్ ఎక్స్‌పర్ట్ 'ల్యూక్ కౌటిన్హో' తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫుడ్ డెలివరీ సర్వేస్ అండ్ రెస్టారెంట్‌ల ద్వారా ప్లాస్టిక్ కంటైనర్‌లను ఉపయోగించడం గురించి తన భయాన్ని తెలియచేశారు. వేడి ఆహారాన్ని ప్యాక్ చేయడానికి ప్లాస్టిక్ కంటైనర్ల వాడకం అనారోగ్యానికి కారణమవుతుందని పేర్కొన్నారు. బయోడిగ్రేడబుల్ మెటీరియల్‌లను ఫుడ్ డెలివరీ చేయడానికి ఉపయోగించాలని ప్లాట్‌ఫామ్‌లను కోరారు. స్విగ్గీ, జొమాటో, రెస్టారెంట్‌లు బయోడిగ్రేడబుల్ నాన్ ప్లాస్టిక్ కంటైనర్‌లలో ఫుడ్ డెలివరీలు జరిగేలా చూడాలని విన్నవించారు. మంచి ఆహారాన్ని మాత్రమే కాకుండా ప్లాస్టిక్ వాడకం నియంత్రించి ఆరోగ్యాన్ని కూడా అందించాలని కోరారు. ప్లాస్టిక్‌లోని వేడి ఆహారాన్ని ప్రజలకు అనారోగ్యానికి గురిచేస్తున్నాయని వెల్లడిస్తూ, హార్మోన్లు, సంతానోత్పత్తి, ఈస్ట్రోజెన్‌ల ఉత్పత్తి కూడా తగ్గుతుందని ల్యూక్ కౌటిన్హో పేర్కొన్నారు. కౌటిన్హో సందేశానికి దీపిందర్ గోయల్ రిప్లై ఇచ్చారు. ల్యూక్‌కు ధన్యవాదాలు తెలియచేస్తూ, మేము చేయగలిగినంత తప్పకుండా చేస్తాము. బయోడిగ్రేడబుల్ ప్యాకేజింగ్‌కు ప్రాధాన్యత ఇస్తామని, తద్వారా కౌటిన్హో కోరుకున్న దిశలో అడుగులు వేస్తానని వాగ్దానం చేశారు. దీపిందర్ గోయల్ రిప్లైకు కౌటిన్హో కృతజ్ఞతలు తెలిపారు. నామాటలను అంగీకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## స్విస్ బ్యాంకులో తగ్గిన డిపాజిట్లు


**న్యూఢిల్లీ, జూన్ 21:** స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లపై తాజాగా కొంత సమాచారం బయటకొచ్చింది. స్విస్ బ్యాంకులో భారతీయుల డిపాజిట్లు 2023లో 70శాతం క్షీణించాయి. వార్షిక కనిష్ట స్థాయి 1.04 స్విస్ ఫ్రాంక్‌లకు (రూ.9,771 కోట్లు) చేరాయి. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ స్విట్జర్లాండ్‌ను ఉటంకిస్తూ ఈ డేటా బయటకు వచ్చింది.

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ స్విట్జర్లాండ్ వార్షిక డేటా ప్రకారం స్విస్ బ్యాంకుల్లో భారతీయ ఖాతాదారుల మొత్తం ఆస్తులు వరుసగా రెండవ సంవత్సరం క్షీణించాయి. 2021 సంవత్సరంలో ఇది 14 సంవత్సరాల గరిష్ట స్థాయి 3.83 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లకు చేరుకుంది. డేటా ప్రకారం కస్టమర్ డిపాజిట్ ఖాతాలలో జమ చేసిన నిధులు, భారతదేశంలోని ఇతర బ్యాంకు ఖాతాల ద్వారా ఉన్న నిధులలో కూడా పెద్ద క్షీణత ఉంది. ఇవి స్విస్ నేషనల్ బ్యాంకుకు బ్యాంకులు నివేదించిన అధికారిక గణాంకాలు, స్విట్జర్లాండ్‌లో భారతీయులు కలిగి ఉన్నా పెద్దగా చర్చించిన నల్లధనం మొత్తాన్ని సూచించలేదు. ఈ గణాంకాలలో భారతీయులు, ఎన్నారైలు లేదా ఇతరులు మూడవ దేశ సంస్థల పేరుతో స్విస్ బ్యాంకుల్లో ఉంచిన డబ్బును చేర్చలేదు. స్విస్ బ్యాంకుల మొత్తం బాధ్యతలు లేదా 2023 చివరి నాటికి వారి భారతీయ కస్టమర్లకు బకాయి ఉన్న మొత్తాలను స్విస్ నేషనల్ బ్యాంకు సిహెచ్‌ఎఫ్ 103.98 కోట్లుగా నివేదించింది. కస్టమర్ల డిపాజిట్లలో 310 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు, ఇతర బ్యాంకుల ద్వారా 427 మిలి యన్ స్విస్ ఫ్రాంక్‌లు, 10 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు ట్రస్ట్‌ల ద్వారా ఉన్నాయి. 302 మిలియన్, బాండ్‌లు, సెక్యూరిటీలు, అనేక ఇతర ఆర్థిక సాధనాల రూపంలో కస్టమర్‌లకు చెల్లించాల్సింది. ఎస్ఎన్‌బి డేటా ప్రకారం మొత్తం 2006లో దాదాపు 6.5 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌ల రికార్డు స్థాయిలో ఉంది.





## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల నుంచి నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలున్నప్పటికీ, దేశీయంగా కొనుగోళ్ల అండతో శుక్రవారం ఉదయం సూచీలు ఉత్సాహంగానే ప్రారంభమయ్యాయి. అయితే ఆ జోరు ఎంతోసేపు నిలవలేదు. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. చివరికి సెన్సెక్స్ 269.03 పాయింట్లు నష్టపోయి 77,209.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 65.90 పాయింట్లు నష్టపోయి 23,501.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకం రూపాయి విలువ 10 పైసలు పెరిగి 83.54 వద్ద ముగిసింది. ఐటి, మెటల్, మీడియా, టెలికం షేర్లు 0.5-1శాతం మేరనష్టపోయాయి. ఆటో, ఎఫ్ఎంసిజి, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, రియాల్టీ షేర్లు ఒక శాతం మేర కుంగాయి. నిఫ్టీలో ఎయిర్‌టెల్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, అదానీ పోర్ట్స్, హిండాల్కో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకున్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారత్ పెట్రోలియం, టాటా మోటార్స్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ షేర్లు నష్ట పోయాయి.



## ఇపిఎఫ్‌ఒలో పెరుగుతున్న చందాదారులు!

**న్యూఢిల్లీ, జూన్ 21:** ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) చందాదారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఇపిఎఫ్ఒ సంస్థ ఏప్రిల్ గణాంకాలను విడుదల చేసింది. ఏప్రిల్ 2024లో 18.92 లక్షల మంది నికర సభ్యులను చేర్చుకున్నట్లు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఏప్రిల్ 2018లో మంత్రిత్వ శాఖ డేటాను సేకరించడం ప్రారంభించినప్పటి నుంచి ఇది రికార్డు. నికర సభ్యుల సంఖ్య మార్చి 2024కి సంబంధించిన గణాంకాలతో పోలిస్తే 31.29 శాతం పెరిగింది. ఏప్రిల్ 2023తో పోలిస్తే నికర సభ్యుల చేర్పులలో 10శాతం వృద్ధిని సంవత్సరానికి సంబంధించిన విశ్లేషణ చూపిస్తుంది. ఏప్రిల్ 2024 నాటికి దాదాపు 8.87 లక్షల మంది కొత్త సభ్యులు నమోదు చేసుకున్నారని డేటా పేర్కొంటోంది. ఇందులో 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు ఉన్నారు. దేశంలోని సంఘటిత రంగంలో చేరుతున్న వారిలోఎక్కువ మంది యువతేనని దీన్ని బట్టి తెలుస్తోంది. ఈ వయస్సులో 55.50 శాతం మందికి ఏప్రిల్‌లో ఉద్యోగాలు వచ్చాయి. వీరిలో చాలా మంది మొదటి సారిగా పనిచేస్తున్నారు. ఏప్రిల్ 2024లో 14.53 లక్షల మంది సభ్యులు ఇపిఎఫ్ఒను విడిచిపెట్టి, మళ్లీ అందులో చేరారు. అటువంటి పరిస్థితిలో గత నెలతో పోలిస్తే వారి మొత్తం సంఖ్య 35.06 శాతం పెరుగుదల కనిపించింది. ఇపిఎఫ్ఒ డేటా ప్రకారం, చాలా మంది వ్యక్తులు నిపుణుల సేవలు, ట్రేడింగ్, వ్యాపార సంస్థలు, తయారీ, మార్కెటింగ్ సేవలు, కంప్యూటర్ ఆపరేటర్లు మొదలైన రంగాల్లో ఉద్యోగాలు పొందారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.